సమావేశము - IX
వాల్యూం - II
నెం. 7

వెల : రూ. 36-00
29 మార్చి, 2018
గురువారం,
(శక సం. 1940,
చైత్రం - 8)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి నెం.
1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధం-1)	...	1
2.	ప్రకటన - 1 జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి ప్రకటన -2 నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు జవాబులు రాని వాటి గురించి	...	18
3.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	...	19
4.	సభా కార్యక్రమము: వాయిదా తీర్మానాల అనుమతి గురించి	...	19
5.	ప్రభుత్వ బిల్లులు: తెలంగాణ పంచాయతీ రాజ్ బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.10/2018) తెలంగాణ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.11/2018) (ఆమోదించబడినవి)	...	19
6.	మొదటి శాసనసభ తొమ్మిదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక	...	48

తెలంగాణ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూదనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్
		శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్
		శ్రీమతి కొండ సురేఖ
కార్యదర్శి	:	డా.వి. నరసింహాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి. కమలాకర్
		శ్రీమతి అలివేలు
		శ్రీ ఎం. కృపాకర్ రావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము - పదమూడవ రోజు)

గురువారం, మార్చి 29, 2018

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

Mr.Speaker:- Please resume your seats. Now Question Hour.

కాకతీయ మరియు వరద ప్రవాహ కాలువల మధ్య నున్న చెరువులను నింపడం

ప్రశ్న నెం.87(3364)

సర్వశ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్), కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు (కోరుట్ల), శ్రీమతి బోడిగ శోభ (చొప్పదండి):- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వరద ప్రవాహ కాలువల త్రవ్వకం వల్ల చుట్టుప్రక్కల చిన్నతరహా సాగునీటి చెరువుల ఆయకట్టు ప్రాంతాలు ఈ చెరువులకు నీటిని చేరకుండా అడ్డుకుంటున్న విషయం వాస్తవమేనా;

ఆ) ఈ చెరువులకు నీటిని అందించడానికి ఏవేని చర్యలను చేపట్టడమయిందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) ఎస్ఆర్ఎస్పి కాకతీయ కాలువ, వరద ప్రవాహ కాలువ మధ్య నీటితో చెరువులను నింపడానికి తీసుకున్న చర్యలేమిటి?

సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):- అ) చిన్నతరహా సాగునీటి చెరువులకు చెందిన కొంత ఆయకట్టు ప్రాంతం పాక్షికంగా ప్రభావితమయింది.

ఆ) సదరు చెరువులకు నీటిని అందించడానికి చర్యలను తీసుకోవడమయింది.

ఇ) వివరాలను 1వ అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ) ఎస్ఆర్ఎస్పి ఎఫ్ఎఫ్సి, కాకతీయ కాలువ మధ్య చెరువులను నింపడానికి ఎఫ్ఎఫ్సిలపై ఇప్పటివరకు 19 ఉన్నతస్థాయి ఓటి లను నిర్మించడమయింది. ఎస్ఆర్ఎస్పి యొక్క ఎఫ్ఎఫ్సి, కాకతీయ కాలువ మధ్య చెరువులను సాధ్యమైనంత మేరకు నింపడానికి తక్కువ సిల్ స్థాయితో వరద ప్రవాహ కాలువపై మరో 11 నూతన ఆఫ్ టేక్‌స్లూయిస్‌లను నిర్మించడమవుతున్నది. 2018 ఆగస్టు నాటికి ఈ నిర్మాణాలు పూర్తవుతాయని ఆశించడమయింది. పై చర్యల కారణంగా మొత్తం 44 చెరువులకు నీటిని అదనంగా చేర్చి, 9166 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడమవుతుంది.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, రైతులు సుమారు 15 సంవత్సరాలుగా కష్టపడినందుకు ఇప్పుడు ఫలితం దొరుకుతోంది. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదం వల్ల సుమారు తొమ్మిది గ్రామాల ప్రజలు ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కాకతీయ కెనాల్, ఫ్లడ్ ఫ్లో కెనాల్ రెండు కూడా కాంటూర్ కాల్వలు. కానీ, ఎప్పుడైతే న్యాచురల్ ఫ్లో ఆధారంగా గంగధర మండలంలోని అచ్చంపల్లిలోని ఊర చెరువు నిండితే దాని క్రింద సుమారు ఎనిమిది గ్రామాలు గొలుసుకట్టు చెరువులు ఊర చెరువు ద్వారా నాగులమల్లెల చెరువు కూడా నిండేది, దాని ద్వారా ఆసిఫ్ నగర్ ద్వారా కమాన్‌పూర్, ఎలగందల, బత్తిపల్లి ఇవన్నీ గతంలో నిండేవి. గత పాలకులు అడ్డంగా కాంటూర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ కట్టడం వల్ల దాని మీద ఆధారపడ్డ ఏడు నుంచి ఎనిమిది గ్రామాల రైతులు సాగు నీరు, త్రాగునీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ సమస్యను గౌరవ మంత్రి హరీష్ రావు గారికి చెప్పడం వల్ల ఆయన సానుకూలంగా స్పందించి, ఒక కొలిక్కి తీసుకువస్తానని చెప్పడం చాలా సంతోషమని తెలియజేస్తున్నాను. దానికి అనుగుణంగా ఈ రోజు ఒక జి.ఓ వస్తోంది. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ఒక లెవల్‌లో ఓటి పెట్టుకొని దాని ద్వారా డైరెక్ట్ గ్రావిటి మీద

నాగులమల్లెల చెరువు నింపడం వల్ల ఎనిమిది గ్రామాల రైతులకు మేలు జరుగుతుంది. కరీంనగర్ నియోజకవర్గంలో ఉన్న ముప్పై గ్రామాల్లో ఏడు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మిగతా గ్రామాల ప్రజలకు శ్రీరాం సాగర్ నుంచి నీళ్లు వస్తున్నందున వారి మధ్య ద్వేషం ఏర్పడే పరిస్థితి ఉన్నది. గతంలో ఖాజీపూర్‌కు మిడ్‌మానేరు నుంచి ఫ్లో రావడం వల్ల అక్కడి రైతులు సాగు చేసుకునేవారు. మిడ్‌మానేరు కట్టడం వల్ల ఫ్లో రాకపోవడంతో ఖాజీపూర్ గ్రామస్తులకు ఇప్పటికీ నీళ్లు రాకపోవడం వల్ల అక్కడ పంట పొలాలు ఎండిపోయే పరిస్థితికి వచ్చింది. ఖాజీపూర్ రైతులకు మిడ్‌మానేరు రివర్స్ సోర్స్ ద్వారానైనా ఇవ్వండి, లేకపోతే ఫ్లడ్ ఫ్లో నుంచి లింక్‌కెనాల్ ద్వారానైనా ఇచ్చి ఖాజీపూర్ నాగన్నపూరం చెరువు నింపే ప్రయత్నం చేస్తే ఆ గ్రామ రైతులు కూడా సంతోషపడతారు. ఈనాడు ఇచ్చే జి.ఓ కు అనుగుణంగా వారం రోజుల్లో పనులను ప్రారంభిస్తే, ఫ్లడ్ ఫ్లో కాలువలో నీళ్లు వస్తే నాగులమల్లెల చెరువు నిండి అక్కడి గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయని తెలియజేస్తున్నాను. కరీంనగర్ నియోజకవర్గంలో చేగుర్తి, ముగ్దుంపూర్, చెర్లబుత్కూర్ గ్రామాలకు కాకతీయ కెనాల్ ద్వారా నీళ్లు వస్తున్నాయి. గౌరవ మంత్రిగారు ఈ మూడు గ్రామాలతోపాటు ఖాజీపూర్ గ్రామంలో కూడా ఆల్టర్‌నేటీవ్ సోర్స్ ఆలోచించి ప్రతి గ్రామానికి నీళ్లు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాసాగర్ రావు:– అధ్యక్షా, మా ప్రాంతంలో వరద కాలువ, ఎస్ఆర్ఎస్పీ కాలువ మధ్యన దాదాపు 15 నుంచి 16 గ్రామాలు వున్నాయి. ఆ గ్రామాల్లో గత ప్రభుత్వంతో కొట్లాడి 6 స్లూయిస్ పెట్టించాము. గౌరవ ముఖ్యమంత్రి గారు పల్లె నిద్ర చేసినప్పుడు బండలింగాపురం చెరువును సందర్శించడం జరిగింది. చాలా పురాతన కాలం నాటి పెద్ద చెరువు కనుక ఆ చెరువు నింపడానికి స్లూయిస్ వెడల్పు చేయాలని కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు రైతాంగంతో రెవ్యూ చేసి కోరుట్ల నియోజకవర్గం నుంచి చొప్పదండి వరకు రెండు కాలువల మధ్య వున్న సుమారు రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామని చెప్పారు. వరద కాలువ పైన ఉన్న భూములను సర్వే చేయించి నీళ్లు ఇస్తామని గౌరవ మంత్రి గారు హామీ ఇచ్చినందుకు మా రైతాంగం సంతోషంగా ఉన్నారు. ఈ మధ్యకాలంలో రివర్స్ పంపింగ్ సందర్శనకు మంత్రిగారు వస్తున్నారు, అప్పుడు మా రైతులను కూర్చోబెట్టి వారి అనుమానాలు తీర్చాలని తెలియజేస్తున్నాను.

10.10 ఉ. త్వరలో దాన్ని కూడా సర్వే చేయించి అన్ని భూములకు కూడా నీళ్లు ఇస్తాము. మన గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు మంత్రి గారు ఎక్కడా కూడా ఒక ఎకరం భూమి కూడా ఎండి పోకూడదని చెప్పినందుకు మా రైతాంగం ఎంతో సంతోషపడ్డారు. రివర్స్ పంపింగ్‌ను సందర్శించడానికి మంత్రిగారు వస్తున్నారు. అప్పుడు మా రైతులను వారితో కలిపించి వారి అనుమానాలు తీరుస్తాము. ఇటీవల గౌరవ మంత్రి గారితో ఒక రెవ్యూ మీటింగు పెట్టి రైతాంగంతో మాట్లాడించినందుకు మా రైతాంగమంతా చాలా సంతోషపడ్డారు. రెండు కాలువల మధ్య ఉన్న తూములను పెద్దగా చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి బోడిగ శోభ:– అధ్యక్షా, 40 సంవత్సరాల నుండి కొడిమ్యాల, మల్యాల ప్రజలు చుక్కనీళ్లు లేని పరిస్థితుల్లో పోతారం ప్రాజెక్టు మీద గత ప్రభుత్వం కలలు చూపించారు. కాని అది కల గానే మిగిలి పోయింది. కానీ మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం మంత్రి హరీష్ రావు గారి దయ వల్ల పోతారం ప్రాజెక్టు పూర్తి చేసుకొని ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లు అందులోకి వచ్చే విధంగా చేశారు. దాదాపు 40 సంవత్సరాల కల ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నెరవేరిందని ఆ రెండు మండలాల ప్రజలు సంబురాలు చేసుకున్నారు. హరీష్‌రావు గారి ఆదేశం ప్రకారం మేము కూడా అక్కడకు వెళ్లాము. మా రైతుల పక్షాన, ప్రజల పక్షాన, మా తరఫున హరీష్ రావు గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

మిషన్ కాకతీయ కింద మేము కొడిమ్యాల, మల్యాల మండలాల చెరువులను పూడిక తీయించాము. పోతారం ప్రాజెక్టు ద్వారా మిషన్ కాకతీయ చెరువులకు నీరు ఇచ్చే అవకాశం ఉంటే మా రెండు మండలాలను ఆదుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రెండు మండలాల్లోని కొన్ని గ్రామాలు గ్రావిటీ ద్వారా నీళ్లు పోయే అవకాశాలున్నాయని అధికారులు చెప్పడం జరిగింది. అధికారుల నుంచి సర్వే రిపోర్టు తీసుకొని మా రెండు కరువు మండలాలను నీళ్లతో నింపే ప్రయత్నం చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా చొప్పదండి నియోజకవర్గంలో SRSP, వరద కాలువ, ఎల్లంపల్లి టన్నెల్‌కు మంత్రి గారి ఆదేశం ప్రకారం రైతులు, ప్రజలు వందలాది ఎకరాల భూములు మనస్ఫూర్తిగా ఇచ్చారు. టన్నెల్ మా దగ్గర ఉంది కాబట్టి 8వ ప్యాకేజీ ద్వారా కొన్ని గ్రామాలకు నీరు అందని పరిస్థితి ఉన్నది. ఈ మధ్యనే మా నియోజకవర్గ ప్రజలు మంత్రి గారిని కలిశారు. చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్, మల్లన్నపల్లె, సాంబాయపల్లె, కాట్నెపల్లి గ్రామాలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితులున్నాయని అధికారులు చెప్పడం జరిగింది. 1వ మరియు 2వ విడత మిషన్ కాకతీయలో చెరువులు పూడిక తీయించి పెట్టుకున్నాము. ఆ గ్రామాలకు కూడా సాగునీరు అందించి మా రైతులను ఆదుకోవాలని హరీష్‌రావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రామడుగు మండలంలోని టన్నెల్ పనులు దేశంలోనే నెం.1గా జరుగుతున్నాయని పేరు వచ్చింది. అందరూ వచ్చి ఆ టన్నెల్‌ను చూసి వెళ్లుతున్నారు. దీని ద్వారా లక్షలాది ఎకరాలకు నీళ్లు వస్తున్నాయి. అ మండలంలోని రుద్రారం, రంశాయపల్లె, దత్తోజీపేట గ్రామాల ప్రజలు మంత్రివర్యుల ఆదేశం ప్రకారం భూములిచ్చారు. మిషన్ కాకతీయ కింద చెరువులు పూడిక తీయించారు కానీ, ఈ గ్రామాల్లో గ్రావిటీ సపోర్టు చేయడం లేదని అధికారులు చెప్పడం జరుగుతోంది. వర్షా కాలంలో కూడా మంచి నీళ్లకి ఇబ్బందిగా ఉన్నది. వీలైతే 8వ ప్యాకేజీ కింద ఈ మూడు గ్రామాలకు నీరిచ్చి ఆదుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

గంగాధరం మండలం నారాయణపూర్ ప్రాజెక్టు కొన్ని సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నది. నారాయణపూర్ ప్రాజెక్టు కెపాసిటిని పెంచి ఆ గ్రామాల రైతులను కూడా ఆదుకోవాలని హరీష్ రావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నారాయణపూర్ చెరువు కెపాసిటి పెంచితే మంగపేట, చెర్లపల్లి గ్రామాలు మునిగి పోతాయని కూడా వారికి అపోహ ఉన్నది. ఆ రెండు గ్రామాల ప్రజలను గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఇరిగేషన్ మంత్రి గారు ఆదుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారి అత్తగారి మండలమైన బొయినపల్లి మండలంలో వరద కాలువ వెళ్లింది. ఆ పాపమంతా కూడా గత పాలకులదే. కానీ మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి దయ వల్ల ఎల్లంపల్లికి నీళ్లు ఇచ్చారు. విలాసాగర్, వెంకట్రావ్ పల్లె అనే గ్రామాల్లో పంటలు వేసుకున్నారు. దయచేసి రెండు రోజులు పాటు ఎల్లంపల్లి నీళ్లు ఇచ్చి ఆ రైతులను ఆదుకోవాలి. ఈ రెండు గ్రామాలను నీళ్లిచ్చి ఆదుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

లక్ష ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పని చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారు, మన ప్రభుత్వం, రాత్రనక పగలనక తిరుగుతూ 119 నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యంగా మా నియోజకవర్గాన్నే ఎన్నుకొని పని చేస్తున్న హరీష్ రావు గారికి మనస్ఫూర్తిగా మా ప్రజలు వారికి ఎప్పుడు రుణ పడి ఉంటారనీ లక్ష ఎకరాలకు నీరు అందే మొట్టమొదటి నియోజకవర్గం కూడా మా చొప్పదండి నియోజకవర్గం అవుతుంది........

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట్):- అధ్యక్షా, చిన్న తరహా నీటి చెరువులకు సంబంధించిన వాగులకు రావాల్సిన వరద నీటి కాలువలు ఇసుక తవ్వడం కారణంగా చాలా ప్రాంతాల్లో పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కాబట్టి వరద నీరు వచ్చే కాలవలను పునరుద్ధరించాల్సిన అవసరమున్నది. ఉదాహరణకు, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహింపట్నం, చేవెళ్ల నియోజకవర్గ ప్రాంతాలు హైదరాబాదుకు చాలా దగ్గర ఉన్నప్పటికీ కూడా గత 25 సంవత్సరాలుగా ఆ ప్రాంతాలకు వర్షాలు రావటంలేదు. భూగర్భ జలాలు 1000 ఫీట్లకు వేసినా కూడా ఫ్లోరైడ్ వస్తున్నది. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి చెరువులకు నీరొచ్చే కాలువలు, వంకలను పునరుద్ధరించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఉదాహరణకు ఇబ్రహింపట్నం చెరువు, కందుకూర్ మండలంలోని తిమ్మాపూర్ చెరువు, రావిరాల చెరువులను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం కృష్ణా నది, గోదావరి నది నుంచి ఆ ప్రాంతాలకు నీరు తీసుకురావాలను కుంటున్నది. ఈ మూడు చెరువులను నింపే ప్రయత్నం చేసే విధంగా కార్యాచరణ ప్రణాళికలో పెట్టవల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు (నీటిపారుదల శాఖ మంత్రి):- అధ్యక్షా, గౌరవ సభ్యులు గంగుల కమలాకర్ గారు చాలా విషయాలు మాట్లాడారు. వారు ఏ విషయంపైన అయినా పట్టుబడితే ఆ విషయానికిసంబంధించి జి.ఓ.తీసుకునే వరకు పట్టువిడువని మనిషి, కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఆర్థిక మంత్రి రాజేందర్‌గార్ని మొదలుకొని అటెండర్ నుంచి మంత్రి గారి దాక వదిలిపెట్టని ఎమ్మెల్యే ఆయన. దానిని వెంటబడి వెంటబడి జి.ఓ.తెచ్చుకుంటారు. నాగుల మల్యాల చెరువుకు వరద కాలువ ద్వారా నీళ్లు ఇస్తే ఏడు గ్రామాలకు నీరు వస్తుంది. వరద కాలువ తవ్వడం ద్వారా ఆ ఏడు గ్రామాలకు సాగు, త్రాగు నీరు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఉన్నదని చాలా సార్లు నా దృష్టికి తీసుకొనివచ్చారు. మన గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనలో నుంచి పుట్టిన పథకం SRSP పునర్జీవన పథకం. ఆ వరద కాలువ ద్వారా SRSP పునర్జీవన పథకం వస్తుంది కనుక వరద వచ్చినప్పుడే కాకుండా ఖచ్చితంగా ప్రతి సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు, SRSP పునర్జీవన ప్రాజెక్టు ద్వారా ఏడు చెరువులను కూడా రెండు పంటలకు నీరు వచ్చేటట్టు నింపుతామని మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

ఈ ప్రాజెక్టుకు దాదాపు మూడు కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. మొన్ననే సంతకం పెట్టడం జరిగింది. ఎందుకంటే ఆ వరద కాలువ నుంచి ఒక ఓటి పెట్టి, కాలువ తవ్వి వరుసగా ఉండే ఏడు గొలుసు కట్టు చెరువులు నింపటానికి భూసేకరణతో సహా మూడు కోట్ల రూపాయలు ఖర్చవుతాయని చెప్పడం జరిగింది. ఈ రోజు గౌరవ ఎమ్మెల్యే గారికి జి.ఓ అందిస్తాము.

10.20 ఉ. రెండవది, ఖాజీపూర్, చేగుర్తి అదే విధంగా మరొక రెండు, మూడు గ్రామాలు ఎస్ఆర్ఎస్‌పికి సంబంధించి మునుగుతాయని చెప్పారు. ఆ గ్రామాలకు సంబంధించి ప్రత్యేకమైన

దృష్టిపెడతాము. వారికి ఉన్నది కరీంనగర్ రూరల్ మండలం ఒక్కటే. ఆ మండలంలోని ప్రతి గ్రామానికి నీళ్లు రావాలి. మొన్న కూడా ఖాజీపూర్‌లో పంటలు ఎండిపోతున్నాయని ఎం.ఎల్.ఏ గారు రైతులను తీసుకొస్తే, ప్రత్యేకంగా రివర్స్ స్లూయిస్‌తో, మిడ్ మానేరు ద్వారా కొంత నీటిని విడుదల చేసి ఆ పంటలను కాపాడే ప్రయత్నం చేశాము.

ఇకపోతే, గౌరవనీయులు విద్యాసాగర్ రావు గారు, శోభ గారు కూడా కొన్ని ప్రశ్నలు వేశారు. గౌరవ సభ్యుల బెనిఫిట్ కోసం నేను ఏమి చెప్పదలచుకున్నానంటే, ముఖ్యంగా గత ప్రభుత్వాలున్నప్పుడు ఈ ఓటీలను ఆరు మీటర్ల ఎత్తులో పెట్టేవారు. వరద వచ్చినప్పుడు, ఆ ఓటీల ద్వారా కొద్దోగొప్పో వరద కాలువలోకి నీళ్లు వెళ్లేవి. ఇప్పుడు రెండు మార్పులు చేశాము. మేము కొత్తగా శాంక్షన్ చేసే ఓటీలన్నీ నాలుగు మీటర్ల ఎత్తులో పెడుతున్నాము. రెండవది, ఎస్ఆర్ఎస్‌పి పునర్జీవన పథకం వస్తుంది కనుక వరద కాలువ అనేది ఒక రిజర్వాయర్‌గా మారబోతుంది. వరద కాలువ ఒక రిజర్వాయర్‌గా ఉంటుంది కనుక నీళ్లు తక్కువ వస్తాయా, ఎక్కువ వస్తాయా అనే టెన్షన్ ఉండదు. వరద వచ్చినప్పుడే కాలువలలోకి నీళ్లు వస్తాయనే టెన్షన్ కూడా ఉండదు. వరదకాలువ 365 రోజులూ నిండుగా ఉండే ఒక రిజర్వాయర్‌గా మారుతుంది కనుక, ఆ వరద కాలువ ఓటీల మీద ఆధారపడే అన్ని చెరువులను పూర్తి స్థాయిలో నింపుకునే అవకాశం కలుగుతోంది. గౌరవనీయులు విద్యాసాగర్ రావు గారు వారి నియోజకవర్గం గురించి అడిగారు. ఇతర విషయాలు కూడా అడిగారు. వరద కాలువ, కాకతీయ కాలువ మధ్య ఉండేటువంటి మొత్తం ఆయకట్టుకి నీళ్లు రావాలి. లక్ష ఎకరాలకు నీళ్లు వస్తాయా అని సభ్యులు అడిగారు. దానికి పూర్తి ప్రణాళికను సిద్ధం చేశాము. వరద కాలువకు సంబంధించి జీరో నుండి పదిహేను కిలోమీటర్ల వరకూ మా ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గమైన బాల్కొండ నియోజకవర్గంలోకి వస్తుంది. వారు కూడా చాలాసార్లు పర్యటన చేశారు. లక్ష్మీ కెనాల్, చౌటుపల్లి హనుమంతరెడ్డి ఎత్తిపోతల పథకం మరియు వేంపల్లి ఎత్తిపోతల పథకాలున్నాయి. లక్ష్మీ కెనాల్ మీద కూడా మొన్న లిఫ్ట్ కెనాల్ శాంక్షన్ చేశాము. రేపు మూడవ తేదీన దానికి ప్రారంభోత్సవం చేయబోతున్నాము. వరద కాలువకి సంబంధించి 0 to 17 కిలోమీటర్ల వరకూ, వరద కాలువ, ఎస్ఆర్ఎస్‌పి మధ్య 25,763 ఎకరాలకు నీళ్లు ఇస్తాము. వరద కాలువ 17వ కిలోమీటర్ నుండి 44వ కిలోమీటర్ వరకూ బాల్కొండ మరియు కోరుట్ల నియోజకవర్గంలోకి వస్తుంది. దీంట్లో, ప్యాకేజ్ 21 కింద కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 26,220 ఎకరాలకు నీళ్లు ఇస్తాము. వరద కాలువ 44వ కిలోమీటర్ నుండి 80 వ కిలోమీటర్ వరకూ జగిత్యాల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గాలు వస్తాయి. ఈ మూడు నియోజకవర్గాలలో ఎల్లంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం స్టేజ్–2 క్రింద 17,500 ఎకరాలకు నీళ్లు ఇస్తాము. అదే విధంగా వరద కాలువ 80వ కిలోమీటర్ నుండి 96వ కిలోమీటర్ వరకూ చొప్పదండి నియోజకవర్గం వస్తుంది. ఈ 16 కిలోమీటర్ల మధ్య ప్యాకేజ్ 1 క్రింద శ్రీపాద ఎల్లంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 13,916 ఎకరాలకు నీళ్లు ఇస్తాము. 96 నుండి 102 కిలోమీటర్ వరకూ చొప్పదండి, ధర్మపురి నియోజకవర్గాలు వస్తాయి. ఇక్కడ మోతె రిజర్వాయర్ ఉండేది. ఆ మోతె రిజర్వాయర్‌కి సంబంధించి గతంలో భూసేకరణకు ఇబ్బంది వచ్చి మనం పనులు ఆపేసుకున్నాము. కాని, ఇప్పుడు దానికి ఒక ప్రత్యామ్నాయాన్ని తీసుకొని వచ్చాము. మిడ్‌మానేరులో నిండుగా నీళ్లు ఉన్నప్పుడు, వరద కాలువలో బ్యాక్‌వాటర్‌కి సంబంధించి డెబ్బై కిలోమీటర్ల దూరం వరకూ నీళ్లు ఉంటాయి. వరదకాలువలో డెబ్బై కిలోమీటర్ల మేరకు మిడ్‌మానేరు, కాళేశ్వరం ప్రాజెక్టులతో ఎప్పుడూ నీళ్లు నిండి ఉంటాయి. అందువల్ల ఇప్పుడు మోతె రిజర్వాయర్‌ను నిర్మించవలసిన అవసరం ఉండదు. రామడుగు మండలంలోని, దత్తోజీపేట, రుద్రారం గ్రామాలకు సంబంధించి గ్రావిటీ కెనాల్ ద్వారా నీళ్లు తీసుకెళ్తాము. కరవు ప్రాంతాలైన రామడుగు, చొప్పదండి, ప్రగడపల్లి గ్రామాలలోని చెరువులలో నీళ్లు లేవని చెప్పారు. మోతె రిజర్వాయర్ కట్టకుండానే, మోతె రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టుకు ఎఫ్ఎఫ్‌సి నుండి మనం నీళ్లు ఇవ్వడం కోసం ఏర్పాట్లు చేశాము. శాసనసభ్యులు ఇంక బాధపడవలసిన అవసరం లేదు. ఆ రైతులకు కూడా చెప్పవచ్చని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. 102–122 కిలోమీటర్ వరకూ చొప్పదండి, కరీంనగర్ నియోజకవర్గాలలోని 2,356 ఎకరాలకు నీళ్లు ఇస్తాము. వరద కాలువ మీద ఓటీలు పెట్టి చెరువులు నింపుతాము. మోతె రిజర్వాయర్ కింద ఆయకట్టును మనం గ్రావిటీ ద్వారా కవర్ చేస్తాము. ఒక లక్షా పదకొండు వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే బృహత్తర కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. వీటి పనులను యుద్ధప్రాతిపదికన జరిపించి, ఎన్నో ఏళ్లుగా, కరువుకాటకాలతో ఇబ్బందులలో ఉన్నటువంటి వరదకాలువ, కాకతీయ కాలువ మధ్యలో ఉన్న రైతాంగానికి నీళ్లు అందిస్తాము. కొన్ని కొత్త ఓటీలు కూడా పెట్టాలని మా ఎంఎల్ఏలు కోరారు. 12 చెరువులు నింపడానికి ఆరు ఓటీలు వారం,పదిరోజులలో శాంక్షన్ చేస్తాము. వేములవాడ నియోజకవర్గంలో కథలాపూర్ మండలంలోని బొంగిరికుంట, సిరికొండ గ్రామానికి చెందిన ఎర్రకుంట, చింతలచెరువు, మల్లన్నకుంట చెరువులకు సంబంధించి ఓటీలు శాంక్షన్ చేస్తున్నాము. అదే విధంగా కోరుట్ల నియోజకవర్గంలోని మేడిపల్లి మండలం, దమ్మనపేట గ్రామంలోని ఊరచెరువు, కల్వకోటలోని పడమటికుంట, రంగాపూర్‌లోని ఊరకుంట, ఈ మూడు చెరువులు నింపే ప్రయత్నం చేస్తున్నాము. చొప్పదండి

నియోజకవర్గంలోని మల్యాల గ్రామంలోని రావిచెరువుకు సంబంధించి మల్యాల గ్రామం హెడ్‌క్వార్టర్స్‌లో ఓటి పెడుతున్నాము. మా కొప్పుల ఈశ్వర్ గారి కోరిక మేరకు ధర్మపురిలోని పెగడపల్లి గ్రామం ఐతుపల్లి చెరువుకి సంబంధించి ఓటి పెడుతున్నాము. అదే విధంగా రామడుగు మండలంలోని చొప్పదండి నియోజకవర్గంలోని నర్సిరెడ్డి పల్లి ఊరచెరువు, గుండి పెద్దచెరువు, రేవల్లి పెద్దచెరువులకు ఓటీల ద్వారా నీళ్లు నింపడానికి తొందరలోనే శాంక్షన్ ఇవ్వబోతున్నాము. ఆల్‌రెడీ పదకొండు ఓటీలకు ఇరవై చెరువులకు శాంక్షన్ చేశాము. వేములవాడలోని కల్వకోట, కొండాపురం, జగిత్యాలలోని అంతర్గాము, చొప్పదండిలోని మల్యాల, తాటిపల్లి, బూరుగుపల్లి, ధర్మపురిలోని నందగిరి, ప్రగడపల్లి, వెదిరలోని రామడుగు, గట్లబూత్కూరు, నాగులమల్యాల చెరువులకు ఆల్‌రెడీ శాంక్షన్స్ ఇచ్చాము. పనులు చేస్తున్నాము. ఆగస్టు నెలకల్లా ఈ పనులు పూర్తి చేసి రైతాంగానికి నీళ్లు ఇస్తాము.

అధ్యక్షా, బీజేపీ శాసనసభ్యులు కిషన్ రెడ్డిగారంటే మాకు గౌరవం. ప్రశ్నేమో కరీంనగర్ జిల్లా మిడ్‌మానేరు డ్యామ్, మిడ్‌మానేరు ప్రాజెక్టు మీద ఒటీలు, చెరువులు నింపడానికి సంబంధించినది. వారు ఏకదమ్ రంగారెడ్డి జిల్లాకు వచ్చారు. అయితే వారి స్వగ్రామం తిమ్మాపూర్ గురించి చెప్పారు. ఏ శాసనసభ్యుడికైనా వారి స్వగ్రామం అంటే ప్రేమ ఉంటుంది. ఇబ్రహీంపట్నం చెరువు చాలా పెద్ద చెరువు. ఆ చెరువు నిండితే చుట్టుపక్కల నీళ్లు బాగుంటాయన్నారు. ఈ మధ్యనే గౌరవ శాసనసభ్యులు కిషన్‌రెడ్డిగారు కోరితే, దిండి ఎత్తిపోతలపథకం ద్వారా ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకొని, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలలో నీళ్లు ఇవ్వడానికి, డబ్బులు శాంక్షన్ చేసి, పనులకు సంబంధించి జీఓలు జారీ చేసాము. అదొకసారి పూర్తైతే రావిరాల, ఇబ్రహీంపట్నం, తిమ్మాపూర్ చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంటుంది. అది కరువు ప్రాంతం. నిజానికి మహేశ్వరం ఎత్తైన ప్రాంతం. ఇబ్రహీంపట్నం వెనుకబడిన నియోజకవర్గం. కృష్ణానది నీళ్ల ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు నీళ్లు ఇస్తాము. తిమ్మాపూర్, రావిరాల, ఇబ్రహీంపట్నం చెరువులకు నీళ్లు ఇవ్వడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

10.30 ఉ. **శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):–** అధ్యక్షా, హౌసింగ్ బోర్డు ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఇండ్లను డైరెక్టుగా అలాట్ చేశారా లేదంటే ఇష్టానుసారంగా చేశారా అనేది చెప్పాలి. రెండవది, హౌసింగ్ అనేది పేదవాళ్లకు, చిన్న చిన్న కుటుంబాలకు చెందినవారు డైరెక్టుగా ఇండ్ల నిర్మాణాలు చేసుకోలేరని భావించి పేదవారు గవర్నమెంట్ హౌసింగ్ బోర్డుకు నెలవారీ వాయిదాల పద్ధతిలో కట్టుకోవడానికి అవకాశం కల్పించాలనే గొప్ప ఆలోచన చేశారు. దీని కోసం రెండు, మూడు వెంచర్లు చేయగా, ఆ పక్కన ఉండే భూములకు సంబంధించి చాలా అవకతవకలు జరిగాయి. ఇప్పటివరకు హౌసింగ్ బోర్డుకు ఎంత భూమిని అక్వైర్ చేశారు, ప్లాట్లు చేసినవి ఎన్ని, మిగిలినవి ఎన్ని అనేది చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 19 జాయింట్ వెంచర్లను ఇష్టమొచ్చినట్లుగా చేశారు. వాటిని ఎంతవరకు డెవలప్ చేశారు? మిగిలిన భూమి ఎంత? నిర్మాణాలు పూర్తి చేసినవి ఎన్ని, పూర్తి చేయనివి ఎన్ని? హౌసింగ్ బోర్డుకు చెందిన కోట్ల రూపాయల ఆస్తులను ఇతరులు అనుభవిసున్నారు. హౌసింగ్ బోర్డులో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్లాట్లు కేటాయిస్తామని వారి జీతాల నుంచి డబ్బులు కట్ చేశారు కానీ ఇప్పటివరకు వారికి ప్లాట్లు అలాట్‌మెంట్ చేయలేదు. వీరికి అలాట్‌మెంట్లు ఎప్పటిలోగా ఇస్తారనేది చెప్పాలని కోరుతున్నాను. రాష్ట్రంలో యుటిలైజ్ కాని భూములు కూడా ఉన్నాయి. వాటిమీద ఏ రకమైన యాక్షన్ తీసుకుంటారు? అసలు తెలంగాణ రాష్ట్రం వాటా ఎంత? ప్రైవేట్ వ్యక్తుల వాటా ఎంత? ఇప్పటివరకు ల్యాండ్ పొసెషన్‌లోకి తీసుకొని కంప్లీట్ కానివి, పొసెషన్ తీసుకున్న తరువాత మిగిలిన భూములు, అగ్రిమెంట్ ప్రకారం ఎప్పటిలోగా పూర్తి చేయాలి? ఇప్పటివరకు మిగిలిన భూములను వెనక్కి తీసుకోవడానికి అవకాశమున్నదా?

హైదరాబాదు, సికింద్రాబాద్ నగరాలలో SIB అని పెట్టారు, ఈ హైదరాబాదు, సికింద్రాబాదులలో ఎన్ని ఎకరాల హౌసింగ్ బోర్డు భూములున్నాయి? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా రకాలైన లోన్‌లు తీసుకున్నారు. రాష్ట్ర విభజనలో భాగంగా హౌసింగ్ బోర్డు నార్మ్స్ ప్రకారం విడిపోయిందా లేదా అనేది చెప్పాలి. విడిపోయిన తరువాత మన రాష్ట్రం వాటా ఎంత? మన రాష్ట్రానికి ఎన్ని అప్పులు అప్పజెప్పారు? రాజీవ్ స్వగృహ ఇళ్లు అనేవి పేదవారి గురించి కట్టారు. వారికి అగ్రిమెంటు చేసిన తరువాత అగ్రిమెంటులో లేనటువంటిది ఎస్కలేషన్ జి.ఓ అని 14 శాతం ప్రాఫిట్ జి.ఓ అని రూ.390 కోట్లు అగ్రిమెంటుకు సంబంధం లేకుండా ఇవ్వడం జరిగింది. ఈ రూ.393 కోట్లు ఖాళీ అయిన తరువాత హౌసింగ్ బోర్డు దివాలా తీసింది. కూకట్‌పల్లిలో మంజీరామాల్ ఉన్నది. వరంగల్‌లో ఉన్న రాంకీవ్యాల్యూ రూ.20 లక్షలు చూపించి రూ.80 లక్షలకు అమ్ముకున్నారు. హైదరాబాదు నగరంలోని భూములను నామమాత్రంగా కొంతమందికి మాత్రమే కేటాయించి ఇష్టానుసారంగా చేశారు. ఈ 19 జాయింట్ వెంచర్లలో మిగిలిపోయిన భూములను వెంటనే వెనక్కి తీసుకోవాల్సిన అవసరమున్నది. అంతేకాకుండా వీటిమీద ప్రత్యేకంగా ఒక కమిటీ కూడా వేయడం జరిగింది. కాబట్టి వీటన్నింటి మీద ఎలాంటి యాక్షన్ తీసుకుంటారనేది మంత్రి గారు వివరంగా చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ చింతల రాంచంద్రారెడ్డి (ఖైరతాబాద్):– అధ్యక్షా, హౌసింగ్ బోర్డులో ఇండ్లు కేటాయింపబడి గత ముప్పై, నలభై సంవత్సరాల నుంచి నివాసముంటున్న వారి ఇండ్ల ముందర 15, 20, 30 గజాలు ఖాళీగా ఉన్న స్థలాలను వారికి కేటాయించకుండా ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించాలని నిర్ణయించడం అంటే అక్కడ నివాసముంటున్న వారి పరిస్థితి ఏ రకంగా ఉంటుందనేది ఆలోచించాలి. ఉదాహరణకు, సుందరయ్య విజ్ఞాన్ భవన్ ముందు ఉన్న ఇండ్లు గానీ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు వంటి ప్రదేశాలలో ఖాళీగా ఉన్న చిన్న చిన్న స్థలాలకు సంబంధించి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఓపెన్ ఆక్షన్ పెడతామని చెబుతున్నారు. ఇది ఏ రకంగా సమంజసమనేది మానవతాదృక్పథంతో ఆలోచించాలి. మల్లేపల్లిలోని ఫిరోజ్‌గాంధీ నగర్‌లో రూ.1250కి గజం స్థలం చొప్పున జి.ఓ ఇచ్చారు. ఉదాహరణకు, పంజాగుట్టలోని కనకదుర్గమ్మ గుడి దగ్గర 250 గజాల స్థలం ఉన్నది. దీని గురించి గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా నేను రెప్రజెంటేషన్ ఇస్తూ ఆ స్థలంలో సాయిబాబా గుడి నిర్మాణం చేపట్టాలని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. అదే బల్కంపేటలోని ఎల్లమ్మ గుడికి రూ.250కి గజం స్థలం చొప్పున ఇచ్చారు. కాబట్టి మానవతా దృక్పథంతో మిగతా వారికి కూడా ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (దేవాదాయ శాఖ మంత్రి):– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ గారు చింతల రాంచంద్రారెడ్డి గారు హౌసింగ్ బోర్డుకు చెందిన స్థలాలు రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయని అడిగారు. మన తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తరువాత మన హౌసింగ్ బోర్డు ఆధీనంలో ఉన్న భూమి 5067 ఎకరాల 17 సెంట్లు. వాస్తవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొంత మందికి అలాట్‌మెంట్ చేసి ఉండొచ్చు, కొంతమందికి ఆక్షన్ చేసి ఉండొచ్చు, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మేము ఈ సబ్జెక్టును డీల్ చేస్తున్నాము. ప్రస్తుతానికి తెలంగాణలో ఇంకా బోర్డు కాన్‌స్టిట్యూట్ కాలేదు. హౌసింగ్ బోర్డు కాన్‌స్టిట్యూట్ అయితే అందులో అధికారులు మాత్రమే ఉంటారు తప్ప ఇతర ప్రజా ప్రతినిధులు ఉండరు. హౌసింగ్ బోర్డు అంటే ఒక వ్యాపార సంస్థ. ఇందులో ప్రభుత్వ ప్రమేయం గానీ ప్రభుత్వ నిర్ణయాలు గానీ ఉండవు. హౌసింగ్ బోర్డుకు చెందిన భూమి ఎక్కడైనా ఉంటే దానిని ఓపెన్ ఆక్షన్‌లో పెట్టి అమ్మడం తప్ప అలాట్‌మెంట్ చేయడమనేది ఎక్కడా ఇప్పటివరకు జరుగలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క ఇంచు భూమి కూడా ఎవరికీ కేటాయించలేదు. సభ్యులు రాంచంద్రారెడ్డి గారు అడిగినట్లుగా హౌసింగ్ బోర్డులో ఇండ్లు కేటాయింపబడి గత ముప్పై, నలభై సంవత్సరాల నుంచి నివాసముంటున్న వారి ఇండ్ల ముందర ఉన్న 15, 20, 30 గజాలు ఖాళీగా ఉన్న స్థలాలకు సంబంధించి బయటి వారు తక్కువ రేటు కోట్ చేయడం మూలంగా అలాట్‌మెంట్ చేయడం జరిగింది. కాబట్టి 25, 50 గజాలు ఎక్కడైనా ఉంటే వాటిని నెగోషియేషన్ ద్వారా వారికి ఇవ్వడానికి అవకాశమున్నందున ఆ విధంగా కూడా ప్రయత్నం చేస్తున్నాము.

అదే విధంగా ఇప్పటివరకు హౌసింగ్ బోర్డులో ఓపెన్ ఆక్షన్ ద్వారా 2014 సంవత్సరం తరువాత 2 లక్షలా 41వేల 153 చదరపు గజాలు అమ్మడం జరిగింది. దీనివల్ల రూ.8 కోట్ల 73 లక్షల 48వేల 976 రూపాయల ఆదాయం వివిధ జిల్లాల నుంచి వచ్చింది. సంబంధిత లిస్టు కూడా మా దగ్గర ఉన్నది. ఈ మధ్యకాలంలో వనపర్తి జిల్లాలో పెద్దఎత్తున హౌసింగ్ బోర్డుకు సంబంధించిన భూములను ఓపెన్ ఆక్షన్ పెట్టడం వలన చాలా లాభం వచ్చింది. ఇప్పుడు రాష్ట్రంలో హౌసింగ్ బోర్డు ఆధీనంలో ఉన్న 5067 ఎకరాలకు సంబంధించి కొన్ని ప్రాంతాలలోని భూములు లిటిగేషన్‌లో కూడా ఉన్నాయి. కొన్ని కోర్టు కేసులు కూడా ఉన్నాయి. సదరు భూములను హౌసింగ్ బోర్డు డబ్బులు వెచ్చించి కొన్న భూములే తప్ప ప్రభుత్వం ఎక్కడ కూడా ఉదారంగా తీసుకున్న దాఖలాలు లేవు. అందుకోసం వారికొక స్వయం ప్రతిపత్తిగా కార్యక్రమం నడుస్తున్నది. సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ గారు జాయింట్ వెంచర్ల గురించి వివరణ ఇవ్వాలని అడిగారు. 19 జాయింట్ వెంచర్లకు సంబంధించి గత ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా కేసులు బుక్ చేసింది. దాని తరువాత మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సబ్ కమిటీని మా అధ్యక్షతన కాన్‌స్టిట్యూట్ చేసి ఈటల రాజేందర్ గారిని, పట్నం మహేందర్‌రెడ్డి గారిని సభ్యులుగా నియమించిన తరువాత రెండు సంవత్సరాల నుంచి ఎన్నో పర్యాయాలు దానిపైన పర్యవేక్షిస్తూ ఎన్నో సమావేశాలను ఏర్పాటుచేసి హౌసింగ్ బోర్డుకు ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వానికి మినిట్స్ రూపంలో నివేదిక సమర్పించడం జరుగుతుంది. ఈ నివేదిక ముఖ్యమంత్రిగారి దగ్గరికెళ్లి వారు పరిశీలించిన తరువాతనే వారికి హక్కు కల్పించడం జరుగుతుంది తప్ప ఇతరత్రా చేసేది కూడా ఏముండదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

10.40 ఉ.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:– అధ్యక్షా, హౌసింగ్ బోర్డు అనేది రియల్ ఎస్టేట్ ప్రైవేట్ వెంచర్ కాదు. హౌసింగ్ బోర్డుపై నియంత్రణ ప్రభుత్వానికే ఉంది. అందులో స్పెషల్ చీఫ్ సెక్రటరి కేడర్ అధికారులు ఉన్నారు. హౌసింగ్ బోర్డుకి సంబంధించినప్పటికీ, గత ప్రభుత్వంలో ల్యాండ్ ఇచ్చినప్పటికీ, పీరియడ్‌లోగా కంప్లీట్ కానటువంటి ల్యాండ్‌ని పూర్తిగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నది. గతంలో వాళ్లు ఇష్టానుసారంగా అగ్రిమెంట్ చేయడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వ ఉద్యోగస్తుల జీతాల్లోంచి మొత్తం డబ్బులు కట్ అయినప్పటికీ ల్యాండ్ పొసెషన్ ఇవ్వని అంశం గురించి

కూడా మంత్రి గారు తన సమాధానంలో మాట్లాడలేదు. అగ్రిమెంట్‌కు విరుద్ధంగా 14 శాతం ప్రాఫిట్ అనగా 393 కోట్ల రూపాయలు లాభపడ్డానికి కాంట్రాక్టరుకి స్పెషల్ జీ.ఓ. ఇచ్చారు. ఆ గవర్నమెంటులో చేసిన పనుల వల్లే హౌసింగ్ బోర్డు మునిగిపోయింది. కావున, ఆ విషయమై ఏలాంటి చర్యలు తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. హౌసింగ్ బోర్డుపై పూర్తి అధికారాలు మన ప్రభుత్వానికి ఉన్నాయి. ఈ రోజు ఎమ్మెల్యేలకు, ఉద్యోగస్తులకు కూడా భూములు లేవు. మనకు ప్రైవేట్ వాళ్ల దగ్గర కొనుగోలు చేసిన భూమి ఉన్నది. ఆ జాయింట్ వెంచర్‌లోని ఖాళీ భూముల్ని వెనక్కు తీసుకుంటే మార్కెట్ రేటు ప్రకారం ఎంతో మందికి అలాట్ చేయడానికి అవకాశం ఉన్నది. ఒకవేళ ఆవిధంగా కానట్లైతే ప్రభుత్వం ద్వారా ప్రైవేట్ వెంచర్స్, మాల్స్‌ని నిర్మించి రెవెన్యూ పెంచుకునే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో ఆ విధంగా చేసినప్పటికీ, తప్పు చేసిన వారిని 100 శాతం శిక్షించడానికి మనకు అవకాశం ఉంది. ఎప్పుడో ఒకసారి శిక్షించినట్లైతే. తప్పు చేస్తే శిక్షపడుతుందనే భయం దొంగలకు ఉంటుందని మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:– అధ్యక్షా, సమైఖ్య రాష్ట్రంలో ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం మరియు ఆక్షన్ చేయబడి హక్కులు కల్పించిన భూమిని మనం తీసుకోవడానికి వెళ్తే వారు కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్న రెండు, మూడు దాఖలాలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఆక్షన్ ఎక్కువకు జరిగిందా, తక్కువకు జరిగిందా అనే అంశాలపై మనం చర్యలు తీసుకునే వీలు లేదు. ఒక వేళ మనం చర్యలు తీసుకున్నట్లైతే వారు కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకుంటారు. రాజీవ్ గృహ కల్ప, ఇతర హౌసింగ్ బోర్డుల ద్వారా నిర్మించిన గృహాల విషయాల్లో ప్రభుత్వం భవిష్యత్తులో తప్పకుండా ఇన్‌వాల్వ్ అవుతుంది. ప్రభుత్వానికి హౌసింగ్‌బోర్డుకి సంబంధం ఉంటుంది. అన్ని జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ పరిధిలోని హౌసింగ్ బోర్డుల్లోని ఇళ్లను, హౌసింగ్ బోర్డుల్లోని ప్రాపర్టీలను పూర్తిగా పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా ఎంక్రోచ్‌మెంట్స్ ఉన్నట్లైతే ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ల ద్వారా లేదా కోర్టు ద్వారా దానిని సేకరించి ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎవరికీ ఉచితంగా ఎక్కడ కూడా అలాట్‌మెంట్ జరగలేదు. గతంలో అలాట్‌మెంట్ చేసుకున్న ప్రాపర్టీలకు ఉన్నటువంటి ఖాళీ జాగను వారు ఆక్షన్స్ ద్వారా పొందినందున వాటిపై చర్యలు చేపట్టినట్లైతే మనం కోర్టులు చుట్టూ తిరగడమే తప్ప, మనకు ఎటువంటి గత్యంతరం, ఉపయోగం ఉండదని మనవి చేస్తున్నాను. ఉద్యోగస్తులుకు ప్లాట్స్ అలాట్‌మెంట్ జరిగి, ప్లాట్స్ కోసం వారు డబ్బులు కట్టినట్లైతే ఆ విషయాన్ని కూడా తప్పకుండా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:- Q. No. 3388 will be taken up later. Q. No. 3361 will also be taken up later.

URDU-GHAR-CUM-SHADIKHANAS

Q. No.92 (3419)

Sarvasri Akbaruddin Owaisi (Chandrayan gutta), Mumtaz Ahmed Khan (Yakutpura), Mohd. Moazam Khan (Bahadurpura), Jaffar Hussain (Nampally), Syed Ahmed Pasha Quadri (Charminar), Ahmed Bin Abdullah Balala (Malakpet) and Kausar Moinuddin (Karwan):- Will the Chief Minister be pleased to state:

a) whether it is a fact that the assurance was given for the construction of new Urdu-Ghar-cum-Shadikhanas in the State;

b) if so, the details thereof;

c) the steps taken to construct the same in the districts of Telangana State?

DEPUTY CHIEF MINISTER (REVENUE) (ON BEHALF OF THE CHIEF MINISTER) (SRI MOHD. MAHAMOOD ALI):- a) No, Sir.

b) Does not arise.

c) The construction of Urdu-Ghar-cum-Shadikhanas is ongoing scheme. The Government has released funds for (54) Urdu-Ghar-cum-Shadikhanas in various places of the State.

The Dist. Collectors have constituted Managing Committees for Urdu-Ghar-cum-Shadikhanas in their respective districts consisting concerned Tahsildar as Member/Convenor, 3 to 4 Muslim elders in the locality as Members and Urdu Academy Board Member as Member. This Committee oversees the construction of the Shadikhanas. The District Collector entrusts the construction to District Level designated Engineering Department and the construction is supervised by the District Collector and the Committee constituted by him.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ۔ حکومت نے ساری ریاست میں نئے Urdu Ghar-cum-Shadi Khanas بنانے کا تیقن دیا تھا، اس کے بارے میں ہماری پارٹی کی جانب سے ہم نے یہ سوال پوچھا تھا۔ آپ نے پہلے کہا کہ تیقن نہیں دیا گیا تھا۔ بعد میں جب تیسرا سوال آتا ہے تو اس کے جواب میں آرہا ہے کہ 54 Urdu Ghar-cum-Shadi Khanas in the various places of the State تو اس کا مطلب یہ ہے کہ حکومت 54 Urdu Ghar-cum-Shadi Khanas بنانا چاہتی ہے۔ یہ بڑی اچھی بات ہے۔ ہم آپ سے یہی سوال پوچھ رہے تھے کہ یہ جو شادی خانے آپ کلکٹرس کے ذریعہ بنانا چاہ رہے ہیں، اس میں آپ نے کافی تفصیلات دیں۔ یہ کب بنائیں گے ہم یہ پوچھنا چاہتے ہیں۔ اس کے ساتھ ساتھ ہمارا آپ سے یہ مطالبہ ہے کہ یہ جو شادی خانے آپ بنانا چاہ رہے ہیں اگر ہر حلقہ اسمبلی میں جہاں پر مسلمان زیادہ رہتے ہیں، وہاں پر آپ اردو گھر کے ساتھ شادی خانہ بنائیں گے تو زیادہ اچھا ہوگا۔ خاص طور سے شہر حیدرآباد کے اندر جہاں پر مسلمانوں کی آبادی زیادہ ہے، وہاں پر Urdu Ghar-cum-Shadi Khanas کا ضرور requirement ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرنا چاہتا ہوں کہ آپ یہ جو 54 Urdu Ghar-cum-Shadi Khanas بنا رہے ہیں، ان کو جلد سے جلد بنانے کی کوشش کیجئے۔ اس کے ساتھ ساتھ شہر حیدرآباد میں تمام اسمبلی حلقوں میں جہاں پر مسلمانوں کی آبادی زیادہ ہے وہاں پر بھی بنائیے۔ بہت بہت شکریہ۔

جناب کوثر محی الدین(Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ دو سال پہلے شہر حیدرآباد اور دیگر اضلاع میں، جیسا کہ ضلع میدک، پرانا محبوب نگر ضلع، عالم پور ہو یا گدوال ہو، یا دیگر اضلاع میں حکومت کی جانب سے Urdu Ghar-cum-Shadi Khana کی تعمیر کے لئے پیسے بھی release ہوئے تھے اور زمین بھی الاٹ کی گئی تھی مگر کئی اضلاع اور کئی منڈلس میں جہاں پر مسلمانوں کی تعداد زیادہ ہے، آج کی تاریخ تک بھی نہ کسی Urdu Ghar-cum-Shadi Khana کا کام شروع ہوا اور نہ وہ کام مکمل ہوا۔ اسی طرح سے میرے حلقہ اسمبلی کاروان میں بھی میں نے دو تین مقامات پر زمین کی نشاندہی کی اور کلکٹر اور GHMC کے متعلقہ عہدیدار زمین دیکھ کر بھی گئے لیکن آج تک بھی کوئی جی او جاری نہیں کیا گیا۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ یہ کام جلد سے جلد مکمل کریں، اور جہاں پر بھی اقلیتیں زیادہ تعداد میں رہتی ہیں، ان تمام کاموں کے کرنے کی ضرورت ہے۔

10.50 ఉ. **శ్రీ చింతల రామచంద్రా రెడ్డి**:- అధ్యక్షా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాలు 54 ఉన్నాయని గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ, హైదరాబాదు, రంగారెడ్డి, మెదక్, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా మైనారిటి పాపులేషన్ ఎక్కువగా ఉన్న సంగతి మనందరికి తెలుసు. అటువంటి వాటిని రికగ్నైజ్ చేయాల్సిన అవసరం ఉంది. మా ఖైరతాబాద్ నియోజకవర్గంలో నాలుగు చోట్ల మైనారిటి పాపులేషన్ ఉంది. అదేరకంగా ముషీరాబాదు, అంబర్‌పేట వంటి ప్రాంతాల్లో కూడా చాలా ముస్లిం పాపులేషన్ ఉంది. వీళ్లు చాలా పేద వాళ్లు. పండ్లు, పూలు అమ్ముకోవడం, పంక్చర్లు వేసుకోవడం వంటి పనులతో నిత్య జీవనం గడుపుతున్నారు. ఇటువంటి వాళ్లు పిల్లల పెండ్లి చేయాలనే సరికి అప్పులు చేసైనా సరే డబ్బులు ఖర్చు పెడతారు. షాదీ ముబారక్ పేరుతో ప్రభుత్వం ఇస్తున్న మొత్తాన్ని పెళ్లికి ఖర్చు పెడుతున్నారు. కానీ, షాదీఖానాలకు డబ్బు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, ఇటువంటి పాపులేషన్ ఉన్న చోట ప్రభుత్వం మంచి షాదీఖానాలను నిర్మించడానికి ఏమైనా ప్లాన్ చేసిందా అని తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):- అధ్యక్షా, పట్టణాలలో గాని, జిల్లా కేంద్రాల్లో గాని, మైనారిటీలకు సంబంధించిన ఉర్దూ ఘర్, షాదీఖానాల అంశం చాలా ముఖ్యమైనది. నా నియోజకవర్గంలో జగదీశ్ కాలనీలో అత్యధికులు ముస్లింలు ఉంటారు. మా నియోజకవర్గంలో ఉర్దూ ఘర్ రిపేరు చేయాలని ఉప ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పాను. కానీ, అది ఇంత వరకు కాలేదు. భద్రాచలం టౌన్‌లోనే సుమారు 2000మైనారిటీ కుటుంబాలు ఉన్నాయి. వాళ్లకు కావాల్సిన కమ్యూనిటి భవనాలు, షాదీఖానాలు, ఉర్దూ ఘర్‌కు తక్షణమే నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయం ఉప ముఖ్యమంత్రి గారి పరిశీలనలో ఉంది. కాబట్టి, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

جناب محمد محمود علی(Janab Mohammed Mahmood Ali): اسپیکر صاحب! اس سوال کے تحت جعفر حسین صاحب، کوثر محی الدین صاحب، راماچندر ریڈی صاحب اور سنم راجیہ صاحب نے ہر جگہ شادی خانہ بنانے کا مطالبہ کیا۔ یہاں پہلے سوال میں No Sir کہہ کر جواب دیا گیا ہے کیونکہ یہ ایک ongoing scheme ہے۔ سی ایم صاحب جس کسی حلقہ اسمبلی میں جاتے ہیں، وہاں پر اعلان کرنے کے بعد وہ کام شروع ہوتا ہے۔ اب تک 54 شادی خانوں کے لئے جو بجٹ جاری کیا گیا وہ 9,87,00,000 روپے ہے، مگر اس سال کے بجٹ میں Urdu Ghar-cum-Shadi Khanas کے لئے 15 کروڑ روپے رکھے گئے ہیں۔ اردو گھر کا بجٹ اردو اکاڈیمی منظور کرتی ہے اور کام کلکٹرس کے ذریعہ ہوتا ہے۔ سی ایم صاحب نے اس مرتبہ اردو اکاڈیمی کا بجٹ 40 کروڑ روپے رکھا ہے۔ ہمارے ایم ایل ایز کہہ رہے ہیں کہ ہر حلقہ اسمبلی میں ایک Urdu Ghar-cum-Shadi Khana ہونا ہے۔ سی ایم صاحب شادی مبارک اسکیم کے تحت 1,00,116 روپے دے رہے ہیں مگر خانگی شادی خانوں میں شادی کرنے سے لوگوں پر بہت بڑا بوجھ پڑتا ہے۔ سابقہ حکومتوں نے کبھی بھی اس کو کوئی اہمیت نہیں دی۔ کانگریس حکومت میں 57 سال میں جملہ 2,32,00,000 روپے خرچ ہوئے، اور ہماری TRS حکومت نے 9,87,00,000 روپے جاری کئے۔ اس سال 54 شادی خانوں میں سے 3 مکمل ہوئے، 13 میں کام جاری ہے، اور 37 tender process میں ہیں۔ ٹنڈر پاس ہوتے ہی ہم کلکٹرس کو کام شروع کرنے کی ہدایت دیں گے۔ کوثر محی الدین صاحب کے حلقہ میں بھی پیسے منظور ہوئے، وہاں پر بھی جلد کام شروع کیا جائے گا۔ اس سال زیادہ سے زیادہ شادی خانوں پر توجہ دی جائے گی۔ سی ایم صاحب اس کے لئے بہت سنجیدہ ہیں، اسی لئے اقلیتوں کی شادیوں کے لئے 200 کروڑ روپے کا بجٹ رکھا گیا ہے۔ لوگ خانگی شادی خانوں میں شادی کرتے ہیں تو کافی پیسے لگ جاتے ہیں۔ شادی خانوں کا کام جلد شروع کیا جائے گا، اور جتنا جلدی ہو سکے جس جس MLA کے حلقہ میں مسلمانوں کی آبادی زیادہ ہے، وہاں Urdu Ghar-cum-Shadi Khana ضرور بنایا جائے گا۔ شکریہ۔

పిప్రి ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం.91 (3361)

శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్), శ్రీ గడ్డిగారి విఠల్‌రెడ్డి (ముథోల్):- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నిర్మల్ జిల్లా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు తీర ప్రాంతంలో పిప్రి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని చేపట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఎప్పటిలోగా సదరు ప్రతిపాదనను అమలు చేయడమవుతుంది?

సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్ రావు):- అ) అవునండీ.

ఆ) & ఇ) పిప్రి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని చేపట్టడానికి ప్రభుత్వం ఒకటవ దశ పరిపాలక ఆమోదాన్ని ఇచ్చింది. సర్వే దర్యాప్తు పనులు పూర్తయ్యాయి. సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించడమవుతున్నది.

శ్రీ జి. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, పిప్రి గ్రామంలో లోకేశ్వరం మండలం 1972 సంవత్సరంలో ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు వలన

మునిగిపోయింది. అప్పుడు రూ.500 నుండి రూ.1000 కాంపెన్సేషన్ ఇచ్చారు. కానీ, ఎటువంటి సౌకర్యాలు అందించలేదు. గ్రామంలో ఎత్తిపోతల పథకం కావాలని 2000వ సంవత్సరం నుండి గ్రామస్తులు అడుగుతున్నారు. ఎందుకంటే, ఈ గ్రామం ఒడ్డునే పవిత్ర గోదావరి ఉంది. తలాపుకు నీళ్లు ఉన్నా తాగడానికి నీళ్లు లేవని తెలంగాణలో ఒక సామెత ఉంది. ఈ ప్రాజెక్టు గురించి 2000సంవత్సరం నుండి రిప్రజెంట్ చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రి గారు మా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు, మేము మరియు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గారు, ఈ ప్రాజెక్టు కావాలని కోరడం జరిగింది. రైతుల మీద అభిమానంతో మంత్రి గారు అంగీకరించి డి.పి.ఆర్. తయారు చేయమని ఆదేశాలు ఇస్తూ జి.ఓ. ఇచ్చారు. తరువాత డి.పి.ఆర్. తయారు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా పిప్రి, నగర్, లోకేశ్వరం మరియు ఇతర గ్రామాల్లోని సుమారు వెయ్యి మంది రైతులకు సంబంధించిన ఆరు వేల ఎకరాలకు సాగునీరు లభ్యమౌతుంది. ఈ ప్రాజెక్టు యొక్క ఎస్టిమేషన్ కూడా హైదరాబాదు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు వచ్చింది. దయచేసి గౌరవ మంత్రి గారు దీనిపై శ్రద్ధ వహించి జి.ఓ. ఇస్తే రైతులను ఆదుకునే విధంగా ఉంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:– అధ్యక్షా, గౌరవనీయులు విఠల్ రెడ్డి గారు అడిగినట్టు పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము డి.పి.ఆర్. తయారు చేయడానికి కారణం వారి విజ్ఞప్తి మేరకే. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.14,75,000లు మంజూరు చేశాము. డి.పి.ఆర్. పని దాదాపు పూర్తి అయ్యింది. ప్రాథమికంగా మాకు వచ్చిన వివరాల ప్రకారం పిప్రి, మహుల్లా, గొడిసర, నగర్, దర్మోరా, లోకేశ్వరం తదితర ఏడు గ్రామాల్లో 4,214 ఎకరాలకు ఆయకట్టు వచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుకు 65.86కోట్ల రూపాయలు ఖర్చవుతాయని రిపోర్టు వచ్చింది. ఈ అంశం ఇ.ఎన్.సి. గారి వద్ద డిస్కషన్‌లో ఉంది. ఈ విషయమై డిస్కస్ చేసి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటాము.

ముథోల్ నియోజకవర్గంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన 9 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మూలన పడిపోయాయి. కనీస మరమ్మత్తులు లేక పనులన్నీ ఆగిపోయిన పరిస్థితి ఉంది. శాసన సభ్యులు విఠల్‌రెడ్డి గారు కోరిన మేరకు, ఆ 9 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు రివైవ్ చేయడానికి 14.15కోట్ల రూపాయలు ఇప్పటికే మంజూరు చేశాము. ఇప్పటికే రెండు లిఫ్ట్‌ల పనులు పూర్తయ్యాయి. మిగిలిన ఏడు లిఫ్ట్‌ల పనులు కూడా చాలా ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ తొమ్మిది లిఫ్ట్‌లు పూర్తి చేసుకుంటే 18వేల ఎకరాలకు ఆయకట్టు వస్తుంది. మిగిలిన ఏడు లిఫ్ట్‌లపైన గౌరవ సభ్యులు కూడా శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను.

గత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఐ.డి.సి.ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో దాదాపు 75శాతం లిఫ్ట్‌లన్నీ మూలన పడిపోయాయి. వాటికి ఆయకట్టు లేదు, మోటార్లు లేవు, ట్రాన్స్‌ఫార్మర్లు లేవు, పైపులు లేక నీళ్లు రాని పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014వ సంవత్సరం నుండి చూసుకుంటే, మూలన పడ్డ 193 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను మరమ్మత్తు చేయడానికి రూ.110కోట్లు మంజూరు చేశాము. ఈ విధంగా చేయడం వలన ఒక లక్షా, ఇరవై వేల ఎకరాలకు ఇచ్చే అవకాశం ఉంది. 193 లిఫ్ట్‌ల్లో 108 లిఫ్ట్‌లు పూర్తయ్యి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడం కూడా మొదలయ్యింది. మరో 85 లిఫ్ట్‌లు వివిధ దశల్లో ఉన్నాయి. వాటిని కూడా వీలైనంత తొందర్లో పూర్తి చేసి రాష్ట్రంలో ఐ.డి.సి. ద్వారా 3 ½ లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే దిశగా ముందుకు పోతాము.

11.00 ఉ. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త లిఫ్టులు కోసం నిధులు శాంక్షన్ చేయడం జరిగింది. 17లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌ల కోసం దాదాపు రూ.325కోట్లతో పనులు జరుగుతున్నాయి. నిర్మల్ జిల్లాలో కూడా 4 లిఫ్ట్‌ఇరిగేషన్ స్కీమ్‌ల పనులు జరుగుతున్నాయి. ఈ లిఫ్టుల పనులను వేగవంతంగా పూర్తి చేస్తే దాదాపు 34,682 ఎకరాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నీళ్లు వచ్చే అవకాశం ఉన్నది. వీటిని కూడా వేగవంతంగా పూర్తి చేయడానికి డిపార్ట్‌మెంట్ పక్షాన ప్రయత్నం చేస్తాము.

శ్రీ జి.విఠల్‌రెడ్డి:– నిర్మల్ జిల్లాలో ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు వల్ల సుమారు 54 గ్రామాలు మునిగిపోయాయి. గౌరవ మంత్రిగారు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 17 లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌లను మంజూరు చేశారు. ముథోల్ నియోజకవర్గంలో ఇంకా కొన్ని స్కీమ్‌లు ఉన్నాయి. వాటికి కూడా నిధులు మంజూరు చేస్తే బాగుంటుందని గౌరవమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు:– అధ్యక్షా, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 30 లిఫ్టుల మరమ్మత్తులకు ఇరవై అయిదు కోట్ల ముప్పై లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలు కానీ, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఇంకా మరమ్మత్తులు చేయని లిఫ్టులు ఉంటే ప్రతిపాదన పంపండి. తప్పకుండా వాటికి కూడా నిధులు మంజూరు చేస్తాము.

మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్

ప్రశ్న నెం.93 (3283)

శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్:– గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లుగా శిక్షణ పొందిన వ్యక్తుల సంఖ్య ఎంత;

ఆ) మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల పదవి కోసం ఏదేని రిక్రూట్‌మెంటును చేపట్టడమయిందా;

ఇ) ప్రస్తుతం ఖాళీగా ఉన్న సదరు పదవుల సంఖ్య ఎంత;

ఈ) సదరు ఖాళీలను భర్తీ చేయడానికి చేపట్టిన చర్యలేమిటి?

ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా.సి.లక్ష్మారెడ్డి):– అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 767 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు (మహిళలు) శిక్షణను ఇవ్వడమయింది.

ఆ) ఎంపిహెచ్ఎ (మహిళలు) – మొత్తం 4246 పదవులలో 1169 పదవులు ఖాళీగా ఉన్నాయి.

ఎంపిహెచ్ఎ (పురుషులు) – మొత్తం 2394 పదవులలో 1250 పదవులు ఖాళీగా ఉన్నాయి.

ఇ) & ఈ) టిఎస్ వైద్య విధాన పరిషత్తులో 238 ఎంపిహెచ్ఎ (మహిళలు) పదవులను టిఎస్‌పిఎస్‌సి ద్వారా రిక్రూట్ చేయడమవుతున్నది. ఎంపిహెచ్ఎ (పురుషులు) రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి, 2002 డిఎస్‌సి రిక్రూట్‌మెంట్‌పై వివిధ బ్యాచ్‌ల రిట్ పిటీషన్ కేసులు గౌరవ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ వి.శ్రీనివాస్‌గౌడ్:– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానాలు, మంత్రి గారి కృషి వల్ల ప్రజల్లో గొప్ప ఆత్మవిశ్వాసం కలిగింది. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే అవసరమైతేనే ఆపరేషన్ చేస్తారు. జిల్లా హెడ్ క్వార్టర్‌లోనే కాదు మండల హెడ్ క్వార్టర్‌లో, పి.హెచ్.సి.లో కూడా డెలివరీల సంఖ్య గణనీయంగా పెరిగింది. గర్భిణి స్త్రీల విషయంలో గతంలో పూర్తిగా ఆపరేషన్లకే పరిమితమయ్యేవారు. ప్రస్తుతం ఆపరేషన్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. కేసీ.ఆర్ కిట్ లాంటి పథకం, ఇంకా అనేక గొప్పగొప్ప పథకాలను ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గర్భిణీ స్త్రీలను 102 వాహనాల ద్వారా ఇంటివరకు తీసుకెళ్లడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణలో మాదిరిగా చేయాలని ఆలోచిస్తున్నది. ఇంకా సమర్థవంతంగా వైద్య శాఖను అభివృద్ధి చేయాలంటే, డాక్టర్లతోపాటుగా ప్యారా మెడికల్ సిబ్బంది కూడా చాలా అవసరం. ఏదైనా జబ్బు ఉందా లేదా అని తెలుసుకోవడానికి టెస్టులు అవసరం. ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మాసిస్ట్‌లు, ఎక్స్‌రే, ఇ.సి.జి. టెక్నీషియన్లు, రకరకాల టెక్నీషియన్లు చాలా అవసరం. ఈ పోస్టులను ఎప్పటి లోపు భర్తీ చేస్తారని అడుగుతున్నాను.

ఏ.ఎన్.ఎమ్‌ల పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉన్నది. ఏ.ఎన్.ఎమ్.ల పోస్టులను ఎప్పటిలోపు భర్తీ చేస్తారని అడుగుతున్నాను. సెకండ్ ఏ.ఎన్.ఎమ్‌లు చాలా రోజుల నుంచి పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు కూడా వారికీ జీతాలు పెంచుతామని మాట ఇవ్వడం జరిగింది. త్వరగా ఈ సెకండ్ ఏ.ఎన్.ఎమ్.ల జీతాలు పెంచినట్లయితే వాళ్లు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది. కొత్తగా ఆసుపత్రులు ఏర్పడ్డాయి. అక్కడ కూడా డాక్టర్ పోస్టులు క్రియేట్ అవుతున్నాయి కానీ ఆఫీసుకు సంబంధించిన క్లర్క్, ఎన్.జి.వో నుంచి ప్రమోషన్ అయ్యే సూపరింటెండెంట్ పోస్టులు క్రియేట్ కావడం లేదు. అక్కడ ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ కూడా చాలా ముఖ్యం. కనుక ఆసుపత్రుల అడ్మినిస్ట్రేషన్, పారామెడికల్ స్టాఫ్, డాక్టర్లు సమానంగా ఉన్నప్పుడే ఆసుపత్రులు అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. అందుకే సూపరింటెండెంట్ పోస్టు కూడా క్రియేట్ చేయాలని అడుగుతున్నాను. మహబూబ్‌నగర్ ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ నుంచి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు పోయింది. చాలా రోజుల నుంచి అక్కడ పారామెడికల్ సిబ్బంది, ఆఫీసు స్టాఫ్ పనిచేస్తున్నారు. కొంత మంది డాక్టర్లను చేసిన మాదిరిగా మమ్మల్ని కూడా ఇక్కడనే అబ్జార్బ్ చేస్తే మేము ఎన్నో సంవత్సరాల నుంచి 24గంటలు పనిచేసుకుంటూ ఆసుపత్రి చుట్టు ప్రక్కలే ఇండ్లు కిరాయిలు తీసుకొని ఉన్నాము. మమ్మల్ని దూరం వేస్తే మేము ఎట్లా పనిచేస్తామని వారు అడగడం జరిగింది. దయచేసి పారామెడికల్ సిబ్బందిని, ఆఫీసు స్టాఫ్‌ను మహబూబ్‌నగర్ హెడ్‌క్వార్టర్ ఆసుపత్రిలో అబ్జార్బ్ చేయాలని కోరుతున్నాను. హన్‌వాడా పి.హెచ్.సి అప్‌గ్రేడ్ చేయమని మంత్రిగారిని కోరాము. అక్కడ తండాలు ఎక్కువగా ఉండడం ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరిగిపోతున్నది. కాబట్టి దాన్ని కూడా అప్‌గ్రేడ్ చేయమని కోరుతున్నాను.

మహబూబ్‌నగర్ మండలంలోని కోడూర్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్ కావాలని అడగడం జరిగింది. అక్కడ చిన్న సబ్ సెంటర్ ఉన్నది. దాన్ని ఇంక్రీజ్ చేసి కోడూరులో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లయితే చుట్టుప్రక్కల ఉన్న ప్రాంతాల వారికి కూడా ఉపయోగపడుతుంది. మహబూబ్‌నగర్ ఆసుపత్రిని వైద్య విధానపరిషత్ నుంచి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్‌కు ఇచ్చిన తర్వాత అక్కడ డాక్టర్ల కొరత ఉన్నది. మహబూబ్‌నగర్ హెడ్‌క్వార్టర్‌లోని దూద్ దవాఖానకు మంత్రిగారు వచ్చినప్పుడు మల్లీశ్వరీ కౌన్సిలర్ గారు, వేదగారు కొన్ని రెప్రజెంటేషన్లను వారికి ఇవ్వడం జరిగింది. దూద్ దవాఖాన బిల్డింగు పడిపోయే దశలో ఉన్నది. చాలా మంది గర్భిణీ స్త్రీలు చెక్‌అప్‌ల కోసం, టెస్టుల కోసం అక్కడకు రావడం జరుగుతున్నది. గతంలో ఇచ్చిన మాట ప్రకారం దూద్ దవాఖానాను ఎప్పటిలోపు అభివృద్ధిచేస్తారని మీ ద్వారా అడుగుతున్నాను.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر صحت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ میرے حلقہ کاروان میں ایک مشہور یونانی ہاسپٹل ہے۔ سابقہ میں وہاں پر ایک چھوٹا یونٹ تھا۔ دو سال پہلے میڈیا دواخانہ پر میڈیا والوں نے اس کو take up کیا تھا، مگر وہاں پر آج تک بھی ڈاکٹرس دستیاب ہیں اور نہ ہی دوائیں دستیاب ہیں۔ اس دواخانہ میں کاروان کی عوام ہی نہیں بلکہ دوسرے علاقوں سے بھی غریب لوگ آ کر اپنا علاج کرواتے ہیں۔ وہاں پر lab کی بھی ضرورت ہے۔ اس کی اتنی بڑی عمارت ہے، لیکن اس کا maintenance بالکل خراب پڑا ہوا ہے۔

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ వైద్య శాఖామాత్యులను అడుగుతున్నాను. ఖైరతాబాద్‌లో నాలుగు సంవత్సరాల క్రితమే బ్రహ్మాండమైన అన్ని రకాల వసతులతో నిర్మాణమైన ఆసుపత్రి ఉన్నది. కార్డియో, ఆర్థో, గైనిక్ వంటి అన్ని సౌకర్యాలతో ఆసుపత్రి నిర్మాణం జరిగింది. అందులో డాక్టర్లను నియమించి, ఆ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను. ఆ విధంగాఎప్పటినుంచి చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను. మంత్రిగారు వచ్చి ఉద్యోగులకు కావాల్సిన టెస్టుల గురించి అక్కడ ఆసుపత్రిని ప్రారంభించడం జరిగింది కానీ దీని గురించి పట్టించుకోవడం లేదు. వెంటనే ఈ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకివచ్చేటట్లు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ):- అధ్యక్షా, ఇది దేవరకొండ నియోజకవర్గంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి వంద పడకల ఆసుపత్రికి సంబంధించిన జి.ఓ.గత ప్రభుత్వంలో వచ్చింది. భవన నిర్మాణం చేశారు కానీ, డాక్టర్లును ఇంత వరకు నియమించలేదు. బిల్డింగు కూడా పూర్తి అయి మూడు నాలుగు సంవత్సరాలు అయింది. పూరైన భవనం కూడా కూలిపోయే స్థితికి వచ్చింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి సిబ్బందిని నియమించాలని కోరుతున్నాను.

11.10 ఉ. **శ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్నపేట):-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేసింది. మా ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారి సారథ్యంలో కేసీఆర్ కిట్ ద్వారా 180 డెలివరీలను చేయడం జరిగింది. జిల్లాల విభజనలో వర్ధన్నపేట ఐనవోలులో ఉన్న ప్రైమరి హెల్త్ సెంటర్ ఐనవోలు మండలంగా ఏర్పడ్డం వల్ల అర్బన్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు వర్ధన్నపేట మండలంలో ప్రైమరి హెల్త్ సెంటర్ లేనందున, ఒక ప్రైమరి హెల్త్ సెంటర్‌ను మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి):- అధ్యక్షా, మా నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు ఈ మధ్యనే ఒక జీఓను జారీ చేసినందుకు ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రి గారికి మా నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను. 1962వ సంవత్సరంలో కట్టిన భవనం కాబట్టి మొత్తం కూలిపోతున్నది. త్వరలో టెండర్లను పిలిచినట్లైతే కొత్త భవన నిర్మాణాన్ని చేపడతామని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, డోర్నకల్ నియోజకవర్గంలో రెండు మండలాలను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. నర్సింహులపేట హెడ్‌క్వార్టర్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను మంజూరు చేసి, అవసరమయ్యే డాక్టర్లను, మిగతా సిబ్బందిని రిక్రూట్ చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. లక్ష్మారెడ్డి (ఆరోగ్య శాఖ మంత్రి):- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడిన విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారి ఆలోచన ప్రకారం గవర్నమెంట్ సెక్టార్‌లోని హాస్పిటల్ సెంటర్లను బలోపేతం చేయడం జరిగింది. దానితోపాటు సిబ్బందిని రిక్రూట్‌మెంట్ చేసి, మెరుగైన సేవలు అందించాల్సిన అవసరాన్ని గుర్తించి దాదాపు మంజూరు చేసిన పదివేల పోస్టులు వివిధ దశల్లో రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో ఉన్నాయి. త్వరలోనే వాటన్నింటిని భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను.

అలాగే, సెకండ్ ఏఎన్ఎమ్ వేతనాల గురించి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు అడగడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి వారికి జీతాలు పెంచుతామని సభలోనే చెప్పడం జరిగింది. తప్పకుండా వారికి త్వరలోనే వేతనాలను పెంచే విషయమై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలుపుతున్నాను.

అలాగే, మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజ్‌లో వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ పూర్తైన తరువాత అక్కడున్న సిబ్బందికి కొన్ని సమస్యలు ఉన్న మాట వాస్తవం. గతంలో నిజామాబాద్‌లో కూడా ఈ సమస్య రావడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాలలో ఇంత వరకు హాస్పిటల్‌లో పనిచేస్తున్న టివివిపి సిబ్బందిని అబ్జార్బ్ చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని, ప్రస్తుతం డెప్యుటేషన్ మీద వారిని అక్కడే పనిచేయడానికి వీలు కల్పిస్తున్నామని తెలియజేస్తున్నాను.

అలాగే, హన్వాడలో ప్రైమరి హెల్త్ సెంటర్ అప్‌గ్రేడేషన్‌ను తప్పకుండా పరిశీలిస్తాము. కోడూరులో కొత్త ప్రైమరి హెల్త్ సెంటర్ పరిశీలనలో ఉన్నది. పట్టణంలోని దూద్ దవాఖాన అనే హాస్పిటల్‌కు పాత భవనం ఉన్నది దానికి కొత్త భవనం కావాలని అడిగారు. త్వరలోనే దానిని మంజూరు చేయడం జరుగుతోంది. సభ్యులు కౌసర్ మెయినుద్దీన్‌గారు మిగతా సభ్యులందరు అడిగిన దానికి సంబంధించిన సిబ్బంది నియామకాలు ప్రాసెస్‌లో ఉన్నాయి. కాబట్టి, త్వరలోనే అన్ని ఆసుపత్రులను ప్రారంభిస్తామని తమరి ద్వారా తెలియజేయడం జరుగుతోంది.

సభ్యులు రామచంద్రారెడ్డి గారు అడిగినట్లు ఖైరతాబాద్ ఆసుపత్రిలో సిబ్బంది నియామకం ప్రాసెస్‌లో ఉన్నది. త్వరలో ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. సభ్యులు రవీందర్ కుమార్ గారు అడిగిన విధంగా దేవరకొండలోని 100 బెడ్ హాస్పిటల్ భవనం సిద్ధంగా ఉన్నది. స్టాఫ్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో ఉన్నది, త్వరలో పూర్తవుతుందని తెలుపుతున్నాను. అలాగే సభ్యులు ఆరూరి రమేష్‌గారు వర్ధనపేటలో న్యూ ప్రైమరి సెంటర్ అడగడం జరిగింది. అది త్వరలోనే ప్రపోజల్ తెప్పించి మంజూరు చేస్తాము. సభ్యులు చిన్నయ్య గారు కోరిన విధంగా హాస్పటల్‌కు టెండర్ పిలిచి త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని తెలుపుతున్నాను. అలాగే సభ్యులు రెడ్యానాయక్ గారితోబాటు చాలా మంది గౌరవ సభ్యులు తమ నియోజకవర్గాల్లో కొత్త ప్రైమరి హెల్త్ సెంటర్, ఉన్న హాస్పిటల్‌ను అప్‌గ్రేడేషన్ చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే గౌరవసభ్యులందరూ ఇచ్చిన అప్లికేషన్స్‌ను తెప్పించుకుని తప్పకుండా వాటిని మంజూరు చేస్తామని తెలియజేస్తున్నాను.

వివిధ గృహ నిర్మాణ పథకాల క్రింద నిర్మాణపు పనులు

ప్రశ్న నెం.94(3144)

సర్వశ్రీ జి. కిషన్ రెడ్డి, డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), చింతల రామచంద్రారెడ్డి, ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్):- గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాజీవ్‌స్వగృహ, రాజీవ్ గృహకల్ప, వాంబే, ఇందిరమ్మ, ఇతర పథకాల క్రింద చేపట్టిన గృహాల నిర్మాణపు పనులను అసంపూర్తిగా నిలిపివేసిన విషయం వాస్తవమేనా అయితే అట్టి జిల్లా వారి వివరాలు ఏమిటి;

ఆ) సదరు పథకాలు క్రింద వేలాది గృహాల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించకుండా పెండింగులో ఉంచిన విషయం వాస్తవమేనా;

ఇ) డబుల్ బెడ్‌రూం గృహాల నిర్మాణం స్థితి ప్రస్తుతం ఏ దశలో ఉన్నది;

ఈ) ఇప్పటి వరకు లబ్ధిదారులకు కేటాయించిన గృహాలు ఏ ఏ ప్రదేశాలల్లో ఉన్నాయి. కేటాయించిన అట్టి గృహాల సంఖ్య ఎంత;

ఉ) డబుల్ బెడ్ రూం గృహాలను ఎప్పటిలోగా నిర్మించి రాష్ట్రంలోని పేద ప్రజలందరికి ఇవ్వడమవుతుంది?

గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు (శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి):

ఎ) పూర్తి చేయడానికి పెండింగులో వున్న గృహాలు

రాజీవ్ స్వగృహ	-	8,817
రాజీవ్ గృహకల్ప (గృహ నిర్మాణ బోర్డు)	-	ఏమీలేదు
రాజీవ్ గృహకల్ప (గృహ నిర్మాణ సంస్థ)	-	3,432
వాంబే (గృహ నిర్మాణ బోర్డు)	-	1,640
ఐహెచ్ఎస్‌డిపి	-	1,793
ఇందిరమ్మ గృహాలు	-	2,09,012
మొత్తం	-	2,29,110

పథకంవారీ, జిల్లావారీ నివేదికను అనుబంధం-Iలో చూపడమయింది.

బి) కేటాయించవలసిన పథకం వారి గృహాలు

రాజీవ్ స్వగృహ (గృహ నిర్మాణ బోర్డు)	-	1,282
వాంబే (గృహ నిర్మాణ బోర్డు)	-	2,203
రాజీవ్ గృహకల్ప (టిఎస్‌హెచ్‌బి)	-	911
జెఎన్ఎన్‌యుఆర్ఎం/బిఎస్‌యుపి (గృహనిర్మాణ బోర్డు)	-	9795
ఆర్ఎవై (గృహ నిర్మాణ బోర్డు)	-	256
మొత్తం	-	14,447

పథకం వారీ, జిల్లావారీ నివేదికను అనుబంధం-II లో చూపడమయింది.

సి) 2 బిహెచ్‌కె గృహ నిర్మాణ కార్యక్రమం

మంజూరైన గృహాలు	-	2,72,763
పరిపాలక మంజూరుకు సంబంధించి	-	2,42,341
ఆహ్వానించిన టెండర్లు	-	2,19,699
ఖరారైన టెండర్లు	-	1,78,503
ప్రారంభించిన గృహాలు	-	1,50,542
పూర్తి చేసిన గృహాలు	-	9,522

జిల్లావారీ నివేదికను అనుబంధం-III లో చూపడమయింది.

డి) పథకం వారీ కేటాయింపు

		పూర్తి చేసినవి & కేటాయించినవి
రాజీవ్ స్వగృహ (టిఎస్‌హెచ్‌బి)	-	1,391
రాజీవ్ గృహ కల్ప (టిఎస్‌హెచ్‌బి)	-	26,738
రాజీవ్ గృహ కల్ప (గృహ నిర్మాణ బోర్డు)	-	8,344
వాంబే (జిహెచ్ఎంసి/గృహ నిర్మాణ బోర్డు)	-	25,787

ఐహెచ్ఎస్‌డిపి (గృహ నిర్మాణ)	-	9,495
జెఎన్ఎన్‌యుఆర్ఎం (గృహనిర్మాణ)	-	25,131
ఇందిరమ్మ (గృహ నిర్మాణ సంస్థ)	-	20,38,715
2 బిహెచ్‌కె గృహాల (గృహ నిర్మాణ సంస్థ)	-	9522/1, 979
మొత్తం	-	21,38,180

అనుబంధం-IV, అనుబంధం-ఎ ప్రకారం పథకం వారి వివరాలు.

ఇ) భవిష్యత్తులో దశలవారీగా అర్హులైన లబ్ధిదారులందరికి వర్తింపు చేయాలని ప్రతిపాదించడమయింది.

అనుబంధం-I

పథకాల వారిగా మరియు జిల్లాల వారిగా పూర్తి కావలసిన గృహముల వివరములు

క్రసం.	జిల్లా పేరు	రాజీవ్ స్వగృహ	రాజీవ్ గృహకల్ప		వాంబే/ GHMC	IHSDP	JNNURM	ఆర్మీస్ హౌసింగ్	ఇందిరమ్మ హౌసింగ్	మొత్తం
			హౌసింగ్ బోర్డు	హౌసింగ్ కార్పొరేషన్						
1	ఆదిలాబాద్								8727	8727
2	నిర్మల్								8218	8218
3	కుమురంభీం ఆసిఫాబాద్								12181	12181
4	మంచిర్యాల								13474	1347/
5	నిజామాబాదు					114			7171	7285
6	కామారెడ్డి	308		320					6656	7284
7	కరీంనగర్					50			7098	7148
8	రాజన్న సిరిసిల్ల					106			3357	3463
9	పెద్దపల్లి	18							6914	6932
10	జగిత్యాల								4354	4354
11	మెదక్								4460	4460
12	సిద్దిపేట								5224	5224
13	సంగారెడ్డి			192		192			4989	5373
14	రంగారెడ్డి								5272	5272
15	మేడ్చల్	7143							743	7886
16	వికారాబాద్	100							7671	7771
17	మహబూబ్ నగర్	304							7793	8097
18	జోగులాంబ గద్వాల్			24					3435	3450
19	వనపర్తి								3071	3071
20	నాగర్ కర్నూల్								2671	26/1
21	నల్గొండ	368				99		2160	16404	19031
22	యాదాద్రి భువనగిరి								4046	4046
23	సూర్యాపేట					501			10010	10511
24	వరంగల్ (అర్బన్)								6009	6009
25	వరంగల్ (రూరల్)			736					5158	5894
26	జనగాం								3814	3814
27	మహబూబాబాద్								6179	6179
28	జయశంకర్								13072	13072
29	ఖమ్మం	576				268			6724	7568
30	భద్రాద్రి					463			14116	14579
31	GHMC				1640		4416		0	6056
	మొత్తము	8817	0	1272	1640	1793	4416	2160	209012	229110

అనుబంధం-II

పథకాల వారిగా మరియు జిల్లా వారిగా పూర్తి కాబడి కేటాయించుటకు సిద్ధముగా ఉన్న గృహములు

క్రసం.	జిల్లా పేరు	రాజీవ్ స్వగృహ	రాజీవ్ గృహకల్ప		వాంబే/ GHMC	IHSDP	JNNURM	RAY	ఇందిరమ్మ హౌసింగ్	మొత్తం
			హౌసింగ్ బోర్డు	హౌసింగ్ కార్పొరేషన్						
1	ఆదిలాబాద్	0	0	0	0	0	0	0	0	0
2	నిర్మల్									0
3	కుమురంభీం ఆసిఫాబాద్									0
4	మంచిర్యాల									0
5	నిజామాబాదు		236							236
6	కామారెడ్డి	5								5
7	కరీంనగర్									0
8	రాజన్న సిరిసిల్ల									0
9	పెద్దపల్లి									0
10	జగిత్యాల									0
11	మెదక్									0
12	సిద్దిపేట									0
13	సంగారెడ్డి									0
14	రంగారెడ్డి		173							173
15	మేడ్చల్	1277	487							1764
16	వికారాబాద్									0
17	మహబూబ్ నగర్									0
18	జోగులాంబ/ గద్వాల్									0
19	వనపర్తి									0
20	నాగర్ కర్నూల్									0
21	నల్గొండ									0
22	యాదాద్రి భువనగిరి									0
23	సూర్యాపేట									0
24	వరంగల్ (అర్బన్)		15							15
25	వరంగల్ (రూరల్)									0
26	జనగాం									0
27	మహబూబాబాద్									0
28	జయశంకర్									0
29	ఖమ్మం									0
30	భద్రాద్రి									0
31	GHMC				2203		9795	256		12254
	మొత్తము	1282	911	0	2203	0	9795	256	0	14447

అనుబంధం-III

జిల్లాల వారీగా 2 BHK గృహముల పురోగతి

క్ర.సం.	జిల్లా పేరు	గృహములు						మొత్తం విడుదలైన రూపాయలు (కోట్లలో)
		ప్రభుత్వ కేటాయింపు	జిల్లా కలెక్టర్ వారి పరిపాలన ఉత్తర్వులు	టెండర్లు పిలిచినవి	టెండర్లు పూర్తయినవి	ప్రారంభించబడినవి	పూర్తయినవి	
1	జోగులాంబ గద్వాల్	2800	600	600	60	45	0	0.00
2	మహబూబ్ నగర్	9787	9187	9011	3749	3448	1143	54.30
3	నాగర్ కర్నూల్	4686	7651	1127	667	357	0	5.00
4	వనపర్తి	2327	2074	2074	780	695	0	5.00
5	మెదక్	4899	4589	4589	1854	1704	0	5.00
6	సంగారెడ్డి	5590	5590	5590	3390	858	0	9.00
7	సిద్దిపేట	13099	12086	11782	10894	10575	3353	249.70
8	కామారెడ్డి	7022	7006	7006	4631	2602	53	26.25
9	నిజామాబాదు	11264	7669	7619	5081	1358	100	27.00
10	ఆదిలాబాద్	4110	4048	1852	1272	778	114	16.17
11	కుమురంభీం ఆసిఫాబాద్	2550	980	750	142	88	0	0.50
12	మంచిర్యాల్	4730	4730	1310	1149	393	0	11.00
13	నిర్మల్	3360	2646	1780	664	166	45	10.00
14	జగిత్యాల	8730	6958	6428	6428	6083	175	13.00
15	కరీంనగర్	6694	6454	6191	4472	1289	229	25.38
16	పెద్దపల్లి	3282	2282	1512	580	535	0	3.00
17	రాజన్న సిరిసిల్ల	6957	6616	2270	2075	1750	566	35.00
18	జయశంకర్	6021	5451	5160	3763	2585	471	51.75
19	జనగాం	3775	2662	1555	1470	1381	0	22.00
20	మహబూబాబాద్	4323	2548	1439	1006	695	150	18.50
21	వరంగల్ (అర్బన్)	5245	3844	1521	1061	655	47	8.00
22	వరంగల్ (రూరల్)	5789	4885	4069	2964	1796	184	34.00
23	భద్రాద్రి	6368	5818	5447	4847	3654	1079	72.94
24	ఖమ్మం	8630	7780	6973	6226	4239	723	110.73
25	నల్గొండ	8155	7165	7026	2846	1820	147	19.00
26	సూర్యాపేట	5614	4148	4148	3593	3593	321	43.59
27	యాదాద్రి భువనగిరి	3506	2723	2723	1030	854	0	5.00
28	వికారాబాద్	5740	2100	1940	374	130	0	5.00
29	రంగారెడ్డి	5360	4701	3857	735	305	50	1.00
30	మేడ్చల్	2350	2350	2350	700	560	0	16.00
	ఉప మొత్తము	172763	142341	119699	78503	55011	8950	902.81
31	GHMC	100000	100000	100000	100000	95531	572	375.00
	మొత్తము	272763	242341	219699	178503	150542	9522	1277.81

అనుబంధం-IV

పథకాల వారీగా మరియు జిల్లాల వారీగా పూర్తి కాబడి కేటాయించని గృహములు

క్ర.సం.	జిల్లా పేరు	రాజీవ్ స్వగృహ	రాజీవ్ గృహకల్ప		వాంబే/ హౌసింగ్ కార్పొరేషన్ /GHMC	IHSDP/ Urban(హౌసింగ్ కార్పొరేషన్)	JNNURM/ BSUP(GHMC)	RAY (GHMC)	ఇందిరమ్మ హౌసింగ్	2BHK గృహాలు/హౌసింగ్ కార్పొరేషన్		మొత్తం
			హౌసింగ్ బోర్డు	హౌసింగ్ కార్పొరేషన్								
		పూర్తయినవి /కేటాయించనివి	పూర్తయినవి /కేటాయించనివి	పూర్తయినవి /కేటాయించనివి	పూర్తయినవి /కేటాయించనివి	పూర్తయినవి /కేటాయించనివి	పూర్తయినవి /కేటాయించనివి	పూర్తయినవి /కేటాయించనివి	పూర్తయినవి /కేటాయించనివి	పూర్తయినవి	కేటాయించనివి	
1	ఆదిలాబాద్	0	0	0	1521	0	0	0	0	114	0	1521
2	నిర్మల్									45		0
3	కుమురంభీం ఆసిఫాబాద్											0
4	మంచిర్యాల్											0
5	నిజామాబాదు		756	992	1217	906				100		3671
6	కామారెడ్డి			224						53	40	264
7	కరీంనగర్			1752	677	2254				229		4683
8	రాజన్న సిరిసిల్ల					1005				566		1005
9	పెద్దపల్లి	32										32
10	జగిత్యాల									175		0
11	మెదక్				709							709
12	సిద్దిపేట									3353	677	677
13	సంగారెడ్డి					240						240
14	రంగారెడ్డి	1140	25101		5534					50		31775
15	మేడ్చల్	682										682
16	వికారాబాద్	16		2320								2336
17	మహబూబ్ నగర్	121	384	408	143	525				1143	313	1894
18	జోగులాంబ గద్వాల్			96		513						609
19	వనపర్తి			120		384					0	504
20	నాగర్ కర్నూల్											0
21	నల్గొండ			192	1100	1288				147		2580
22	యాదాద్రి భువనగిరి											0
23	సూర్యాపేట			144		1055				321	193	1392
24	వరంగల్ (అర్బన్)		497		1371					184		1865
25	వరంగల్ (రూరల్)			1184						47		1184
26	జనగాం											0
27	మహబూబాబాద్									150		0
28	జయశంకర్									471	67	67
29	ఖమ్మం			792	1050	850				723		2692
30	భద్రాద్రి			120		475				1079	293	888
31	హైదరాబాదు				9700							9700
	GHMC				2765		25131			572	396	28292
	మొత్తము	1991	26738	8344	25787	9495	25131	0	0	9522	1979	2138180

అనుబంధం-IV ఎ
పాత జిల్లాల వారిగా ఇందిరమ్మ గృహములు పూర్తి చెయబడి కేటాయించబడినవి

క్ర.సం.	జిల్లా పేరు	పూర్తయినవి మరియు కేటాయించబడినవి
1	ఆదిలాబాద్	233388
2	కరీంనగర్	193821
3	ఖమ్మం	245488
4	మహబూబ్‌నగర్	320771
5	మెదక్	205147
6	నల్గొండ	242604
7	నిజామాబాదు	139325
8	రంగారెడ్డి	161130
9	వరంగల్	291041
	మొత్తము	2038715

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం. ప్రభుత్వం పెద్దఎత్తున డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మిస్తుందని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఇప్పటి వరకు 9,522 ఇండ్లు మాత్రమే పూర్తి కావడం జరిగింది. ఇంకా ఎన్నికలకు సంవత్సరం మాత్రమే సమయమున్నది. ఈ సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణాలు ఏ విధంగా చేయబోతున్నామనే విషయంలో ప్రభుత్వం దగ్గర సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక ఉన్నట్లు కనిపించడం లేదు. ఇప్పటివరకు మంజూరు అయిన గృహాలు, ప్రారంభించిన గృహాలను చూసినట్లైతే, చాలా అరకొరగా ఉన్నాయి. బస్తీలో తిరుగుతుంటే పేద, మధ్య తరగతి ప్రజలు మాకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎప్పుడు వస్తున్నాయని ప్రశ్నిస్తున్న నేపథ్యంలో వాటి నిర్మాణాలను చూసినట్లైతే, నత్తలు కూడా సిగ్గుపడే విధంగా నత్తనడకన ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కూడా చాలా అవకతవకలు జరిగాయి. శాసనసభలో చర్చించి ముఖ్యమంత్రిగారు ఇందిరమ్మ ఇండ్ల మీద సి.బి.సి.ఐ.డి.కి దర్యాప్తునకు ఆదేశించడం జరిగింది. సి.బి.సి.ఐ.డి. రిపోర్ట్‌ను శాసనసభలో ప్రవేశపెడతారా చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, హైదరాబాద్ నగరంలో జి.హెచ్.ఎం.సి. ఎన్నికలకు ముందు చాలాచోట్ల ఆదరా బాదరగా ఇండ్ల నిర్మాణం కోసం పునాదులు వేయడం జరిగింది. మా నియోజకవర్గంలో వేసిన పునాది రాయి వెక్కిరిస్తున్నది. ఇండ్ల నిర్మాణం గానీ, కనీసం రూంకు సంబంధించిన పునాది గానీ జరగనటువంటి పరిస్థితుల్లో ప్రజలు తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. ప్రభుత్వ పరంగా ఎప్పటి లోపు అనుకున్న ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేస్తారు?

11.20 ఉ. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తైనా కూడా ఇండ్లను కేటాయించకపోవడం చాలా విచారకరం. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్మించిన 38 ఫ్లాట్లను అక్కడున్న వ్యక్తులు అద్దెకు ఇస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను కేటాయించకపోవడం వల్ల మధ్య దళారులు కిరాయి వసూలు చేస్తున్న పరిస్థితి అక్కడ ఉన్నది. ఇండ్ల నిర్మాణం పూర్తైన తర్వాత లబ్ధిదారులను గుర్తించి ఎందుకు కేటాయింపులు చేయడం లేదు. నా నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే పూర్తైన VAMBAY ఇండ్లను పెండింగ్‌లో పెట్టకుండా పేద వారిని గుర్తించి ఇవ్వాలని కలెక్టర్ గారికి లేఖ రాశాను. కొంత మంది తలుపులు, స్విచ్ బోర్డులు ఎత్తుకు పోతున్న పరిస్థితి అక్కడ ఉన్నది. కాబట్టి ప్రభుత్వం నిర్మించిన VAMBAY, గృహకల్ప, అదే విధంగా ఉద్యోగుల కోసం కట్టిన ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు మన రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని ఇండ్లను మంజూరు చేసిందనే విషయాన్ని తెలియజేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కె.లక్ష్మణ్:– అధ్యక్షా, పేదవాడి సొంతింటి కల సాకారం అనేది ఒక సుదూర కలగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వాలు నిర్మించిన ఇండ్లను సైతం కేటాయించలేని పరిస్థితి, అలాగే కొన్ని ఇండ్లను అర్థాంతరంగా నిలిపివేశారు. నిజాయితీగా లెక్కలు ఇచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. డబుల్ బెడ్‌రూం పథకం flag ship ప్రోగ్రాం అని ఇంతకు ముందు సభ్యులు తెలియజేశారు. 2,72,763 ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుంటే ఇప్పటివరకు పూర్తైనవి 9552, అయితే కేటాయించింది మాత్రం 1979. దీన్ని బట్టి చూస్తే లక్ష్యానికి ఎంతో దూరంలో ఉన్నాయో తెలుస్తుంది. హైదరాబాద్ నగరంలో లక్ష ఇండ్లను టార్గెట్‌గా పెట్టుకున్నారు. అందులో 572 మాత్రమే పూర్తి చేశారు. అలాట్‌మెంట్ ఎంతవరకు చేశారనేది చెప్పలేదు. నిర్మాణం పూర్తై కేటాయించడానికి సంవత్సరాల సమయం పడుతుందని ఇంతకు ముందు సభ్యులు చెప్పారు. Houses which are pending for completion are 2,29,110 కొద్దిపాటి డబ్బు వెచ్చిస్తే రెండు లక్షల ఇరవైతొమ్మిది వేల పేద కుటుంబాలకు ఇండ్లు సొంతం అయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నాము.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పూర్తైనా గత ప్రభుత్వ హయాంలో పూర్తైన దాదాపు 14,447 ఇండ్లను

ఇంతవరకు లబ్ధిదారులకు కేటాయించలేదంటే ఎక్కడ నిర్లక్ష్యం జరుగుతున్నది. నా నియోజకవర్గం ఉన్నికోటలో JNNURM వారు నిర్మించిన 50,60 ఇండ్లు ఇప్పటికీ కేటాయించకపోవడం వల్ల కొంత మంది ఆక్రమించుకొని కిరాయికి ఇచ్చుకునే ఉదాంతాలున్నాయి. కాబట్టి, వెంటనే కేటాయించకపోతే పేదవారికి న్యాయం జరగదు. మేడ్చల్ జిల్లా గాజుల రామారం,కౌకుర్, జవహర్ నగర్, పోచారం గ్రామాల్లో రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, VAMBAY, ఇందిరమ్మ వంటి పెండింగ్‌లో ఉన్న ఇండ్లను నేను స్వయంగా వెళ్లి పరిశీలిస్తే అక్కడ చెట్లు మొలిచాయి. మనుషులు ఉండే పరిస్థితి లేదు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో సిబిసిఐడి ఎంక్వైరీ అని ఇంతకు ముందు మీరు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల క్రిందనే దాదాపు రెండు లక్షల ఇండ్ల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పూర్తి చేసినట్లయితే రెండు లక్షల మంది పేదవారికి లబ్ధి కలుగుతుందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం అవినీతికి పాల్పడింది, దోపిడి చేశారని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వారిని కఠినంగా శిక్షించి చర్యలు తీసుకోవాలి కానీ పేద వాడు డబ్బులు తెచ్చి కట్టిన ఇండ్లకు బిల్లులు రావడం లేదు. కావున, వారి బిల్లులు క్లియర్ చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా డ్రైనేజీ, మంచి నీటి సమస్యల వల్ల అల్వాల్, పోచారం, కౌకుర్‌లో ఇండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఎప్పటిలోపు అలాట్ చేస్తారు, అర్థాంతరంగా నిలిపివేసిన వాటిని ఎప్పటిలోపల పూర్తి చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. హైదరాబాదులో సొంత ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎంత? దాదాపు రెండున్నర లక్షల ఇళ్లను, దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇస్తే న్యాయం జరుగుతుంది. నా నియోజక వర్గం అంజయ్యనగర్ స్లమ్‌లో మంత్రిగారు వచ్చి శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభమైనవి, ఎవరో కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చారు. వీటిని పరిష్కారం చేయకపోతే అనుకున్న లక్ష్యాన్ని ఈ సంవత్సరంలో పూర్తి చేసే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను. కాంట్రాక్టర్లు ధరలు పెరిగాయని ఆగిపోతున్నారు. సమన్వయ లోపం వల్ల ఇబ్బంది జరుగుతుంది. కాబట్టి ఎప్పటిలోపు నిర్మాణాలు పూర్తి చేస్తారు, ఎప్పటిలోపు కేటాయిస్తారో మంత్రి గారు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు, డా.కె.లక్ష్మణ్ గారు గృహనిర్మాణ శాఖ గురించి ఎన్నో విషయాలను ప్రస్తావించడం జరిగింది. రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, VAMBAY, IHSDP, ఇందిరమ్మ గృహ బోర్డుల్లో దాదాపు 2,29,110 ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి దాదాపు రూ.2,291,13,00,000 అవసరం ఉన్నది. రాజీవ్‌గృహకల్ప నిర్మాణ బోర్డు 1982 ఇండ్లను డిసెంబరు 2018 నాటికి పూర్తి చేయడం జరుగుతుంది. VAMBAY గృహ నిర్మాణ బోర్డు 2203 ఇండ్లను జూన్ 2018 నాటికి పూర్తి చేయడం జరుగుతుంది. రాజీవ్ గృహకల్ప 911ఇండ్లను జూన్, 2018 వరకు పూర్తి చేయడం జరుగుతుంది. JNNURM కూడా 90,795 ఇండ్లను సెప్టెంబర్ 2018 వరకు పూర్తి చేయడం జరుగుతుంది. గృహ నిర్మాణ RAY 256 ఇండ్లను అత్యవసర పునరావాసం కొరకు కేటాయించడం జరిగింది. ఈ పనుల పూర్తైన తరువాత లబ్ధిదారుల వాటా చెల్లింపుల తరువాత కేటాయించడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్‌ల ఇండ్లు భారతదేశంలో గతంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆత్మగౌరవంతో పేద కుటుంబ సభ్యులు జీవించాలనే విధంగా డబుల్ బెడ్ రూం పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఐడిహెచ్ కాలనీలో జరుగుతున్న నిర్మాణాలను చాలా మంది, వివిధ రాజకీయ నాయకులు, మంత్రులు, గవర్నర్‌గారు అందరూ చూసి పొగడడం జరిగింది. రెండు బెడ్‌రూమ్‌లు, ఒక వంట గది, ఒక హాలు 500 చదరపు అడుగులు తగ్గకుండా గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. హైదరాబాదు పట్టణంలో లక్ష ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. సమగ్ర కుటుంబ సర్వేలో ఇచ్చిన నివేదిక ప్రకారం అంచెలంచెలుగా నిర్మాణం జరుగుతుంది. అయిదు సంవత్సరాల్లో అవసరం ఉన్న వారందరికి ఒకేసారి ఇండ్లు ఇస్తామని ఎక్కడా చెప్పలేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

సిటీలో ఒక లక్ష ఇండ్లు, గ్రామీణ ప్రాంతంలో లక్ష అరవై రెండువేల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ పనులు, పంచాయతీరాజ్ పనులు ఎక్కువ ఉండడం వల్ల కాంట్రాక్టర్లు హౌసింగ్ పథకంలో లాభం తక్కువ ఉందనీ రాకపోవడం వల్ల ఆ మధ్య కాలంలో పనులలో కొంత జాప్యం జరిగిందని తెలియజేస్తున్నాను.

11.30 ఉ. మేము ఎన్నో సార్లు అక్కడ వాడే ఇసుకను ఫ్రీగా ఇవ్వడానికి, సిమెంట్ బస్తాకు 230 రూపాయలు ఇచ్చే విధంగా, స్టీలు కూడా టన్నుకు 50,000 రూపాయల ఉన్నప్పుడు దాన్ని కూడా తగ్గించడానికి మీటింగ్ ఏర్పాటు చేసి టన్నుకు 10,000 రూపాయలు తగ్గించే కార్యక్రమం కూడా జరిగింది. డబుల్‌బెడ్‌రూం ఇళ్లనిర్మాణం స్పీడ్‌గా జరుగుతుంది. ఖచ్చితంగా 2018-19 మార్చి వరకు హైదరాబాద్ సిటీలో లక్ష గ్రామీణ ప్రాంతాల్లో లక్ష మొత్తం రెండు లక్షల ఇళ్లు తప్పకుండా పూర్తవుతాయి, బి.జె.పి. సభ్యులు బెంగపడవద్దు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మా గౌరవ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు, గౌరవ మంత్రులు, ప్రతి ఒక్కరూ కూడా గృహ నిర్మాణంలో చిత్తశుద్ధితో ఉండాలి. ప్రతి జాగాలో నిర్మాణం

జరుగుతుంది. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఖచ్చితంగా 2,72,000 ఇళ్లు మంజూరు పూర్తి చేయడం జరుగుతుంది. హైదరాబాదులో ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న విషయమై మినిస్టర్ కె.టి.రామారావు గారు, మేము కలిసి ఇప్పటి వరకు మూడు సార్లు సమావేశం పెట్టుకున్నాం. దానికి కెబినెట్‌లో మూడు వేల నలభై ఎనిమిది కోట్ల రూపాయలు మంజూరు చేసి, వివిధ దశల్లో ఉన్న 10,000 ఇళ్లను పూర్తి చేయడానికి అధికారులకు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నేను ఇప్పుడిచ్చిన తారీఖు వరకు ఇళ్లన్నీ పూర్తి చేయిస్తానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే నిర్మాణం పూర్తైన ఇళ్లను ఎవరికి కేటాయించలేదని గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు అడిగారు. ఇళ్ల కేటాయింపు విషయంలో జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చాము. త్వరలోనే పూర్తవుతుంది. ఇళ్లు కేటాయించిన వారు కాంట్రిబ్యూషన్ 30 శాతం కట్టవలసి ఉంది. కంట్రిబ్యూషన్ కట్టక చాలా మంది లబ్దిదారులు గృహాలు స్వాధీనం చేసుకోవటం లేదు. వారు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారు కనుక ఆ 30 శాతం కూడా ప్రభుత్వమే సమకూర్చి వారికి ఇళ్లు ఇచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు, నేను కూడా ఆలోచనలో ఉన్నాము. తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

ఇందిరమ్మ గృహాల కొరకు సి.బి.సి.ఐ.డి నివేదిక ప్రభుత్వానికి రాలేదు. దాంట్లో అవకతవకలు జరిగిన విషయం అందరికి తెలుసు. ఆ విషయం పత్రికల్లో కూడా వచ్చింది. ఎంతో మంది ఆరెస్టు కూడా అయ్యారు. కాబట్టి కలెక్టర్‌లతో నివేదిక తెప్పించుకొని, శాంక్షన్ అయిన వాటికి మంజురూ ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ల దగ్గర డబ్బులు ఉంచాము. జిల్లా కలెక్టర్లు ప్రతి మండలానికి ఒక ఏ.ఇ, ఎమ్మార్వో ద్వారా ఇళ్లను కూడా ఎంక్వైరీ చేయించి ఇందిరమ్మ ఇళ్లకు ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. డబుల్ బెడ్‌రూంలకు బిల్లు వచ్చిన వెంటనే రెండు, మూడు రోజులు కూడా ఆలస్యం చేయకుండా పేమెంట్ కూడా ఇస్తున్నాము. నిధులకు ఎటువంటి కొరత లేదు. బండ్లగూడ, పోచారంలో ఉద్యోగుల ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు కనుక ఆ యొక్క ఉద్యోగ సంఘాల నాయకులు, ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన తరువాత తీసుకుంటామని అన్నారు. వాటిని కూడా పూర్తి చేసే కార్యక్రమం జరుగుతోంది. వివిధ సంస్థల నుంచి 1,000 కోట్ల రూపాయలు సమకూర్చి బ్యాంకుల్లో ఉన్న అప్పును తీర్చడం జరిగింది. మళ్లీ బ్యాంకు ద్వారా రుణం తీసుకొని ఆ ఇళ్లను పూర్తి చేస్తే తప్పకుండా ఉద్యోగులకు ఇచ్చే అవకాశం ఉంది. బండ్లగూడ, పోచారంలో ఉన్న ఇళ్లను అనుకున్న సమయానికి పూర్తి చేసి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం-1)

MR.SPEAKER:- All the remaining questions are deemed to have been answered.

***3388-Q.-** Sri Alla Venkateswar Reddy:- Will the Minister for Medical, Health & Family Welfare be pleased to state:

a) whether it is a fact that Government has sent proposals to Central Government for sanction of All India Institute of Medcial Sciences to the State;

b) if so, the details thereof?

3388-A.- The Minister for Medical, Health & Family Welfare (Sri C. Laxma Reddy):- a) Yes sir.

b) The Hon'ble Finance Minister, Government of India announced in the Parliament that All India Institute of Medical Sciences (AIIMS) has been sanctioned to the State of Telangana. The Hon'ble Chief Minister vide letter dt.05.02.2015, addressed a letter to the Government of India, requesting to give sanction order for establishing AIIMS in Telangana at the earliest. Chief Secretary, Government of Telangana, vide D.O. Letter dated: 18.1.2018, requested the Secretary, Ministry of Health & Family Welfare, Government of India, New Delhi, to get the Cabinet approval and include it in the 2018-19 budget provision. An extent of 200 acres has been identified at Bibinagar.

***3477-Q.-** Sri Venkata Rao Jalagam:- Will the Minister for Medical & Health be pleased to state:

a) the number of procedure covered under Arogyasri;

b) the number of beneficiaries have been provided coverage in 2014-15, 2015-16, 2016-17;

c) the quantum of amount spent for these procedures;

d) the year-wise details thereof?

3477-A.- The Minister for Medical, Health & Family Welfare (Sri C. Laxma Reddy):-

a) Secondary and Teritary Care-949 procedures. Follow-up packages for identified Secondary and Teritary Care-126. Organ Transplantation Surgeries-9 procedures. Follow-up packages for Organ Transpalantion Surgeries-21.

b),c) & d)

Year	No. of beneficiaries	Total Expenditure
02-06-2014 to 31-03-2015	196,865	Rs. 387.73 crores
2015-16	260,539	Rs. 444.39 crores
2016-17	277,205	Rs. 609.15 crores
Total:	734,609	Rs. 1441.27 crores

***3495-Q.-** Sarvasri Marri Janardhan Reddy and Guvvala Balaraju:- Will the Minister for Irrigation be pleased to state:

a) whether there is any proposal to enhance the capacity of online reservoirs under Kalwakurthy Lift Irrigation Scheme;

b) if so, the number of locations identified therefor and storage capacity thereof;

c) the present status of the said proposal and the time by which they will be completed?

3495-A.- The Minister for Irrigation (Sri T. Harish Rao):- a) Yes sir.

b) 51 Nos. of balancing reservoirs are identified to store about 19 TMC after initial study.

c) The detailed survey estimate of 51 tanks are under progress and they will be implemented after following the due process at the earliest.

***3392-Q.-** Sri Alla Venkateswar Reddy:- Will the Minister for Excise, Sports and Youth Services be pleased to state:

a) whether there is any proposal to construct sports complex and mini stadiums in Devarakadra Constituency;

b) if so, whether any funds have been allocated for this purpose;

c) if so, the time by which those works will be started and completed?

3392-A.- The Minister for Excise, Sports & Youth Services (Sri T. Padma Rao)

a) Yes sir.

b) (i) The Government vide G.O.Rt.No. 597, Youth Advancement Tourism and Culture (YS&S) Department, Dated: 04-09-2017 has accorded administrative sanction for an amount of Rs. 2.65 Crores towards construction of mini stadium at Chowdarpally (V), Devarakadra (C) of Mahabubnagar District and work is entrusted to PR Department for execution;

(ii) The Government vide G.O.Rt.No. 84, Youth Advancement Tourism and Culture (YS&S) Department, Dated: 06-02-2018 has accorded administrative sanction for an amount of Rs. 1.29 Crores construction of mini stadium to an extent of land 0.34 gts. (in Sy.No. 156/a (0.07 gts. & 228/a/e/aa(0.27 gts. situated in Allipuram (v), CC Kunta (M), Devarakadra (C) of Mahabubnagar District and work is entrusted to PR Department for execution.

c) The above said two (2) works allotted to PR Department are at tender stage. As soon as the tenders are finalized the works will be started and completed by March, 2019.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుంచి 1,979 డబుల్ బెడ్ రూం ఇళ్లను మాత్రమే పేద వారికి ఇచ్చింది. రాష్ట్రంలో ఇళ్లు లేని పేదవారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వాధినేతలు గుండెల మీద చెయ్యి వేసుకుంటే అర్థమవుతుంది. సి.బి.సి.ఐ.డికి ఎంక్వైరీ ఆర్డర్ ఇచ్చి చాలా రోజులు గడిచాయి. కానీ ఇంకా నివేదిక రాలేదని చెప్పడంలో ఈ ప్రభుత్వ పని తీరు ఏ రకంగా ఉందో తెలుస్తుంది. అక్రమాలకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులంతా టి.ఆర్.ఎస్‌లో చేరినందుకు ఈ నివేదికను తొక్కిపెడుతున్నారు. పేద వారికి ఇళ్లు ఇవ్వకుండా ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భారతీయ జనతా పార్టీ సభ నుంచి వాకౌట్ చేసింది.

(బి.జె.పి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

ప్రకటన - 1

జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానాలు సభలో ఉంచడం గురించి

MR.SPEAKER:- I am to announce to the House that as per the proviso to Rule 41 and also Rule 51(7) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly answers to 50 Starred Questions, 2 Un-starred Questions and 7 Short Notice Questions, which were not included in the lists till 29-03-2018 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

ప్రకటన -2

నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు జవాబులు రాని వాటి గురించి

I am also to announce to the House that in respect of the Starred, Un-starred, Short Notice Questions, matters under Rules 74 and 344, which were admitted and communicated to the Departments, for which answers have not been

received, the Ministers concerned are directed to furnish replies directly to the Members concerned under intimation to the Legislature Secretariat.

All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

1) "A copy of the Report of the Comptroller and Auditor General of India on Public Sector Undertakings for the year ended March, 2017, as required under Article 151 (2) of the Constitution of India."

2) "A copy of the Report of the Comptroller and Auditor General of India, on State Finances for the year ended March, 2017, as required under Article 151 (2) of the Constitution of India."

3) "A copy of the Report of the Comptroller and Auditor General of India on Local Bodies for the year ended March, 2017, as required under Article 151 (2) of the Constitution of India."

4) "A copy of the Report of the Comptroller and Auditor General of India on General and Social Sector for the year ended March, 2017, as required under Article 151 (2) of the Constitution of India."

5) "A copy of the Report of the Comptroller and Auditor General of India on Revenue Sector for the year ended March, 2017, as required under Article 151 (2) of the Constitution of India."

6) "A copy of the Report of the Comptroller and Auditor General of India on Economic Sector for the year ended March, 2017, as required under Article 151 (2) of the Constitution of India."

7) "A copy in each of the Report of the Comptroller and Auditor General of India on Finance Accounts (Volume–I) and (Volume-II) for the Year 2016-17, as required under Article 151 (2) of the Constitution of India."

8) "A copy of the Report of the Comptroller and Auditor General of India on Appropriation Accounts for the Year 2016-17, as required under Article 151 (2) of the Constitution of India."

9) "A copy of the 3rd Annual Report of Telangana Power Finance Corporation Limited for the year 2016-2017 as required under Section 394(2) and 143(6)(b) of the Companies Act, 2013."

10) "A copy of the Annual Report of Andhra Pradesh Information Commission for the year, 2014 as required under Section 25(4) of the Right to Information Act, 2005."

సభా కార్యక్రమము –
వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1) రాష్ట్రంలో మత పరమైన రిజర్వేషన్లు అమలవుతున్న కారణంగా మున్సిపల్ మరియు పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో బి.సీలకు రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని గురించి చర్చించాలని కోరుతూ జి.కిషన్ రెడ్డి గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

2) తెలంగాణా రాష్ట్రంలో 2013-14 విద్యాసంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదల కానందున విద్యా సంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, ఇతర సమస్యల గురించి చర్చించాలని కోరుతూ ఆర్.క్రిష్ణయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

3) గ్రామాల్లో ఉపాధి హామీ పథకం, కరువు సహాయక చర్యలు పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! میں ہوم منسٹر صاحب کو توجہ دلانا چاہتا ہوں کہ چند طاقتیں ہماری ریاست کے حالات کو بگاڑنا چاہتی ہیں۔ پرسوں نرمل کے حالات خراب ہوئے۔ پھر یہاں ایریہ گنڈہ میں مسجد پر سنگباری کی گئی۔ کل رات دیورکنڈہ میں ملے پلی کی مسجد میں اشرار نے گھس کر توڑ پھوڑ کی اور قرآن مجید کی بے حرمتی کی۔ پولیس کی جانب سے ایک شخص کو فوری arrest تو کیا مگر فوری یہ declare کر دیا گیا کہ وہ پاگل ہے۔ تو کسی پاگل کو پتھریں مارنے اور بے حرمتی کرنے کے لئے مسجدیں ہی کیوں ملتی ہیں؟ فوری ایک story بنائی جاتی ہے۔ میں ہوم منسٹر صاحب سے درخواست کروں گا کہ تلنگانہ میں وقفہ وقفہ سے شر انگیزی کی جارہی ہے۔ اس پر کنٹرول کیجئے۔ امن کی بحالی میں اگر پولیس کا انتظام ناکام ہو جائے تو ان کے خلاف سخت ایکشن لیجئے اور اشرار کو گرفتار کر کے سخت سے سخت سزا دیجئے تاکہ ہماری ریاست تلنگانہ میں امن برقرار رہ سکے۔ آج ہماری ریاست ہی میں نہیں بلکہ ملک کے کئی علاقوں میں حالات کو بگاڑنے کی کوشش کی جارہی ہے۔ امن ہم کو مقدم ہے۔ امن کی برقراری کے لئے ہوم منسٹر صاحب سے اور حکومت سے ہم درخواست کرتے ہیں۔ شکریہ۔

MR.SPEAKER:- Now Tea break for 15 minutes.

(The House, then adjourned at 11-39 a.m. for 15 minutes)

12.10 మ. (The House re-assembled at 12.10 P.M. of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

MR.SPEAKER:- Please resume your seats.

ప్రభుత్వ బిల్లులు

తెలంగాణ పంచాయతీ రాజ్ బిల్లు, 2018

(ఎల్.ఎ.బిల్లు నెం.10/2018)

తెలంగాణ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.11/2018)

(ఆమోదించబడినవి)

The Telangana Panchayat Bill, 2018 and Telangana Municipal Laws (Amendment) Bill, 2018.

SRI THANEERU HARISH RAO (MINISTER FOR IRRIGATION), MARKETING, LEGISLATIVE AFFAIRS):- Sir, I beg to move:

"That under Rule 358 of the Assembly Rules, Rules 97, 98 and 99 may be suspended in their application to the Telangana Panchayat Raj Bill ,2018 and Telangana Municipal Laws (Amendment) Bill, 2018 listed in the Agenda for today, the 29th March, 2018 for its consideration and passing."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That under Rule 358 of the Assembly Rules, Rules 97, 98 and 99 may be suspended in their application to the Telangana Panchayat Rai Bill , 2018 and Telangana Municipal Laws (Amendment) Bill, 2018 listed in the Agenda for today, the 29th March, 2018 for its consideration and passing."

(Pause)

The Motion was adopted and Rules 97, 98 and 99 were suspended.

MR.SPEAKER:- I request the Minister, for Panchayat Raj and Rural Development to move the motion for taking into consideration the Telangana Panchayat Raj Bill , 2018.

SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOP MENT):- Sir I beg to move:

"That the Telangana Panchayat Raj Bill , 2018 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved.

Now, I request the Minister, for Municipal Administration and Urban Development to move the motion for taking into consideration the Telangana Municipal Laws (Amendment) Bill, 2018.

SRI K.TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEPARTMENT):- Speaker Sir, I beg to move :

"That the Telangana Municipal Laws (Amendment) Bill, 2018 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved. Now, discussion on both the Bills.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు సాధించుకున్న తెలంగాణను, బంగారు తెలంగాణగా చేసుకోవాలనే లక్ష్యంలో భాగంగా భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఈ యాక్ట్‌ద్వారా 4380 గ్రామ పంచాయతీలను నూతనంగా ఏర్పాటు చేసుకుంటున్నాము. మొత్తంగా 12,750 గ్రామ పంచాయతీలున్నాయి. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఏర్పడాలని, గ్రామం పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని అట్లాగే గ్రామ పంచాయతీలకు విధులు, నిధులు, బాధ్యతలు, అకౌంటబిలిటీ ఉండే విధంగా ఈ చట్టాన్ని రూపొందించడం జరిగింది. అదే విధంగా ఎగ్జిక్యూటివ్ పవర్స్ కూడా గ్రామ పంచాయతీలకిచ్చి తద్వారా అకౌంటబిలిటీని పెంచే విధంగా ఈ చట్టాన్ని రూపొందించుకోవడం జరిగింది. ఈరోజు ఈ పవిత్రమైన శాసనసభలో ఈ కొత్త పంచాయత్‌రాజ్ యాక్ట్ ని తీసుకొచ్చే విధంగా అవకాశం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. డీసెంట్రలైజేషన్, వికేంద్రీకరణ ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం పెరిగి ప్రజల యొక్క ఆశలు, ఆకాంక్షలు పెరిగే విధంగా, కొత్తగా గ్రామ పంచాయతీలను తీసుకొచ్చే విధంగా కొత్తగా చట్టాన్ని రూపొందించడం జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై సంవత్సరాలైనప్పటికీ, తాగునీరు, మురికినీటి వ్యవస్థ, వైకుంఠధామాల నిర్మాణం కావచ్చు, ఇలా చాలా అంశాల పట్ల గ్రామీణ ప్రజలు దుఃఖాన్ని అనుభవిస్తున్నారు. ఆ దుఃఖాన్ని పోగొట్టాలనే ఉద్దేశ్యంతో, లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు వినూత్నమైన ఒకగొప్ప చట్టాన్ని తీసుకొచ్చారు. ఏ విధంగా అయితే, మన రాష్ట్రం చాలా అంశాలలో భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందో, అదే విధంగా గ్రామీణ వ్యవస్థకు సంబంధించి పూర్తి స్వయం సమృద్ధి కోసం, సుపరిపాలన కోసం, సమస్యల పరిష్కారం కోసం పారదర్శకతతో ఇవన్నీ చేస్తాము. ఇంకా చాలా అంశాలున్నాయి. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, దేశ వ్యాప్తంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో జాతీయ సగటు కంటే దాదాపు పన్నెండు శాతానికి పైగా మన రాష్ట్రంలో పట్టణీకరణ జరుగుతోంది. ఈ పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం పట్టణాలను ఆనుకొని ఉన్న గ్రామ పంచాయతీలు, స్థానికసంస్థలు, స్థానిక ప్రభుత్వాలు ఏవైతే ఉన్నాయో, వాటికి సంబంధించి పరిపాలనలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఎందుకంటే, పట్టణీకరణ ఎంత వేగంగా జరుగుతుందో, అంత వేగంగా మౌలిక వసతుల పెరుగుదల లేదు. ఆ ఉద్దేశ్యంతో పురపాలికలను కొత్తగా ఏర్పాటు చేసే క్రమంలో శాసనసభకు, శాసన వ్యవస్థకు అధికారాలు కట్టబెడుతూ, స్థిరమైన వ్యవస్థ ఏర్పడి, అక్కడ స్థానిక ప్రభుత్వాలు అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లడానికి

అదే విధంగా అధికారాన్ని వికేంద్రీకరిస్తూ తద్వారా ప్రజలకు "పురపాలన" ఫలాలు అందించాలని ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. "పురపాలన" అంటే పౌరుల భాగస్వామ్యంతో కూడిన పాలన. పౌరుల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా, అదే రకంగా పట్టణాభివృద్ధి శాఖలో ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక శాఖలుంటాయి, వాటి ద్వారా ప్రణాళికబద్ధమైన పురోగతి కోసం, ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ కోసం, మెరుగైన మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం, అదే రకంగా పారదర్శకతను పెంచడం కోసం హైదరాబాద్ మహానగర పురపాలిక చట్టాన్ని, తెలంగాణ పురపాలిక చట్టాలను సవరిస్తూ తద్వారా అధికార వికేంద్రీకరణకు పెద్ద పీట వేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి ఈ సవరణలను పురపాలక శాఖ ప్రతిపాదిస్తోంది. దీని మీద చర్చించి బిల్లును ఆమోదించే విధంగా ముందుకు తీసుకెళ్లాలని తమరిని కోరుతున్నాను.

12.20 మ. **SRI MOHD. MOAZAM KHAN:-** Mr. Speaker, Sir, I rise to speak on the Telangana Panchayat Raj Bill, 2018 brought forward by the Government.

As the Hon'ble Panchayat Raj Minister Sahab has pointed out, Part IX of the Constitution of India lays down the foundation for strengthening the Panchayat Raj Institutions and Article 243 (G) provides that the Legislature of a State may, by law endow the Panchayats with such powers and authority, as may be necessary to enable them to function as institutions and self-governance and may contain provisions for the devolution of powers and responsibilities on panchayats.

The Andhra Pradesh Panchayat Raj Act, 1994 was enacted in April 1994 by the then Congress Government in erstwhile united Andhra Pradesh under the provisions of Article 243 (G) and Part IX of the Constitution added through what is popularly known as the 73rd Constitutional Amendment on Panchayat Raj. But the credit for conducting elections under the new Act of 1994 goes to N.T. Rama Rao who held the elections to Panchayat Raj bodies in 1995.

Many amendments were brought to the Panchayat Raj Act by the successive Telugu Desam and Congress Governments in erstwhile Andhra Pradesh.

Sir, after the formation of Telangana State, the TRS Government has launched several new schemes and initiatives and it has now taken up the task of revamping the Panchayat Raj bodies, especially the Gram Panchayats with a view to bring in greater responsibility, transparency and accountability on the part of Panchayat Raj functionaries for effective delivery of services through administration at village level.

Mr. Speaker Sir, I would like to say that when compared with the existing Panchayat Raj Act, 1994 the Telangana Panchayat Raj Bill seeks to bring about more clarity in the provisions relating to Gram Panchayats, Mandal Praja Parishads, Zilla Praja Parishads, State Election Commission, State Finance Commission, Rules and Bye Laws etc. The duties and responsibilities of the Panchayat Raj bodies have been clearly defined and some additional provisions have been incorporated in this Bill.

Chapter VI has been added in the Constitution, powers and functions of the Tribunal for Gram Panchayats which reads like this: "A three Member Gram Panchayat Tribunal is to be constituted to hear and decide appeals preferred by any Sarpanch or Member aggrieved by an order of removal passed by the District Collector."

In Part 5 of the Bill relating to the State Election Commission provisions have been added on the election expenses by the contesting candidates. For the first time, special provisions have been added on the Panchayats, Mandal Praja Parishads and Zilla Praja Parishads located in the Scheduled Areas, that is, the tribal areas of the State. The tribal tandas are to be upgraded to gram panchayats and cluster of such Gram Panchayats would form Mandal Praja Parishad. I fully support this Bill on behalf of my party.

I also take this opportunity to speak on the Telangana Municipal Laws (Amendment) Bill, 2018 brought by the TRS Government.

The Bill seeks to amend the Greater Hyderabad Municipal Corporation Act, the Telangana Municipalities Act and the Telangana Municipal Corporations Act. It may be recalled that the Municipalities Act and the Municipal Corporations Acts were amended in the year 1994 in the erstwhile Andhra Pradesh to bring them in line with the provisions envisaged under the 74th Constitutional Amendment on Nagar Palikas that were incorporated in Part 9 (A) (Article 243 P) in the Constitution of India relating to the Municipalities.

The Hon'ble Municipal Administration Minister has pointed out that the Municipal Laws

(Amendment) Bill seeks to merge 136 villages into existing 41 urban local bodies including 37 Municipalities and Municipal Corporations.

Further, the Bill seeks to constitute 71 new Municipalities by merging 173 villages and also seven existing Municipalities covered under various court cases which included in the present Schedule of Municipalities to avoid legal issues.

Mr. Speaker, Sir, I would like to compliment the Hon'ble Chief Minister Sahab for the Government's decision to constitute 71 new Municipalities. These include Shamshabad, Turkyamjal, Manikonda, Narsing, Bandlaguda Jagir, Adibatla, Shankarpally, Tukkuguda and Amangal in Ranga Reddy District, Pargi land Kodangal in Vikarabad District and Jawaharnagar, Dammaiguda, Nagaram, Pocharam, Ghatkesar, Gundlapochampally, Thumkunta, Nizampet, Bachupally, Pragathinagar, Kompally, Bowrampet and Dundigal in Medchal Malkajgiri District.

Sir, all these are rapidly growing areas with sharp rise not only in population but also in economic activity contributing to the changing profile of Telangana State. The existing Nagar Panchayats of Jupally, Meerpet and Jillelaguda in Ranga Reddy District and Boduppal, Peerzadiguda and Medchal in Medchal – Malkajgiri District are also being upgraded to Municipalities.

A few villages are also being merged with the existing Vikarabad and Tandur Municipalities in Vikarabad District and Medchal Municipality in Medchal-Malkajgiri District.

As per Schedule 'W' which is being appended in the Bill, Bandalguda village of Ramachandrapuram Mandal in Sangareddy District is to be merged into Ward No. 113 Patancheru in GHMC. Similarly, an area of 857 acres under 11 survey numbers in Manikonda Jagir are also being merged with Ward No. 105 Gachi Bowli of the GHMC.

The Bill also seeks to add a provision to the GHMC Act, Municipalities Act and Municipal Corporations Act with regard to the municipal elections.

The new provision states that "The State Election Commission shall issue the notification and schedule for general election and elections for casual vacancies in GHMC, Municipalities and Municipal Corporations in concurrence with the State Government which, while giving concurrence has to consider matters pertaining to law and order situation, internal security, availability of police, security personnel etc. This provision gives rise to apprehensions that any Government can misuse this power to give concurrence for conduct of general election to undue delay in the municipal polls.

I may point out that during the previous Congress regime in erstwhile Andhra Pradesh, elections to Municipal and Panchayat Raj bodies were held in 2006 and the term of these bodies ended in 2011.

However, the elections to these bodies were postponed till the then Government was forced by the Supreme Court to conduct these polls in March 2014 on the eve of the General Elections to the State Assembly and Lok Sabha.

We have bitter experience about frequent postponement of elections to the premier municipal body in the State Capital.

Elections were conducted to the then Municipal Corporation of Hyderabad (MCH) in 1960 and 1964. After the term of the elected body ended in 1969, no elections were conducted by the then Congress Government taking advantage of Telangana agitation.

After the MCH was ruled by Special Officers for 16 years, elections were held to this civic body in February, 1986 under the NTR regime on the directions of the High Court.

The MIM had its Mayors in Hyderabad for five consecutive years till 1991. Then, again for 11 years from 1991-2001, Special Officers ruled the MCH and the then Telugu Desam Government under Chandrababu Naidu Sahab was compelled by the High Court directive to hold civic polls in January, 2002.

In 2007, the GHMC was formed with the merger of the 12 peripheral Municipalities with the MCH. Once again, the then Congress Government postponed the polls to GHMC and appointed Special Officers to run this premier civic body from 2007 till it was forced by the High Court to hold GHMC elections in November, 2009.

Incidentally, when the term of the GHMC elected body ended in December 2014, after our party held the Mayor's post for three years, elections were postponed for yet another time and Special Officer was appointed. After the

intervention of the High Court for the fourth time, the Telangana Government conducted the polls to GHMC in February, 2016 leading to TRS landslide victory and MIM bagging 44 seats.

I would request the Municipal Administration Minister to bring an official amendment to withdraw the provision so that there is no cause for any apprehensions that this provision may be misused to postpone the elections to GHMC or other Municipal Corporations and Municipalities in the State.

I support the Telangana Municipal Laws (Amendment), Bill 2018 and thank the Hon'ble Speaker for giving me this opportunity.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన బిల్లు. మన తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలకు, పంచాయతీ వ్యవస్థకు, తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలోని గ్రామ సచివాలయాలకు సంబంధించిన సమస్య. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఈ బిల్లును అనేకసార్లు చర్చించి గతంలో ఉన్న బిల్లును అమలులోకి తీసుకొచ్చారు. ఇప్పుడు ప్రవేశపెట్టబోతున్న పంచాయతీరాజ్ బిల్లు 275 పేజీలతో ఉన్నది. బిల్లుకు సంబంధించిన తెలుగు కాపీని రాత్రి 12.00 గంటలకు మాకు అందజేశారు. 275 పేజీలతో ఉన్న బిల్లును రాత్రికి రాత్రి చదువుకొని, మా పార్టీ సభ్యులతో చర్చించి, మేధావులతో మరియు మీలాంటి పెద్దలతో మాట్లాడి ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని శాసనసభ ముందు పెట్టాలంటే సాధ్యమయ్యే పనా అనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇందులో చాలా పాలసీపరమైన అంశాలుంటాయి. ఇన్ని రోజులుగా లేనిది ఆదరాబాదరాగా ఈ చట్టం ఇంత తొందరగా చేయాల్సిన పరిస్థితి ఏమిటనేది ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. నేను బిల్లును వ్యతిరేకించడం లేదు.

శ్రీ టి. హరీష్‌రావు:– అధ్యక్షా, ఇందులో ఎలాంటి ఆదరా బాదరా లేదు. మీ సమక్షంలో మొదటిరోజు బిఏసి సమావేశంలోనే చాలా స్పష్టంగా చెప్పాము. గత శాసనసభ సమావేశాలలోనే గౌరవ ముఖ్యమంత్రి గారు స్పెషల్ సెషన్ పెట్టి బిల్లును ప్రవేశపెడతామని చెప్పారు. మీ సమక్షంలో జరిగిన బిఏసి సమావేశంలో కూడా అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకున్న తరువాత ఒకటి, రెండు రోజులు సమావేశాలను పొడిగించుకొని పంచాయతీరాజ్, మునిసిపల్ బిల్లులు ప్రవేశపెడుతున్నామని కూడా చెప్పడం జరిగింది. బిల్లుకు సంబంధించి రూల్ సస్పెండ్ చేసి ఇవ్వాళే ప్రవేశపెట్టి ఇవ్వాళే పాస్ చేయాలని అనడం లేదు. నిన్న మధ్యాహ్నమే సభ్యులందరికీ కాపీలన్నింటిని అందుబాటులో పెట్టి ఈరోజు చర్చ చేస్తున్నాము. కిషన్‌రెడ్డి గారూ, అనవసరంగా ఏదో ఒక రకంగా ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేయడం మానుకుంటే బాగుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నాకు మళ్లీ మైక్ ఇచ్చినందుకు చాలా సంతోషం. ఎందుకంటే బట్ట కాల్చి ముఖం మీద వేయడమే తప్ప మళ్లీ మైకు ఇవ్వరు. ఈ బిల్లుకు సంబంధించిన తెలుగు ప్రతిని రాత్రి 12.00 గంటలకు అందజేశారు. అప్పుడు నేను మీతో ఫోన్‌లో మాట్లాడటానికి ప్రయత్నం చేశాను. ఈ బిల్లును మేం వ్యతిరేకించడం లేదు. కానీ ఇంకా బాగా చదువుకుని, మేధావులతో చర్చించి ఉంటే బాగుండేది. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి నరసింహారెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడు ఈ రకమైన బిల్లును తెచ్చినప్పుడు మూడుసార్లు అఖిలపక్ష సమావేశం జరిగింది.

12.30 మ. సెక్రటేరియట్‌లో ఆల్‌పార్టీ మీటింగ్స్ మూడు సార్లు జరిగాయి. డ్రాఫ్ట్ బిల్లుని స్టేక్‌హోల్డర్లకి, సర్పంచ్ సంఘాలకు ఇచ్చారు. పంచాయతీరాజ్ శాఖలో పదవీ విరమణ పొందిన ఐ.ఏ.యస్. అధికారులను పిలిచి మా అందరి సమక్షంలో సమావేశాలు నిర్వహించారని తెలియజేస్తున్నాను. ఇంకా బాగా ఇన్‌పుట్స్ ఇవ్వడానికి, చట్టాన్ని ఇంకా మెరుగ్గా రూపొందించేందుకు అవకాశం ఉండేది అని చెబుతున్నాను. ఈ చట్టంలో అనేక పాలసీ పరమైన అంశాలు ఉన్నాయి. వాటన్నింటిని చదువుకుని, ఏకాభిప్రాయం వచ్చిన తరువాతనే ఏ రాజకీయ పార్టీ అయినా శాసనసభలో మాట్లాడ్డానికి, ఇన్‌పుట్స్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఒక రాత్రిలో 275 పేజీల పుస్తకాన్ని చదివి ఇన్‌పుట్స్ ఇవ్వడానికి సాధ్యం అవుతుందా? కొన్ని అమెండ్‌మెంట్స్ ఇద్దామని అనుకున్నప్పటికీ ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. గతంలో కూడా సంవత్సరం పాటు పంచాయితీ రాజ్ చట్టం గురించి అధ్యయనం చేయడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం 73వ,74వ రాజ్యాంగసవరణలు తీసుకువచ్చిన సందర్భంలో చాలా అధ్యయనం చేసి, రాజీవ్ గాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 74వ రాజ్యాంగసవరణ తీసుకువచ్చారు. సదుద్దేశంతో ఈ బిల్లుని తీసుకువస్తున్నప్పుడు సెమినార్స్ నిర్వహించి, స్టేక్ హోల్డర్స్, మేధావులు, రాజ్యాంగ నిపుణులతో, రాజకీయ నాయకులతో, ఎన్నికైన ప్రజాప్రతినిధులతో, సర్పంచ్ సంఘాలతో ప్రాక్టికల్‌గా మాట్లాడినట్లైతే ప్రభుత్వానికి ఇంకా ఇన్‌పుట్స్ వచ్చేవని చెబుతున్నాను. ఇంత ముఖ్యమైన చట్టాన్ని తీసుకువస్తున్న సందర్భంగా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి డ్రాఫ్టు బిల్లు ఇచ్చినట్లైతే ఆయా పార్టీలతో మాట్లాడే అవకాశం ఉండేది. గతంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీలకు, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా మునిసిపాలిటీలకు కేంద్రం చాలా స్పష్టంగా చట్టం చేయడం జరిగింది. ఆ సవరణ ద్వారా అనేక రకాలుగా గ్రామ పంచాయితీలు అభివృద్ధి చేసుకునే అవకాశం ఉన్నప్పటికి ఎంత వరకు ఆ కార్యక్రమాలను అమలు చేశామనే విషయాల్ని ప్రభుత్వం ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను.

భూ అభివృద్ధి, భూ సంస్కరణల అమలు, భూ ఏకీకరణ, భూసారపరీక్షలు, చిన్న తరహా సాగు నీరు, నీటి నిర్వహణ, వాటర్‌షెడ్, పశు సంవర్ధన, పాడి పరిశ్రమ, కోళ్ల అభివృద్ధి, మత్స్య పరిశ్రమ, సామాజిక అడవుల పెంపకం, తోటల పెంపకం, చిన్న తరహా అటవీ ఉత్పత్తులు, ఆహార ప్రాసెసింగ్, ఖాదీ గ్రామీణ కుటీర పరిశ్రమలు, గ్రామీణ గృహ నిర్మాణం, మంచి నీళ్ల, ఇంధనం, పశు గ్రాసం, రోడ్లు, కల్వర్టులు, వంకలు, కాల్వలు, ఇతర జల మార్గాలు, కమ్యునికేషన్, గ్రామీణ విద్యుద్ధీకరణ, విద్యుచ్ఛక్తి పంపిణీ, సంప్రదాయేతర ఇంధన వనరులు, దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు, విద్య, ప్రాథమిక, సెకండరి పాఠశాలలతో సహా, సాంకేతిక శిక్షణ, వృత్తి విద్య, వయోజన విద్య, గ్రంథాలయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మార్కెట్లు, సేవలు, అనుపత్రులు, కుటుంబ సంక్షేమం, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బలహీన వర్గాల సంక్షేమం, షెడ్యూలు కులాల మరియు తెగల సంక్షేమం, ప్రజా పంపిణీ వ్యవస్థ, సామాజిక ఆస్తుల పంపిణీ, గ్రామ పంచాయితీల విధులు, ఆస్తులు మొదలగు 29 అంశాలు గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంటులో చట్టం చేసుకున్నాము. ఈరోజు గ్రామ సచివాలయాలు సమృద్ధిగా ఉండేందుకు ఏమేరకు మనం చర్యలు తీసుకుంటున్నామని, ఆ రకంగా అభివృద్ధి చేయడానికి ఏమేరకు అవకాశం ఉంటుందనే విషయాల్ని మనందరం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

గత నాలుగు సంవత్సరాలుగా కేంద్రం నుంచి వచ్చిన డబ్బుల్ని పూర్తి స్థాయిలో గ్రామాలకు ఇవ్వలేకపోయాము. గత సంవత్సరంలో కరువు నిధుల్ని కూడా సరిగ్గా ఇవ్వలేక పోయాము. 14వ ఆర్థిక సంఘం నిధుల్ని సకాలంలో పంచాయితీలకు ఇవ్వలేక పోయాము. సివరేజీ బోర్డు మరియు స్టాంప్ డ్యూటీల ద్వారా వచ్చే డబ్బుల్ని కూడా ఇవ్వలేక పోయాము. ఇంతవరకు మూడో రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల్ని కూడా గ్రామ పంచాయితీలకు అమలు చేయలేక పోయాము. 4వ రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయలేక పోయాము.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు (ముఖ్యమంత్రి):– అధ్యక్షా, మేము సభలో మాట్లాడవచ్చని సభ్యులు శాసనసభలో ఏది పడితే అది మాట్లాడుతాము అని అంటే సరి కాదు. మాట్లాడే అంశాలకు సాక్ష్యాలు, ఆధారాలు ఉండాలి. మేము నిధులు ఇవ్వలేదని వారు చెబుతున్నారు. మేము దేనికి నిధులు ఇవ్వలేదు. వారి దగ్గర ఏ ఫిగర్స్ ఉన్నాయి, విని మాట్లాడుతామా, ఏది పడితే అది మాట్లాడుతామా, వారు అలా మాట్లాడుతుంటే మేము వినుకుంటూ కూర్చోవాలా? సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పేది వందకు వంద శాతం సత్య దూరం. గ్రామ సడక్ యోజనను ప్రధానమంత్రి అమలు చేసే కేంద్ర ప్రభుత్వాన్ని ఉంచుకుని గ్రామ సచివాలయం, 73వ రాజ్యాంగ సవరణ, 83వ రాజ్యాంగ సవరణ అని మాట్లాడుతుంటే నవ్వాలా, ఏడ్వాలా?

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని నేను విమర్శించడం లేదు.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు:– అధ్యక్షా, కిషన్ రెడ్డి గారూ, నేను కూడా మిమ్మల్ని విమర్శించడం లేదు. నేను చెప్పేది కూడా వాస్తవమే కదా. జాతీయ గ్రామీణ ఉపాధి హామి కూలీలకు డబ్బులు ఢిల్లీ నుంచి వేసే మహత్తరమైన కేంద్ర ప్రభుత్వం ఉన్నందున 73వ, 83వ రాజ్యాంగ సవరణ అని చెబితే ఎక్కడ నుంచి అవుతుంది. మన దేశంలో 6.5 లక్షల గ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామాలకు ప్రధానమంత్రి గారు గ్రామ సడక్‌లు ఇస్తారంటూ? గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లు, రాష్ట్ర ప్రభుత్వాలేవీ లేవు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన చేసే పార్టీ వాళ్ల గ్రామ సచివాలయం వచ్చిందా? అని అడుగుతున్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా సంక్రమించాల్సిన అధికారాలు గత చట్టంలో ఉన్నాయి, ఈ చట్టంలో కూడా వాటిని మేము పొందుపరిచాము. కావున, వాటిని చదువుకుని సభ్యులు మాట్లాడాలి. రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఇవ్వలేదని ఆరోపణలు చేస్తున్నారు, దానికి సంబంధించిన లెక్కలు ఉన్నాయా, మీరు(బి.జె.పి.) లెక్కలు ఇస్తారా, we will challenge it, ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన డబ్బుల్ని మేము ఇవ్వలేదా? ఆ డబ్బుల్ని ఉంచుకునే ఆస్కారం కూడా మాకు లేదు definitely we have to transfer it. విషయాలు తెలియకుండా, కనీస జ్ఞానం లేకుండా ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేస్తామనడం సరికాదు. Sorry, I want to correct the Member.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ఉపాధి కూలీలకి సంబంధించిన చట్టం చేసినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కేంద్ర మంత్రిగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమో, ఎన్డీఏ ప్రభుత్వమో ఆ చట్టాన్ని చేయలేదు. ఆ చట్టాన్ని ప్రవేశపెట్టింది యూపిఏ ప్రభుత్వం. ఆ చట్టాన్ని బిజేపి ప్రభుత్వమే చేసిందని మీరు చెబుతున్నందున ఆ చట్టాన్ని బిజేపి ప్రభుత్వం చేయలేదని నేను చెబుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:– నేను ఆ సమయంలో కేంద్ర మంత్రిగా ఉన్న విషయం నిజమే. ఆ రోజు ఉపాధి హామి కూలీల డబ్బులు ఢిల్లీ నుంచి వేయలేదు. కూలీలకు డబ్బులు ఇవ్వలేదనే విషయం కూడా సత్యమే. గతంలో ఉన్న విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం యథాతథంగా కొనసాగించడం నిజమే కదా, ఆ విధానాన్ని మీరేమి సంస్కరించారు. మీరు చెల్లింపుల్ని కేంద్రీకృతం చేశారు. గతంలో కూలీలకు డబ్బులు ఇక్కడ ఇచ్చేవారు. కానీ, ఇప్పుడు వారి డబ్బుల్ని ఢిల్లీలో నుంచి చెల్లిస్తూ మీరు వ్యవస్థను అధిక కేంద్రీకృతం చేశారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- హరితహారంలో చెట్లు పెట్టుకునే అధికారం మాకు లేకుండా టోటల్‌గా హరితహారాన్ని మీరెందుకు సూపర్‌వైజ్ చేస్తున్నారు. గ్రామాల్లో చెట్లు పెట్టుకునేందుకు గ్రామ పంచాయితీలకు అధికారం లేదా, వారు చెట్లను పెట్టుకోలేరా, మీరే సూపర్ వైజ్ చేస్తూ చెట్లు పెరగకపోతే యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు. నేను ఎవర్ని విమర్శించడం లేదు. అన్ని రాజకీయ పార్టీలది బాధ్యత అని చెప్పాను. గ్రామ పంచాయితీ వ్యవస్థ స్వతంత్ర హోదాగా ఉండాలని, వాళ్లకు అధికారాల్ని ఇవ్వాలని, 73వ రాజ్యాంగ సవరణలో అనేక అంశాలు ఉన్నాయని చెప్పానే గానీ నేను టి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించ లేదు. ఇంత ముఖ్యమైన చట్టాన్ని చేస్తున్నప్పుడు, ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నందున అఖిల పక్ష సమావేశాల్ని ఒకటెండు పర్యాయాలు నిర్వహించినట్లైతే ఇంకా మంచి ఇన్‌పుట్స్ వచ్చి మంచి చట్టం తయారయ్యేదని నేను సానుకూలంగా చెప్పాను.

ఈ చట్టం తెలుగు ప్రతి నాకు రాత్రి 12.00 గంటలకు అందింది. ఈ చట్టంలోని విధానపరమైన అంశాలని పార్టీలో కూడా మాట్లాడుకుని మేము సభలో చెప్పాల్సి ఉంటుంది. వ్యవసాయం, నీటి పారుదల, గనులు, చిన్న పరిశ్రములు, విద్య, వైద్యం లాంటి అనేక మౌలిక అంశాల గురించి చట్టంలో లేవని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రూల్ 268 ప్రకారం గ్రామ, మండల, జిల్లా పంచాయితీల రద్దుకు రాష్ట్ర ప్రభుత్వానికి విశేష అధికారాలు ఉన్నాయి.

గ్రామ పంచాయితీలను రద్దు చేయాలంటే గ్రామ సభలను ప్రామాణికంగా తీసుకుని, ఆ గ్రామ పంచాయితీల సర్పంచ్‌లను బాధ్యతల నుంచి తొలిగించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. గ్రామ పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు జరగకపోతే స్పెషల్ ఆఫీసర్‌ని గానీ, పర్సన్ ఇన్-ఛార్జ్‌ని గాని నియమించే అధికారం ఇందులో ఉంది. స్పెషల్ ఆఫీసర్, పర్సన్ ఇన్-ఛార్జ్‌ల నేతృత్వంలో సంక్షేమ కార్యక్రమాల్లో లబ్ది దారుల్ని ఎంపిక చేయడం కష్టమౌతుంది. ఎన్నికలు ఆలస్యమైన సందర్భంలో మళ్లీ ఎన్నికలు జరిగే వరకూ ఏ పార్టీకి చెందిన సర్పంచ్ అధికారంలో ఉంటే ఆ సర్పంచే ఉండాలనే సంప్రదాయం గతంలో ఉండేది. ఎన్నికలు సకాలంలో నిర్వహించని పక్షంలో స్పెషల్ ఆఫీసర్, పర్సన్ ఇన్-ఛార్జ్‌ని నియమించాలనే అంశాన్ని ఈ చట్టంలో పొందుపరిచారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి కూడా మంచిది కాదని చెబుతూ దీనిపై ఆలోచన చేయాలని కోరుతున్నాను. అనేక కారణాల వల్ల గ్రామ పంచాయితీ ఎన్నికలు ఆలస్యంగా జరగవచ్చు దానిని నేను తప్పు పట్టడం లేదు. అలాంటి సందర్భాల్లో కంటిన్యూ చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పంచాయితీ వ్యవస్థలో గ్రామ సభ చాలా కీలకమైనది. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాల్సి ఉన్నందున గ్రామ సర్పంచ్ తప్పకుండా ఉంటే బాగుంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. పంచాయితీలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండేలాగా ఈ చట్టం ఉన్నది. కావున, దీని గురించి ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామ పంచాయతీలను కలెక్టర్ రద్దు చేయవచ్చు. రాజకీయంగా అనేక అంశాలు జరగడాన్ని మనం చూస్తున్నాము. నేను ఏమైనా అంటే ముఖ్యమంత్రి గారికి కోపం వస్తుంది.

12.40 మ. మా వద్ద బౌరంపేట గ్రామంలో ఎస్సీ మహిళను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ విషయమై నేను మంత్రి గారితో అనేక సార్లు మాట్లాడడం జరిగింది.

శ్రీ కె.పి. వివేకానంద్ (ఖుత్బుల్లాపూర్):- సస్పెండ్ చేయలేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- వివేక్ గారూ, ఎందుకు ఆ విధంగా తొందర పడుతున్నారు. నేను మిమ్మల్ని ఏమీ అనలేదు కదా! ఇది రాజకీయాలకు సంబంధం లేదు. నేను రాజకీయాల గురించి మాట్లాడడం లేదు. ఆ విధంగా సర్పంచ్‌ను సస్పెండ్ చేయడమనేది బడుగు బలహీన వర్గాల సర్పంచ్‌లకు కొంత ఇబ్బంది అవుతుంది. కాబట్టి, ఇది గ్రామ సభ చేతిలో ఉండాలని నేను కోరుకుంటున్నాను.

(అంతరాయం)

గ్రామ సభల్లో తీర్మానం పెట్టి, ఈ సర్పంచ్ ఈ ఆరోపణలు చేశాడు, ఖచ్చితంగా ఈ సర్పంచ్‌ను మీరు తొలగించుకోవాలని అనుకుంటున్నారా, ఆ రకంగా తొలగించే అధికారం ఉండాలని నేను కోరుతున్నాను. గతంలో మనం సమగ్ర కుటుంబ సర్వే, మన ఊరు-మన ప్రణాళిక, గ్రామ జ్యోతి, రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసుకున్నాము. ఈ గ్రామ పంచాయతీలను కూడా పూర్తి స్థాయిలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది. రైతు సమన్వయ సమితులకు, గ్రామ పంచాయతీలకు ఏ రకంగా కూడా సంబంధం లేకుండా ఉంది. రెండు వ్యవస్థలు గ్రామాల్లో పని చేస్తే ఇబ్బందులు వస్తాయి. రైతు సమన్వయ సమితులను, గ్రామ పంచాయతీలను ఏ రకంగా కో-ఆర్డినేట్ చేస్తాము? రైతు సమన్వయ సమితి అధ్యక్షుని గ్రామ పంచాయతీకి పిలుస్తారా, రైతు సమన్వయ సమితులకు సర్పంచ్‌ను పిలుస్తారా, ఈ విధంగా కో-ఆర్డినేషన్ ఉండాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ఈ విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి.

(అంతరాయం)

కాబట్టి, రైతు సమన్వయ సమితులకు, గ్రామ పంచాయతీలకు కో-ఆర్డినేషన్ చేసే విధంగా ఈ చట్టంలో మార్పులు చేయాల్సిందిగా

నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు బి.సి.-ఇ కింద ముస్లిమ్‌లకు రిజర్వేషన్ తీసుకొచ్చాము. అందులో చాలా స్పష్టంగా ఏమి చెప్పారంటే, seats in Educational Institutions and Appointment of Posts in Public Services under State, including Creamy Layer among them. ఆరోజు జి.ఓ.లో విద్యా, ఉద్యోగాల కోసమే రిజర్వేషన్ చేయడం జరిగింది. అందులో ఎక్కడా రాజకీయ పరమైన రిజర్వేషన్లు లేవు. కాబట్టి, ఈరోజు మనం చట్టం చేస్తున్నాము. మొన్న జి.హెచ్.ఎమ్.సి. ఎలక్షన్లు జరిగాయి. అందులో 150 కార్పొరేట్ల సీట్లు ఉంటే, అందులో 50 సీట్లు బి.సి.ల గురించి కేటాయించాము. ఈ రిజర్వేషన్ కారణంగా 50 సీట్లలో 30 సీట్లు గెలిచారు. ఈ విషయాన్ని నేను రాజకీయంగా చెప్పడంలేదు. బి.సి.-ఇ కింద ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి. క్రింద పోటీ చేయకుండా ఉండడానికి అవకాశం ఉంటుందా? 50 బి.సి. సీట్లలో 30 సీట్లు పోయాయి. బి.సి. సీట్లకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. హిందువులుగా ఉండే బి.సి.లకు అన్యాయం జరుగుతుంది. కాబట్టి ఆ రిజర్వేషన్‌ను చేయాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గ్రామాల్లో ఉద్యోగులను పెట్టబోతున్నాము. వారికి స్పెషల్ క్యాటగిరి కింద జీతాలు ఇస్తామని అంటున్నారు. చాలా సంతోషం. కారోబార్లు, బిల్ కలెక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి గ్రామ పంచాయతీలో నిధులున్నా లేకపోయినా, వారి గురించి ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇందులో చాలా అంశాలు ఉన్నాయి. కాబట్టి, దీనికి సెలెక్ట్ కమిటీ ఏర్పాటు చేసి, అవసరమైతే 10, 15 రోజులు తరువాత ఒక రోజు శాసన సభ సమావేశం ఏర్పాటు చేసి అందులో ఈ బిల్లును పాస్ చేయండి. అందరం ఏకగ్రీవంగా పాస్ చేయాల్సిన బిల్లు ఇది. ఇందులో ఎటువంటి రాజకీయ పొరపొచ్చాలకు తావు లేదు. మేము కూడా మా పార్టీలో మేధావులతో మాట్లాడతాము. ఈ చట్టానికి ఒక నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తాము. కాబట్టి, ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపి, తద్వారా మా అభిప్రాయాలు కావచ్చు, స్టేక్‌హోల్డర్స్ అభిప్రాయాలు కావచ్చు, అందరి అభిప్రాయాలను తీసుకుని ఈ బిల్లును పాస్ చేసినట్లైతే బిల్లు ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థకు, గ్రామీణాభివృద్ధికి మేలు జరుగుతుంది. కాబట్టి, తొందరపాటుతో ఈ బిల్లును ఈరోజు పాస్ చేయకుండా సెలెక్ట్ కమిటీకి పంపించాల్సిందిగా భారతీయ జనతా పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆర్. క్రిష్ణయ్య (ఎల్.బి.నగర్):- అధ్యక్షా, గ్రామాల సమగ్ర అభివృద్ధికోసం గ్రామ పంచాయతీ సర్పంచ్ వ్యవస్థను మంచి అధికారాలతో పరిపుష్టం చేయాలనే, మంచి ఉద్దేశ్యంతో చట్టం తీసుకురావడం, ఆహ్వానించదగ్గదే. అయితే, ఈ చట్టంలో ఇంకా కొన్ని సూచనలు నేను చేయదలచుకున్నాను. ఈ చట్టంలో కొన్ని అంశాలు బాగున్నాయి. పది సంవత్సరాలకొకసారి రిజర్వేషన్ కోటా మార్చడం, రెండు నెలలకొకసారి గ్రామ సభలు నిర్వహించడం, నెలకు ఒకసారి పంచాయతి సమావేశం జరపడం, ట్రైబ్యునల్ ఏర్పాటు చేయడం అనేవి ఆహ్వానించదగ్గ పరిణామాలే. జనాభా ప్రకారం బి.సి. రిజర్వేషన్లను 34శాతం నుండి 52శాతానికి పెంచే అంశం కూడా ఇదే చట్టంలో ఉంటే చాలా బాగుండేది. గతంలో అనేక సందర్భాల్లో ఎన్నికలకు ముందు పంచాయతీ రాజ్ స్థానిక సంస్థలను జనాభా ప్రకారం చేస్తామని చెప్పారు. ఇది ఒక చారిత్రాత్మక సందర్భం కాబట్టి, బి.సి. రిజర్వేషన్లను 34 శాతం నుండి 52 శాతానికి పెంచే అంశాన్ని చేపడితే ఇంకా బాగుంటుంది. అదే విధంగా ఎ.బి.సి.డి. గ్రూపులు చేస్తే కూడా బాగుంటుంది. కాబట్టి, ఈ అంశాన్ని ఒకసారి పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చెక్ పవర్ విషయానికొస్తే, సర్పంచ్‌కు, ఉపసర్పంచ్‌కు జోడి పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి. మహిళ సర్పంచ్ ఉన్న చోట ఆధిపత్యం ఉన్న వర్గాలు సర్పంచ్‌ను డామినేట్ చేసే సందర్భాలు మనం చూశాము. ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రకారం ఒకవైపు శాసన సభ, మరో వైపు ఎగ్జిక్యూటివ్ వ్యవస్థలో సర్పంచ్‌కే అధికారాలు ఉండాలని కోరాము. ఇప్పుడు ఉప సర్పంచ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా సమాంతరంగా ఉంటుంది. రెండవది, రాజకీయపరంగా ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మహిళలకు ఆధిపత్య వర్గాలు డామినేట్ చేసి అడుగడుగునా అవరోధాలు, ఆటంకాలు సృష్టిస్తారు. కాబట్టి, దీని మీద ప్రాక్టికల్‌గా ఫీల్డ్ సర్వే చేసి, మరొకసారి పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను.

12.50 మ. అదే విధంగా కో-ఆప్షన్ మెంబర్లుగా ముగ్గురికి అవకాశం ఇవ్వాలని అన్నారు. అసలు కో-ఆప్షన్ మెంబర్లు ఉండడమున్నది ఆహ్వానించదగ్గది కాదు. ఒకవేళ కో ఆప్షన్ మెంబర్లను నియమించాలంటే ఎవరిని నియమిస్తారు? నా సూచన ఏమంటే ఇంతవరకు గ్రామపంచాయితీల్లో సర్పంచ్‌గా పోటీచేయడానికి అర్హతలేనటువంటి కొన్ని అత్యంత వెనుకబడినటువంటి కులాలు ఉన్నాయి. సర్పంచ్‌కు, వార్డు మెంబర్‌కు కూడా అవకాశం రానటువంటి కులాలు ఉన్నాయి. ఆ కో-ఆప్షన్ మెంబర్లుగా వాళ్లకు అవకాశం ఇస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ఆ విధంగా ఇచ్చినట్లయితే కోఆప్షన్‌కు పరమార్థం ఉంటుంది. ఇప్పటివరకు అసెంబ్లీ మెంబర్లుగా గానీ, పార్లమెంటు మెంబర్లు గానీ రాని కులాలు చాలా ఉన్నాయి. కనీసం వార్డు మెంబర్‌గా కూడా రానటువంటి కులాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఈ కోఆప్షన్‌లో వాళ్లకు అవకాశం ఇచ్చినట్లయితే ఈ కులాలకు న్యాయం జరుగుతుంది. ఈ యాక్టుకు

కూడా ఆబ్జెక్టివ్ అవుతుంది. మున్సిపాలిటీల్లో కూడా కోఆప్షన్ సిస్టమ్‌లో ఇదే వైఖరి అవలంభిస్తే బాగుంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి. ఇంత మంచి యాక్ట్ తీసుకొచ్చినప్పుడు దీని మీద ఇంకా వివిధ వర్గాలతో సంపూర్ణంగా, సమగ్రంగా చర్చ జరిగితే బాగుండేది. ఒకసారి ఒక యాక్ట్ తీసుకొని వస్తే అది భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకంగా దానిలో ఎలాంటి మార్పులు, చేర్పులు రాకుండా ఉండాలి. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో మరింత విస్తృతంగా చర్చించడానికి మరొక్కసారి దీన్ని సెలక్ట్ కమిటీకి పంపి అధ్యయనం చేసి, దీనిమీద చర్చించి, పూర్తి స్థాయిలో ఇప్పుడున్న చట్టాన్నే కొనసాగిస్తూ ఇంకేమైనా మార్పులు తీసుకొని రావడానికి అవకాశం ఉంటే అవన్నీ కూడా విస్తృత స్థాయిలో చర్చ చేసి సమగ్రమైన చట్టం తీసుకొని రావడానికి సెలక్ట్ కమిటీకి పంపాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ నున్నం రాజయ్య:– అధ్యక్షా, పంచాయితీరాజ్ బిల్లు మంచి బిల్లు, అలాగే మున్సిపల్ బిల్లు కూడా చాలా ముఖ్యమైనది. రాష్ట్రంలోని అనేక తండాలు, గూడేలను గ్రామపంచాయితీలుగా చేస్తున్నారు. అది మంచిదే. కానీ, గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో, తండాల్లో, గూడాలలో ఉన్న సర్పంచులు ఉంటారు. 500 మంది జనాభా ఉన్నచోట అక్కడి పంచాయితీలో రెండు, మూడు కుటుంబాలు ఉంటాయి. ఆ కుటుంబాల వాళ్లు వైస్ ప్రెసిడెంట్‌గా ఉంటారు. వైస్ ప్రెసిడెంట్ పోస్టుకు కూడా పోటీ ఎక్కువగానే ఉంటుంది. ఎందుకంటే వైస్ ప్రెసిడెంట్ కూడా సర్పంచ్‌తోబాటు చాలా కీలకమైన పోస్టు. అందులో వాళ్లకు చెక్ పవర్ వస్తే అంటే అధికారాలను ఉద్దేశించి ఏదైతే గ్రామప్రాంతాల స్వప్రయోజనాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనే దానికి పూర్తిగా భిన్నమైనదని నా అభిప్రాయం. ఆ విధంగా కాకుండా గతంలో మా సోదరుడు రవీంద్ర కుమార్ సర్పంచ్‌గా చేశారు, నేను కూడా సర్పంచ్‌గా చేశాను. అప్పుడు వార్డు మెంబర్‌కు గానీ అధికారికి గానీ జాయింట్‌గా చెక్ పవర్ ఉండేది. అటువంటిది ఉంటేనే ఉపయోగం లేదంటే ఇది మరింత నష్టదాయకమని నా అభిప్రాయం. శీతాకాల సమావేశంలో ఈ కొత్త పంచాయితీరాజ్ బిల్లును ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రిగారు చాలా సుముఖంగా ఉన్నారు. ఈ బిల్లుకు సంబంధించిన పుస్తకాలు హడావిడిగా మాకు వచ్చాయి. ఇది మంచి బిల్లు అయినప్పటికీ పూర్తిగా సమగ్రంగా చర్చించాలి. పొలిటికల్ పార్టీలు, సంస్థలు, మేధావులు, ఇతరులందరితో చర్చిస్తే ఇది ఇంకా మంచి కార్యరూపం దాల్చడానికి అవకాశం ఉన్నది. ఆ పద్ధతిలో దీన్ని ఆలోచించాలని కోరుతున్నాను. ముఖ్యంగా అన్ని అధికారాలతోబాటు నిన్న, మొన్ననే గ్రామపంచాయితీలకు అధికారాలు ఏ విధంగా వచ్చాయో, వాళ్లకున్న సిబ్బంది కారోబార్లు గానీ, గ్రామపంచాయతీ వర్కర్లుగా ఉన్నటువంటి వాళ్ల వేతనాల విషయంలో కూడా ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి, వాళ్లకు బాధ్యత అప్పగించే విధంగా చేస్తే బాగుంటుంది. ఎందుకంటే కర్ణాటక ప్రభుత్వం వాళ్లను రెగ్యులరైజ్ చేసింది. ప్రారంభంలోనే రెగ్యులర్ చేయకపోయినా కనీస వేతనం ఇచ్చి దఫదఫాలుగా విద్యార్హతను బట్టి రెగ్యులర్ చేస్తారా? దీన్ని ఇంకా క్షుణ్ణంగా పరిశీలించి అందరి సలహాలు, సూచనలు తీసుకొని మంచి బిల్లును ముందుకు తీసుకొనిపోవడానికి సెలక్ట్ కమిటీకి పంపాలని సిపిఎం పార్టీ తరఫున నేను కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు పాషాంజంఖాన్‌గారు, కిషన్ రెడ్డి గారు, ఆర్.క్రిష్ణయ్యగారు, సున్నంరాజయ్యగారు చర్చలో పాల్గొన్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇక్కడ ఒక విషయం తప్పకుండా చెప్పాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. చెప్పకపోతే కూడా అది కరెక్ట్ కాదేమో, స్వాతంత్ర్యం సంభవించి దేశానికి 71సంవత్సరాలు గడచిపోయింది. చట్టాలు చాలా వచ్చాయి, ఈ సంస్థలను బలోపేతం చేయాలని రాజ్యాంగసవరణలు చేశారు. రాష్ట్రాలు చట్టాలు చేశాయి. పార్టీలు చాలా మాట్లాడాయి. కానీ ప్రత్యక్షంగా జరిగిందేమంటే అనేక చట్టాలు, మార్పులు, సవరణలు, జి.ఓ.లు, సూపర్‌వైజర్లు , పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, డి.ఎల్.పి.ఓలు, డి.పి.ఓలు, రాష్ట్ర స్థాయి కమీషనర్లు, ఆపై మంత్రులు, అధికారులు, ముఖ్యమంత్రులు, శాసనసభలు, పార్లమెంట్లు ఇవన్నీ ఉన్నాయి. వీటన్నింటి సాక్షిగా, మనందరి సాక్షిగా ప్రస్తుతం మన గ్రామసీమలు ఏవిధంగా ఉన్నాయి, మన మున్సిపాలిటీలు ఏవిధంగా ఉన్నాయని మనందరం దయచేసి ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఒక పెంటకుప్పల మాదిరిగా జిల్లేడు చెట్లతో , సర్కార్ తుమ్మచెట్లతో, మురుగునీటి గుంతలతో, కూలిపోయిన ఇండ్లు, సంవత్సరాల తరబడి డెబ్రిస్ తీసివేయకుండా ఈ గ్రామపంచాయితీలు ఎందుకు ఉంటున్నాయి? చట్టం లేదా, మనుషులు లేరా, ఈ రోజు పెట్టిన చట్టం ప్రకారం లక్షా ముప్పై ఆరు వేల మంది ప్రజాప్రతినిధులు పనిచేస్తారు. మంది తక్కువగా ఉన్నారా అంటే తక్కువగా లేరు. గ్రామపంచాయితీ వార్డు మెంబర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎం.పి.టీ.సీ.లు, జెడ్.పి.టీ.సీ.లు, మున్సిపల్ మేయర్లు, ఛైర్మన్లు, అందరూ కలిస్తే ఒక లక్షా ముప్పై ఆరు వేల పైచిలుకు ఉంటారు. ఇంత మంది శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లక్షా ముప్పై ఆరు వేల మంది స్థానికసంస్థల ప్రతినిధులు వీళ్లందరూ ఉన్నారు.

1994 యాక్ట్ ప్రకారం సెక్షన్ 143 క్రింద సర్పంచులను తొలగించే అధికారం పెట్టారు. స్పెషల్ ఆఫీసర్లను పెట్టారు. చట్టాలు లేవంటే అన్నీ ఉన్నాయి. మేము కొత్తగా ఏమీ పెట్టలేదు. చాలా

మంది సభ్యులు తెలియక మాట్లాడారు. Most of the Act పాతదే. సంఖ్య పెరుగుతుంది కాబట్టి కొత్త బిల్లు అని అంటున్నాము. రెండవది, క్వాలిటేటివ్ ఛేంజ్ తెచ్చాము. ఇంతకు ముందు ఎగ్జిక్యూటీవ్ పద్ధతిలోనే కలెక్టర్ రెకమెండేషన్ మీద ప్రభుత్వం చేసేది. అలా కాకుండా ఈ బిల్లు యొక్క గొప్పతనమేమంటే భవిష్యత్‌లో ఈ రాష్ట్రంలో కొత్త గ్రామపంచాయితీ ఏర్పడాలన్నా, కొత్త మున్సిపాలిటీ ఏర్పడాలన్నా, కొన్ని గ్రామాలను ప్రక్కనున్న మున్సిపాలిటీలలో, మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపాలన్నా సంపూర్ణంగా లెజిస్లేటీవ్ రూల్స్‌ను శాసనసభ ద్వారానే చేయాలి తప్ప ప్రభుత్వం చేయదు. Unless శాసనసభ ఎంపవర్ చేస్తే తప్ప అవుట్ ఆఫ్ ది హౌస్ చేయడానికి వీలు లేదు. ఒకవేళ హౌస్ సెషన్‌లో లేకపోతే ఆర్డినెన్స్ ఇష్యూ చేస్తే మళ్లీ హౌస్ ర్యాటిఫై చేయాల్సిందే. రాష్ట్రంలో సదరు చట్టం పటిష్టంగా ఉండాలి, ఎటుపడితే అటు ఉండవద్దు, ఎటుబడితే అటు జరగవద్దనే ఉద్దేశ్యంతో ఒక గ్రామపంచాయితీ ఏర్పడాలన్నా శాసనసభ ద్వారానే చేయాలని చట్టంలో పొందుపరచడం జరిగింది. ఒక మున్సిపాలిటీ ఏర్పడాలన్నా శాసనసభనే చేయాలి. ఒక ప్రభుత్వం అన్యాయంగా ఒక అపొజిషన్ పార్టీ ఎమ్మెల్యే ఉన్న దగ్గరో, మరో చోటనో చేయబోతే ఆ సభ్యునికి మాట్లాడే అవకాశం ఉండాలి. ఆ సభ్యులు ఆ ప్రజల తరఫున ప్రొటెస్ట్ చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ చట్టం తెచ్చాము, అది దీంట్లో ఉన్న స్ఫూర్తి. దీన్ని అందరూ అభినందించాలని నేను కోరుతున్నాను. ఖచ్చితంగా ఆయా శాసనసభ్యులకు తెలిసి జరుగుతుంది తప్ప తెలియకుండా జరగడానికి ఆస్కారం లేదు. అదో ప్రొటెక్షన్ ఉన్నది. మరో మాటను చెప్పాల్సిన అవసరం ఉన్నది.

వాస్తవంగా చెప్పాలంటే ఇక్కడ చాలా మంది యువ నాయకులు కూడా ఉన్నారు. వాళ్ల బెనిఫిట్ కోసం నేను చెబుతున్నాను. తమరి ద్వారా వారికి, వారి ద్వారా ప్రజలకు చెబుతున్నాను. ఈ దేశంలో రెండు ఉద్యమాలు ఒకటి పంచాయతీ ఉద్యమం, రెండవది సహకార ఉద్యమం. Founding Fathers of the Nation చాలా ఆలోచించి చేశారు. ఇది రాజకీయాలకు అతీతంగా ఉండాలని భావించారు. పంచాయతీ రాజ్ ఒరిజినల్ పేరు కూడా పంచాయితీరాజ్ కాదు. Community Development అనేది ఉంటుంది. It is not a Panchayat Raj Department at all. డిపార్ట్‌మెంట్ కావడమే దీని కొంపముంచింది, అది దీనికి పట్టిన శని.

1.00 మ. అధ్యక్షా, పీరియడ్ ఆఫ్ టైమ్ రాజకీయంలో యుద్ధాలు పెరిగి దీనిని కంపార్ట్‌మెంటలైజ్ చేసి, రెండు ఉద్యమాలను ఉరి తీసి చంపేశాము. అందుకే ఈనాడు సఫరవుతున్నాము. నేను వాస్తవాలు తెలియడం కోసం చెబుతున్నాను, ఇది జరిగిన చరిత్ర.

అమెరికా దేశానికి Eisenhower గారు ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో ఆనాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గారు తరచూ అమెరికా దేశానికి వెళుతుండేవారు. ఆ విధంగా ఒక సందర్భంలో నెహ్రూగారు వెళ్లినప్పుడు Eisenhower గారు ఒక వ్యక్తిని పరిచయం చేశారు. అయ్యా! నెహ్రూ గారూ, ఈ వ్యక్తి మీ భారతదేశానికి చెందిన వ్యక్తి ఇతని పేరు S.K. Day. ఇతను అమెరికా రూరల్ డెవలప్‌మెంట్ విభాగానికి అధికారిగా పనిచేస్తున్నారు. ఇతని దయవల్ల అమెరికా దేశానికి ఎనలేని సేవలు అందుతున్నాయి. అమెరికా దేశం బాగా అభివృద్ధి చెందుతోంది. I am very happy అని చెప్పారు. నెహ్రూ గారు ధన్యావాదాలు తెలిపి, మరుసటి రోజు S.K. Day గారిని మధ్యాహ్న భోజనానికి రండని ఆహ్వానిస్తారు. S.K. Day గారు మరుసటి రోజు నెహ్రూ గారు ఉన్న ప్రదేశానికి మధ్యాహ్న భోజనానికి వస్తారు. వారిద్దరూ కలిసి భోజనం చేసి డ్రాయింగ్ రూంలో పిచ్చాపాటిగా మాట్లాడుకుంటూ కూర్చుంటారు. అప్పుడు నెహ్రూ గారు మాట్లాడుతూ అయ్యా! S.K. Day గారూ మీరు ఒక భారతీయులు. మిమ్మల్ని అమెరికా అధ్యక్షుడంతటివాడు పొగుడుతుంటే చాలా సంతోషం కలిగింది. At the same time కొంత దుఃఖం కూడా కలిగింది. మీకు దుఃఖం ఎందుకు కలిగిందని S.K. Day గారు అడిగితే మీలాంటి గొప్పవారు అమెరికా వంటి దేశాలకు సేవలు చేస్తున్నారు. మన దేశానికి ఈ మధ్యనే స్వాతంత్ర్యం వచ్చింది. దయచేసి మీరు మన దేశానికి రావాలని ఆహ్వానించగా S.K. Day గారు ఖరాఖండిగా నేను రానని చెప్పారు. ఎందుకు రానని అంటున్నారు? మాతృభూమి మీద ప్రేమ లేదా అని అన్నారు. మాతృభూమి మీద ప్రేమ లేకపోవడమేంటి? పుష్కలమైన ప్రేమ ఉంది. ప్రస్తుతం దేశం మంచివారి పరిపాలనలో లేదు. మూర్ఖుని చేతిలో ఉంది. అందువల్లనే రానని అంటున్నానని అన్నారు. నేను వచ్చి చేయగల్గింది ఏమీ లేదన్నారు S.K. Day గారు. అప్పుడు నెహ్రూ గారు ఒక నవ్వు నవ్వి ఆ దేశానికి ప్రధానమంత్రిని నేనే కదా నాతోనే సూటిగ అనొచ్చు కదా? అసలు మీరు ఏం చెప్పదలచుకున్నారని నెహ్రూగారు S.K. Day గారిని అడిగారు. దేశం ఏ విధంగా ముందుకుపోవాలని ఒక వ్యూహాన్ని అవలంభిస్తున్నారు, అది చాలా మంచిది. ఒక వార్షిక ప్రణాళిక, పంచవర్ష ప్రణాళిక ఉండాలి. ఈ ఐదు సంవత్సరాల్లో దేశంలో ఏం చేయాలనే ప్రణాళిక ఉండాలని, ఒక్కొక్క సంవత్సరంలో ఏయే లక్ష్యాలు పూర్తి చేయాలనే వార్షిక ప్రణాళిక ఉండాలి. ఇదంతా మీరు బాగానే పెట్టారు. కానీ మీరు ఎంచుకున్న ప్రాధాన్యతల క్రమం సరిగా లేదు. మీరు ఉక్కు కర్మాగారాల వెంబడి పడిపోతున్నారు. పారిశ్రామికీకరణ మాత్రమే సత్వర భారత దేశాభివృద్ధికి దోహద పడుతుందని మీరు భావిస్తున్నారు. It is totally wrong? కరెక్ట్ కాదు. ఎందుకంటే ఎడ్యుకేషన్ లేదు. లిట్రసీ లేదు. టెక్నికల్ ఎడ్యుకేషన్ అయితే అసలు లేదు. స్పానర్

పట్టుకోవడమే తెలియదు. రష్యా నుండో లేదా ఇతర దేశం నుండో అద్దెకు ఇంజనీర్లను తీసుకొచ్చి ఎన్ని రోజులు పరిశ్రమలు పెడతారు? అది కాదని అంటే ఏం చేయాలని అడుగుతారు. దేశంలో అపారమైన జల సంపద ఉంది. బంగారం పండేటటువంటి అద్భుతమైన పొలాలున్నాయి. నీళ్లన్నీ సముద్రం పాలవుతున్నాయి. ప్రజలు ఆకలితో అల్లాడుతున్నారు. రెండు, మూడు రోజులైనా ఆకలి తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రజలు వెట్టిచాకిరీ చేస్తున్నారు. కాబట్టి మీరు చేయాల్సింది సత్వర పారిశ్రామికాభివృద్ధి కాదు. మొట్టమొదట మీరు ప్రజల ఆకలిని తీర్చండి. బంజరుభూములను ప్రజలకు పంచిపెట్టి సముద్రానికి పోయే నీళ్లను అరికట్టి వినియోగంలోకి తీసుకురండి. అది తెలివిగల పని అని చెబుతారు. **Good olden days.** అప్పుడు నెహ్రూ గారు మంచి రోజుల్లో మంచి చెబితే వినే పరిస్థితిలో ఉన్నారు. నెహ్రూ గారు భారతదేశం వచ్చిన తరువాత **All India Congress Party Committee, Parliamentary Party Meeting, Cabinet Meeting**లకు పిలిచి అమెరికాలో S.K. Day గారు ఈ విధంగా అన్నారు మనం ఏం చేద్దామని అడుగుతారు. వందకు వంద శాతం ఆయన చెప్పింది కరెక్ట్ మనం రియలైజ్ కావాలి. మనం మన తప్పును అంగీకరించాలని చెబుతారు.

అధ్యక్షా, తమరు గమనిస్తే, నేను చదివాను. చాలామంది చదివారో లేదో గానీ, తమరు మాత్రం తప్పకుండా చదివి ఉంటారు. మొదటి పంచవర్ష ప్రణాళిక నుంచి Second Five Year Planకు వచ్చేవరకు మొత్తం ఎజెండాను మారుస్తారు. కేవలం S.K. Day గారి సూచన వల్ల మార్చేసి Bakra Nangal, Heerakud, Nagarjunasagar వంటి ప్రాజెక్టులను కట్టారు. They are Modern Temples of India. S.K. Day గారి సూచనలు తీసుకుని ప్రాజెక్టులు కడతారు. ఆయన సూచన మేరకు నెహ్రూ గారు తీసుకున్న నిర్ణయం ప్రకారం భారతదేశం ఈనాడు ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించింది. చిప్ప పట్టుకుని ఇంకో దేశాన్ని అడుక్కోవడం లేదు. కారణమేమంటే, Second Five Year Planలో మార్చారు. ఈ మార్పును గమనించిన S.K. Day గారు జవహర్‌లాల్ నెహ్రూ గారికి ఒక లెటర్ రాస్తారు. మంచి చెబితే తీసుకునే స్వభావం, మార్పును ఆహ్వానించే స్వభావం తమరి దగ్గర ఉంది. మీరు భారతదేశానికి రమ్మని ఆహ్వానిస్తే, రావడానికి సిద్ధంగా ఉన్నానని లెటర్ ద్వారా తెలియపరుస్తారు. అప్పుడు నెహ్రూ గారు S.K. Day గారిని భారతదేశానికి ఆహ్వానిస్తారు. S.K. Day గారు అమెరికాలో జాబ్ రిజైన్ చేసి వస్తారు. వచ్చిన వెంటనే వారికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి Community Development అనే పోర్ట్‌ఫోలియోను సృష్టించి, కేబినేట్ ర్యాంక్ ఇచ్చి అయ్యా! S.K. Day గారూ, గ్రామీణ భారతదేశాన్ని తమరి చేతిలో పెడుతున్నాను. ఏం, చేస్తావో చెయ్యి అని చెబుతారు. S.K. Day గారు అదృష్టవశాత్తూ హైదారాబాదునే ఎంచుకొని వస్తారు. హైదరాబాద్‌కు వచ్చి **Rajendranagar NIRD (National Institute of Rural Development)**ను స్థాపించారు. దానిని స్థాపించిన మహనీయుడు గొప్ప వ్యక్తి S.K. Day గారు. ఇప్పుడు అక్కడికి పోతే, లైబ్రరీ ఉంది, పుస్తకాలున్నాయి. S.K. Day గారు ఇక్కడికి వచ్చి Rajendranagar NIRD దగ్గర అక్కడి కొండ మీద చిన్న గెస్ట్‌హౌజ్ కట్టుకొని ఇక్కడి నుంచే భారతదేశంలో పంచాయతీరాజ్ ఉద్యమాన్ని ప్రమోట్ చేశారు. ఇది దీని అసలు చరిత్ర.

మొట్టమొదటిసారి ఇద్దరు యువకులను నాకున్న పరిజ్ఞానం మేరకు మన దగ్గర ఒకటి, మధ్యప్రదేశ్‌లో ఒకటి ప్రయోగాత్మకంగా రెండు బ్లాక్ పంచాయతీలను ఏర్పాటు చేశారు. మన రాష్ట్రంలో మొట్టమొదటి వ్యక్తి పంచాయతీరాజ్ ఇండియాలో తమరి స్థానంలో స్పీకర్‌గా పనిచేసినటువంటి గౌరవనీయులు పెద్దలు పి. రామచంద్రా రెడ్డిగారు, సంగారెడ్డి వాస్తవ్యులు. వారు అప్పుడే ఎల్ఎల్‌బి చదువుకుని బయటికి వచ్చారు. రామచంద్రారెడ్డిగారిని first nominated Samithi President of the Stateగా చేశారు. భారతదేశంలో ఏర్పడ్డ తొలి పంచాయతీల్లో మన రాష్ట్రంలో ఉన్న పటాన్ చెరువు ఒకటి. దానికి నామినేట్ అయిన వ్యక్తి తొలి సమితి ప్రెసిడెంట్, తమరి స్థానాన్ని గ్రహించి కూర్చున్నటువంటి మన మాజీ స్పీకర్ గారు పి. రామచంద్రారెడ్డి గారు. వారి దగ్గర నుంచి ప్రయోగాత్మకంగా మొదలుపెట్టి పంచాయతీరాజ్ ఉద్యమాన్ని ఉద్ధరించారు. వాస్తవానికి లక్ష్యం ఏమిటంటే, కమ్యూనిటి డెవలప్‌మెంట్ అంటే కమ్యూనిటీ విడిపోయి ఉండకుండా గ్రామాలను ఏకీకృతం చేసి వాటిని బాగుపరచాలి. దానికోసం బ్లాక్ పంచాయతీలను, సమితి ప్రెసిడెంట్లను పెట్టే విశేషమైన అధికారాలు వారికి ఉండేవి. 73వ రాజ్యాంగ సవరణ కంటే చాలా గొప్ప అధికారాలు ఉండేవి. సోలిపేట రామచంద్రారెడ్డి గారు అప్పుడు రాజ్యసభలో మెంబర్‌గా ఉన్నారు. నేను దుబ్బాక హైస్కూల్‌లో చదువుకునే సమయంలో వారు దుబ్బాక సమితి ప్రెసిడెంట్‌గా ఉన్నారు. నేను ఎనిమిది, తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు వారి జీప్‌లో కొంతమంది పిల్లలను తీసుకెళ్లేవారు. దుబ్బాక హైస్కూల్ నుంచి వెళ్లి కొన్ని గ్రామాలలో ఫ్యాన్సీ డ్రెస్సులు వేసుకుని కల్చరల్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నాము. ఆ రోజుల్లో దళిత వాడలలో పారిశుద్ధ్యాన్ని మంచిగా పాటించినవారికి అల్యూమినియం పాత్రలను బహుమానంగా ఇచ్చేవారు. గతంలో సమితిలు అంత బాగా పనిచేసేవి. సమితి ప్రెసిడెంట్లను చూసి ఎమ్మెల్యేలు బయపడే పరిస్థితి ఉండేది. వారికి అన్ని పవర్స్ ఉండేవి. డాక్టర్లకు, ఉపాధ్యాయులకు, పశువైద్య డాక్టర్లకు జీతాలను సమితి ప్రెసిడెంట్లే ఇచ్చేవారు. 73వ రాజ్యాంగ సవరణ కంటే ఎక్కువ పవర్స్ సమితి

ప్రెసిడెంట్లకు మాత్రమే ఉండేవి. ఉపాధ్యాయులను నియమించే అధికారం సమితి ప్రెసిడెంట్ గారికే ఉండేది. ఆనాడు అంత గొప్పగా అధికారాలు ఉన్న పరిస్థితి ఉండేది. Block Development Officers,highly committed Officers చాలా మంచిగా పనిచేసేవారు. Village Level Workers ఉండేవారు. లక్ష్మా రెడ్డిగారు VLW. మా ఊరికి వచ్చి మా ఇంట్లోనే అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ పెట్టి వారే చెప్పేవారు. రైతుల ఇండ్లల్లో రెండు, మూడు రోజులుండి వారు ఏం పెడితే అది తిని పనిచేసిన అధికారులున్నారు. అంత గొప్పగా పనిచేసిన పంచాయతీరాజ్ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు, రాజకీయపరం చేశారు, పొలిటికలైజ్ చేసి స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీశారు. అందువల్ల అది చిన్నాభిన్నం అయిపోయింది. గ్రామాన్ని ఏకీకృతం చేయాల్సిన పంచాయతీరాజ్ ఉద్యమం ఈనాడు రాజకీయాల పేరు మీద గ్రామాలను చీల్చి ముఠాలుగా మార్చి పంచాయతీల ఎన్నికలు వస్తే, బడెతలు పట్టుకొని తన్నుకుంటే వందల కేసులు అయ్యి హత్యలు జరిగే పరిస్థితి వస్తోంది. విచ్చలవిడిగా, విశృంఖలంగా మద్యం బాటిల్స్ పంచేటటువంటి దుస్థితికి దారితీస్తోంది. కోట్ల రూపాయలు ఖర్చు పెడితే సర్పంచులయ్యారు. ఈ విషసంస్కృతిని ఎవరు తీసుకొచ్చారు? ఎక్కడి నుంచి వచ్చింది? దీనికి ఎవరు బాధ్యులు? ఈనాడు ఎవరిని నిందించాలి? కిషన్ రెడ్డిగారు మాట్లాడుతూ, మేము ఆదరబాదరగా ఈ బిల్లును తెచ్చామని అంటున్నారు. మేము ఆదరబాదరగా ఈ బిల్లును తేలేదండీ? రెండు సంవత్సరాల నుంచి నెత్తి, నోరు పగులగొట్టుకుంటున్నాము. కొన్ని వేల మందితో మాట్లాడుతున్నాము. సర్పంచులను తొలగించే పవర్ ఉండాలని వార్తా పత్రికల్లో వచ్చింది. అవిశ్వాస తీర్మానం పెడదామని అనుకున్నాము. Yes we contemplated. We thought. కారణమేమిటి? డైరెక్ట్‌గా ఎలక్ట్ అయితాడు. అడిగేవారు ఎవరూ లేరు. కలెక్టర్‌గారు ఒక సర్పంచిని పది గంటలకు విధుల నుంచి తొలగిస్తే, 12 గంటలకు స్టే వస్తుంది. అడిగేవారు లేరు. ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఫండ్ ఇస్తున్నాం. ఏ విధమైన పరిస్థితి అనేది శాసనసభ్యులందరికీ తెలుసు. ఏ విధంగా జరుగుతోంది? రకరకాల పరిస్థితుల్లో సేవాభావం పోయింది. రాజకీయాలు చేరుకున్నాయి. కో-ఆపరేటివ్‌లో అదే పరిస్థితి, సింగిల్ విండోలో అదే పరిస్థితి ఉన్నది. నీటి సంఘాలని పెడితే అక్కడ కూడా అదే పరిస్థితి ఉన్నది.

1.10 మ. సర్పంచ్ ఇండిపెండెంట్‌గా గెలుస్తాడు. కానీ, తెల్లారి వార్తా పత్రికల్లో చూస్తే మూడు వందల మంది వీళ్లు గెలిచారు, రెండు వందల మంది వాళ్లు గెలిచారనీ, అరుగురు బిజెపి, ఏడుగురు, సిపిఐ వారు గెలిచారనే వార్తలు వస్తాయి. వాటిని మనమే ఆమోదిస్తున్నాము. వాళ్లు మన పార్టీ కాదు కానీ, మనమే మా పార్టీ సర్పంచ్, మా పార్టీ సర్పంచ్ అని చెప్పుకుంటున్నాము. రాజకీయ నాయకులే దీనంతటికి కారణం కావున, మనందరం ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఇంకో రెండు, మూడు నెలలైతే మంచి నీటి సమస్య పూర్తిగా తొలగిపోతుంది. No problem at all భగీరథ భగవంతుని దయ వల్ల అనుకున్న టైం ప్రకారం పనులు వేగంగానే కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఐదువేల గ్రామాలకు, తొమ్మిది, పది మున్సిపాలిటీకు నీరు అందుతోంది. మిగతా మొత్తానికి కూడా రాబోయే రెండు, మూడు నెలల్లో పని పూర్తవుతుంది. పనులు పూర్తైతే శాశ్వతంగా నీటిపీడ విరగడవుతోంది. మనకు పవర్ పీడ పోయింది. మార్చి 31 నాటికి ఒక్కసంవత్సరంలో ఇరవై ఐదువేల కోట్లు ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చిందని ఇరిగేషన్ రంగం గురించి వార్తా పత్రికలు రాశాయి. ఆ విధంగా పనులు అద్భుతంగా జరుగుతున్నాయి.

(ట్రెజరీ బెంచ్ నుంచి హర్షధ్వానాలు)

నిన్ననే ఖమ్మం సీతారామ ప్రాజెక్టుకి పర్యావరణ అనుమతి కూడా వచ్చింది. ప్రాజెక్టు పూర్తవకూడదని కొందరు దుర్మార్గులు వంద, రెండు వందల కేసులు వేశారు. అయినప్పటికి ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు మనకు బ్రహ్మాండంగా వచ్చాయి. ఆ పీడ కూడా విరగడ అయిపోయింది. కృష్ణా, గోదావరి జలాలు మన నేలలోకి బ్రహ్మాండంగా రాబోతున్నాయి. దాంతో మన రైతులు సంతోషంగా ఉంటారు. శాశ్వతంగా ఇరిగేషన్, త్రాగునీరు, సమస్య పోతోంది. పవర్ సమస్య కూడా పోయింది. దుర్మార్గుల పరిపాలన ఉంటే తప్ప మళ్లీ పవర్ సమస్య రాదు. కొద్దిగా మంచిగా పరిపాలన చేస్తే ఖచ్చితంగా ఇలాగే ఉంటుంది. కాబట్టి మనకు ఎలాంటి ఇబ్బంది లేదు. రోడ్లు, భవనాలను ఆర్ అండ్ బి శాఖ చేస్తుంది. ఒకవైపు పంచాయతీ సమితిని, పంచాయతీ ఉద్యమాన్ని Suffocate చేసి చంపేయడమే కాకుండా విపరీతమైన Extension activity గవర్నమెంట్‌లో ఉంది. విలేజ్ దాకా ఏ డిపార్ట్‌మెంట్ మనకు లేకుండా ఉంది. ప్రతి గ్రామంలోనూ ఆశా వర్కర్లు, ఎయన్‌ఎంలు ఉన్నారు. Intra mandal అంటే పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్. ఈ శాఖలో భయంకరమైన అధికారులు మరియు చాలా పెద్ద ఎత్తున చివరి ఎడ్జ్ వరకు Extended activity ఉంది. ఇంకా పంచాయతీలకు చేయడానికి పని ఏం ఉంది? రైతు సమన్వయ సమితులు ఎందుకని ఇంతకు ముందు సభ్యులు కిషన్ రెడ్డిగారు అన్నారు. రైతు సమన్వయ సమితులకు పంచాయతీరాజ్‌కు ఎలాంటి సంబంధం లేదు. ఇది శంఖరాచార్యులకు, పీర్ల పండుగకు ముడి పెట్టినట్లు ఉంటుంది. సంబంధమే లేదు, We have full clarity కిషన్ రెడ్డి గారు, నేను రైతుని. Issue is... రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు, ఎరువులు సకాలంలో దొరకడం లేదు, ఇంకా కొన్ని

సమస్యలున్నాయి. అలాంటి చోట్ల రైతు సమన్వయ సమితులు పని చేస్తాయి. నేను చేప్తే వారికి నా మీద కోపం వస్తుంది. కేంద్ర ప్రభుత్వం అవలంభించే దుర్మార్గపూరిత విధానాల వల్ల, వారి దగ్గర ఉంచుకోకూడని సబ్జెక్ట్స్‌ని అనేకం వారి దగ్గర ఉంచుకుంటున్నారు. ఇప్పుడు ఈ సీజన్‌లో మీరు ఎక్కడికిపోయినా అనుభవిస్తారు. భారతీయ జనతా పార్టీ వాళ్లు ఎక్కడికిపోయినా ప్రజలు వారిని ప్రశ్నిస్తారు. దయచేసి బయోమెట్రిక్ విధానాన్ని పెట్టొదని, ఈ విధానం మంచిది కాదని, దీనితో మీరు ప్రధాన మంత్రిగారికి చెడ్డపేరు తెస్తారని అరుణ్ జైట్లీ గారికి నేను ముఖం మీదనే చెప్పినప్పటికీ, ఆ విధానాన్నే పెట్టారు. పివోఎస్ కార్డ్ గుంజె మిషన్. Point of sale దగ్గర మిషన్ ఉంటుంది. ఎరువులు కొనుగోలు చేసే రైతులు పాయింట్ ఆఫ్ సేల్ దగ్గరికి పోయి బయోమెట్రిక్ పెట్టాలి. ఆధార్ కార్డు ఇవ్వాలి, మిషన్ గీకాలి అప్పుడు ఎరువు ఇస్తారు, లేదంటే ఇవ్వరు. మీరు ఈ దేశంలో ఎన్ని కోట్ల మంది రైతుల్ని లైన్‌లో పెట్టదలుచుకున్నారు? చాలా తప్పు చేస్తున్నారని అరుణ్ జైట్లీ గారికి నేను వివరంగా చెప్పాను. వర్షం పడితే ఎరువు బస్తాల కోసం రైతులు లైన్‌ల్లో నిలబడి చచ్చిపోతారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలబడినా బస్తాలు దొరకని పరిస్థితులుంటాయి. అది కూడా సరిపోను ఎరువులు అందుబాటులో ఉంటేనే, సరిపడా లేకపోతే ఉన్న ఎరువుల్ని పోలీస్ స్టేషన్‌లో పెట్టి అమ్మిన రోజుల్ని మనం గతంలో మన రాష్ట్రంలో చూశాము. రైతులు చెప్పులు క్యూలైన్‌లో పెట్టిపోయే పరిస్థితుల్ని కూడా మనం చూశాము. ఈ మధ్యనే ఆ సమస్య కొద్దిగా నివారణ అయింది. ఎరువుల గురించి ఎవ్వరికి పటనప్పుడు, మాకు ఎరువులు కావాలని మేము అనంత కుమార్ గారిని ప్రత్యేకంగా కోరగా ఆయన దయతలచి ఎరువుల్ని ఇచ్చారు. అందువల్ల మన రైతులకు ఎరువులను సకాలంలో ఇస్తున్నాం. కానీ, ఇప్పటి నుంచి ఆ పరిస్థితి ఉండదు. రైతు పోయి బయోమెట్రిక్ పెట్టాలి, ఆధార్‌కార్డు ఇవ్వాలి మరియు పివోఎస్ దగ్గర కార్డు గుంజాలి, డబ్బులు నగదు తీసుకోరు. ఈ విధానం ఎందుకు చేస్తున్నారని అడగ్గా ఫర్టిలైజర్ సబ్సిడీల్లో ఫర్టిలైజర్ కంపెనీలు కేంద్రాన్ని కొంత తప్పుదారి పట్టిస్తున్నందున రెండు, మూడు వేల కోట్ల రూపాయలు దుబారా అవుతున్నట్లుగా మా దగ్గర రిపోర్టులున్నాయని, ఆ దుబారాను అరికట్టడానికి ఈ పని చేశామని చెప్పారు. రెండు, మూడు వేల కోట్ల రూపాయల కోసం ఇన్ని కోట్ల మందికి punishment ఇవ్వలా, ఏదైన వేరే పద్ధతి పెట్టోచ్చు కదా అంటే వారికి పట్టలేదు. మొత్తానికి ఆ పద్ధతి implement అయిపోయింది. నిన్నమొన్ననే ఫాం హౌజ్ దగ్గరకు వెళ్లినప్పుడు వంటిమామిడిలోని ఎరువుల షాపు డీలర్ బాపిరెడ్డిని మాకొక యాభై, వంద బస్తాలు కావాలంటే, మరి నేను కూడా రావాలా అని అంటే సార్ మీరు కూడా రావాలి మీరు రాకపోతే, బయోమెట్రిక్ లేకుండా ఎలా ఇచ్చావు అని మీ వ్యవసాయ శాఖ మంత్రి గారేనా లైసెన్స్ క్యాన్సిల్ చేస్తారని అన్నారు. మీరైనా బయోమెట్రిక్ పెట్టాల్సిందే సార్. మీరు రానంటే నేను మిషన్ తీసుకొని వస్తానన్నారు. ఇలా వుంది పరిస్థితి. ఈ విధంగా ఉందని చెబితే మీరు దయచేసి తప్పు పట్టకూడదు గ్రౌండ్ మీద ఉన్న రియాల్టీ రైతులకు ఇటువంటి బాధలు చాలా ఉన్నాయి. మార్కెట్‌లోకి ఇబ్బడిముబ్బడిగా పంట రావడం, పండిన పంటను తీసుకొని ఒకే రోజు చాలా గ్రామాల వారు రావడం, అక్కడ సరిపడా జాగా ఉండకపోవడం, కి.మీ.ల వెంబడి ట్రాక్టర్లలో ధాన్యం అలాగే ఉండడం, రాత్రి పూట వర్షం కురవడం, ధాన్యం తడిసిపోవడం, మళ్లీ తడిసిన ధాన్యం కొనుగోలు చేయమని కమీషన్‌దార్లు అనడం ఇలాంటి అనేక చిక్కులు రైతులకు ఉన్నాయి. ఎందువల్లనంటే, ఇనుపముక్కలు ఏరుకొని అమ్ముకునే వాళ్లకి కూడా సంఘం ఉంది కానీ, రైతులకు సంఘం లేదు. రైతులను సంఘటిత రంగంలోకి తీసుకురావడం కోసం చేసే ప్రయత్నం రైతు సమన్వయ సమితి అంతకుమించి వేరే దురుద్దేశం లేదు. వందశాతం మాకు దురుద్దేశం లేదు .

(ట్రెజరీ బెంచ్ నుంచి హర్షాధ్వానాలు)

అతి తక్కువ సమయంలో రైతుల భూ రికార్డులు ప్రక్షాళన చేసి పాస్‌బుక్‌లు ఇవ్వబోతున్నాము. రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో రూపాయి లంచం లేకుండా పనులు చాలా సరళంగా జరిగేటట్లు చేస్తున్నాము. ఆర్.ఓ.ఆర్ అదే రోజు అయ్యేటట్లు చర్యలు తీసుకుంటున్నాము. వీటన్నింటిని అభినందించాలి. వీటిని సమన్వయం చేయడం కోసం, ఒకే రోజు ధాన్యం తీసుకొని రాకుండా నిర్ణీత గ్రామాలు నిర్ణీత రోజుల్లో మార్కెట్‌కు ధాన్యం తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రతి ఐదువేల ఎకరాలకు ఒక అగ్రికల్చరల్ అసిస్టెంట్‌ను నియమించుకొని, వారి ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు విజ్ఞానం అందిచబోతున్నాము. మూడువందల కోట్ల రూపాయలు ఖర్చైనా రైతు కుర్చోవటానికి జాగా లేనందున, వారికి రైతు వేదికలు నిర్మించబోతున్నాము. దాని కోసమే రైతు సమన్వయ సమితులు. కిషన్ రెడ్డి గారు, మీరు దయచేసి అపార్థం చేసుకోవద్దు. ఒక మంచి ఉద్దేశంతో రైతుల బాధ తీర్చడానికే తప్ప, పంచాయతీ రాజ్ బిల్లుకు రైతు సమన్వయ సమితులకు ఎట్టి సంబంధం లేదు. ఇంకో మాట చెబుతాను కిషన్ రెడ్డి గారూ. దయచేసి మీరు ఏమి అనుకోవద్దు. హరితహారంలో మొక్కలు వాళ్లు పెట్టుకోరా? మీరెందుకు సూపర్‌వైజ్ చేస్తున్నారని అన్నారు. మేము అడువులలో మరియు సోషల్ ఫారెస్ట్‌లో కలిపి మొత్తం రెండు వందల యాభై కోట్ల మొక్కలు పెట్టాలని సంకల్పించాము. సోషల్ ఫారెస్ట్‌లో ఎన్ని మొక్కలు పెట్టినా అడవుల రెజువనేషన్ క్రిందకు రాదు. హరితహారం కార్యక్రమం జరగాలంటే ఫారెస్టు రెజువనేషన్ పెద్ద ఎత్తున జరగాలి. సభ్యులకు ఆసక్తి ఉంటే, నా నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాన్ని చూడడానికి రావచ్చు. నా నియోజకవర్గంలోని ముప్పై వేల ఎకరాల ప్రాంతం అటవీ శూన్యంగా ఉంటేదాన్ని అటవీ అధికారులు రెజువనేట్ చేశారు. దానిని

ప్రధాన మంత్రి గారు కూడా చూశారు. ఆ విధంగా పని చేసిన అటవీ అధికారుల్ని నేను అభినందిస్తున్నాను. కోమటి బండ ప్రాంతంలో మిషన్ భగీరథ ప్రారంభించడానికి వచ్చినప్పుడు 'ఏ క్యోం పోదే లగాయే' అంటే హరీష్ రావు గారు దీనంతటిని రెజువనేట్ చేస్తున్నామని చెప్పారు. He felt very happy. 'కిస్‌కిస్‌కే తాయిద్ కర్ రహెహై' అంటే మేము హరితహారం ప్రోగ్రాం పెట్టుకొని చేస్తున్నామని చెప్పారు. ఈ విషయం చెప్తే నమ్మకుండా ఉండేలా వుంటుంది. నేను కూడా ఈ విషయంలో ఆశ్చర్యానికి లోనయ్యాను. మొక్కలను ఎందుకు ప్రమోట్ చేస్తున్నామంటే ఆంధ్రప్రదేశ్ మొత్తం చరిత్రలో ఏ ఒక్క సంవత్సరం కూడా యాభై లక్షల మొక్కలను నాటలేదు. No single year. ఎక్కడైనా నర్సరీల్లో మొక్కలు పెడితే కలెక్టర్‌లాంటి వాళ్ల ముఖ్యమంత్రి, మంత్రి పోయినప్పుడో ఫోటో కోసం ఒక మొక్క పెట్టేది. వన మహోత్సవం పేరిట, ఇతరత్రా పేరిట పదిహేను, ఇరవై రోజులు మొక్కలు నాటేవారు. That was the task and we have taken it as a great task. కిషన్ రెడ్డి గారూ, ఇప్పుడు నాలుగువేల నర్సరీలు పెట్టాం. గతంలో ఉన్న కల్చర్ ఇప్పుడు లేదు Every village shall maintain its own nursery అని పంచాయతీ రాజ్ బిల్లులో ఉన్నది, దానిని తమరు చూడండి. మేము గ్రామాలను, మున్సిపాలిటీలను empower చేస్తున్నాము. ప్రారంభంలో మొక్కలు ఎలా పెంచాలని, విత్తనాలు ఎక్కడ దొరుకుతాయనే అవగాహన, శక్తి లేదు. కాబట్టి మొక్కల్ని పెంచే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. ఈ పంచాయతీ రాజ్ బిల్లు ద్వారా కొత్త బాడీస్ వస్తాయి కాబట్టి, Every village shall maintain its own nursery అని ఆ విధంగా నర్సరీ లేనట్లైతే ఆ గ్రామ సర్పంచ్ తొలగించబడతారు అని చెప్పినాము. అది తప్పా? Every municipality shall have its own nursery లేకపోతే ఆ మున్సిపల్ చైర్మన్ పదవీ రద్దు చేస్తామని చెబుతున్నాం అది తప్పా? ఆ విధంగా వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు ఇచ్చాం తప్పా? మాటలు మాట్లాడం వేరు, ప్రాక్టికల్ వేరు. 35 సంవత్సరాల నుంచి నేను కూడా ఏదో ఒక పదవిలో ఉన్నాను, గ్రామాలు చూస్తూనే ఉన్నాం గ్రామాల్లో ఫోటో బాపత్ కోసం మొక్కలు నేను కూడా నాటాను. అందులో నేను భాగస్వామిని కాదనటం లేదు. నిజంగానే గ్రీన్ కవర్ అభివృద్ధి చెందాలంటే, అద్భుతంగా వీళ్లు పనిచేయాలని కొసనంగా దాన్ని చట్టం పరిధిలోకి తెచ్చాము. ఖచ్చితంగా గ్రామంలో 85 శాతం మొక్కలు బ్రతికి లేకపోతే The Village Secretary will be ousted అని బిల్లులో పెట్టాము, The Secretary will be removed from service అయితే తప్ప అక్కడ మొక్కలు పెరిగే పరిస్థితి లేదు. గ్రామాల్లో అలాంటి పరిస్థితి లేదా? వాళ్లు మొక్కల్ని పెట్టరా? మీరెందుకు పెడుతున్నారని కిషన్ రెడ్డి గారు చెప్పారు. వాళ్ళు మొక్కల్ని పెడితే మేమెందుకు పెడతాము. మొక్కల్ని ఎవరైనా డబుల్ డబుల్ పెడుతారా? మొక్కలు పెట్టే విషయం కాదు కదా, మొక్కలను పెడుదామని అడిగే దిక్కు కూడా లేదు.

1.20 మ. 4,000 నర్సరీలలో మొక్కలు పెంచి వాటిని తీసుకువెళ్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నాటమని చెబితే అక్కడ వాళ్లు ఆ మొక్కలు నాటడం లేదని సభ్యులు కిషన్‌రెడ్డి గారికి నేను మనవి చేస్తున్నాను. It is a reality today. It is a fact today. Nobody is responsible. కలెక్టర్ తరఫున ఎవరైనా బాగా చేయడం లేదని ఉద్యోగం నుంచి తీసేస్తే వెంటనే స్టే వస్తుంది. ప్రజాస్వామ్యంలో ఏ స్థాయికీ ఆ సాయ్యి పనులు జరగకపోతే దాని యొక్క ఉద్దేశ్యం నేరవేరదు. ఏమి చేయాలి, ఎలా చేయాలని చాలా గంటలు, రోజులు మాట్లాడాము. కొన్ని సందర్భాల్లో తమరితో (సభాపతి) కూడా మాట్లాడి సలహాలు తీసుకున్నాము. చాలా పార్టీలు మాటలు చెప్పి వాగ్దానాలు చేశాయి.

గిరిజన తండాలను గ్రామాలకు అటాచ్ చేస్తే వాళ్లకు న్యాయం జరగడం లేదని, వాళ్ల తండాలను వాళ్లే అభివృద్ధి చేసుకోవటానికి అవకాశం ఇవ్వమని దశాబ్దాల తరబడి గిరిజనులు అడుగుతున్నారు. ఉద్యమ సమయంలో ఆదిలాబాద్‌లో చాలా మంది గోండులు, ఖమ్మం జిల్లాలో కోయ సోదరులు, మహబూబ్‌నగర్ జిల్లాలో చెంచు సోదరులు కలిశారు. ఆదిలాబాద్ జిల్లాలో గోండుల భాషలో "మావా రాకే మావా రాజ్య్" అంటే మా గ్రామంలో మా రాజ్యం కావాలని, "హమారే తండామే హమారే రాజ్" అని లంబాడి ప్రజలు అడిగారు. 2009వ సంవత్సరం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని చెప్పారు. ఏడు చందమామలు, ఆరు సూరీడులను పెడతామని వాళ్ల మేనిఫెస్టోలో లిఖిత పూర్వకంగా రాసి ఉంది. ఐదు సంవత్సరాల కాలం ఆ పార్టీ సుభిక్షంగా ఉన్నా కూడా చెయ్యలేదు. కానీ, మేము ఇచ్చిన మాట ప్రకారం, మా మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం, అంతకు ముందు ఏజెన్సీ ఏరియా క్రింద 631 గిరిజన గ్రామాలు ఉండగా, 1958 కొత్త గ్రామ పంచాయతీలు మేము ఏర్పాటు చేస్తున్నాము. రెండు కలిపి 2637 గ్రామాలు గిరిజన సోదరుల ఏలుబడిలో ఉంటాయి. I am proud to say this. I am proud to announce this.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

తెలంగాణ గిరిజన సోదరులకు లోకల్ బాడీల మీద సంపూర్ణమైన రాజ్యాధికారాన్ని ఈ ప్రభుత్వం ఇస్తున్నదని చాలా గర్వంగా, సంతోషంగా ప్రకటిస్తున్నాను. 2,637 గ్రామాల్లో గిరిజనులే సర్పంచులుగా ఉంటారు, రొటేషన్‌లో ఎవరికి పోకుండా ఏజెన్సీ ఏరియాలో 100 శాతం గిరిజనులే ఉంటారు. ఏ గ్రామాల్లో అయితే

100 శాతం గిరిజన జనాభా ఉంటుందో అక్కడ గిరిజనులే శాశ్వతంగా సర్పంచులుగా ఉంటారు. ఆడ వారు ఉంటారా లేదా మగ వారు ఉంటారా అనే దానికి రొటేషన్ ఉంటుంది.

గతంలో ఎప్పుడు కూడా గ్రామా పంచాయతీలకు ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్స్ తప్ప ప్రభుత్వాలు నిధులు ఇవ్వలేదు. రిజిస్ట్రేషన్ వాటా మొదలైన వాటాలను సరిగ్గా ఇవ్వలేదు. అది కూడా హైదరాబాద్ ప్రక్కన ఉన్న గ్రామ పంచాయితీలలో అయితే రిజిస్ట్రేషన్ విలువ ఎక్కువ కాబట్టి డబ్బులు ఎక్కువ వస్తాయి, టౌన్ల ప్రక్కన ఉన్న వాటికి ఎక్కువ ఆదాయం వస్తుంది. ఏజెన్సీ ఏరియాలో భూమి అమ్మకం, కోనుగోలు ఉండదు కాబట్టి ఎటువంటి డబ్బు రాదు. పేరుకు రిజిస్ట్రేషన్‌లో వాటా ఉంటుంది కానీ అందరికి సమానంగా రాదు. అలాగే సీనరేజ్, మైనింగ్ ఎక్కడైతే ఉంటుందో అక్కడ ఆదాయం వస్తుంది. ఎక్కడైతే వాగుండి ఇసుక ఉంటే అక్కడ వస్తుంది లేదంటే రాదు. ఇది ఆరోగ్యకరంగా, యూనిఫాంగా లేదు. అన్ని గ్రామ పంచాయతీలు సమాంతరంగా అభివృద్ధి చెందాలని ఆలోచన చేసి గౌరవ ఆర్థిక శాఖమంత్రి ప్రప్రథమంగా ఈ రాష్ట్ర చరిత్రలో 1500 కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు, 1,000 కోట్ల రూపాయలు మున్సిపాలిటీలకు డివాల్వ్ చేయాడానికి నిన్న పాస్ చేసిన బడ్జెట్‌లో పొందుపరిచాము. ఇది కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫైనాన్స్ కమీషన్ నిధులకు అదనంగా ఇస్తున్నాము. క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలకు ప్రతి క్వార్టర్‌లో నిధులు వెళ్తాయి. మూడువందల జనాభా ఉన్న చిన్న గ్రామానికి కూడా మూడు లక్షల రూపాయలు ఇస్తాము. మన పంచాయతీరాజ్ మినిస్టర్ గారు మూడు లక్షల నుంచి స్లాబ్స్ పెట్టడానికి, ఎంత జనాభా ఉంటే ఎంత ఇవ్వాలి? ఏ తారీఖున ఎంత ఇవ్వాలని ఆలోచన చేస్తున్నారు. 106 మంది జనాభాతో ఉన్న గ్రామాన్ని ఎందుకు గ్రామ పంచాయతీ చేస్తున్నారని నేను పంచాయతీరాజ్ మినిస్టర్ గారిని మరియు వారి సిబ్బందిని అడిగితే ఆ గ్రామం 16 కి.మీ దూరంలో ఉన్నందున గ్రామపంచాయతీ చేయాల్సిందిగా ఆ ప్రజలు కోరారని తెలిపారు.

కొంత మంది పెద్దలు మాట్లాడుతూ 300 మంది జనాభా ఉన్న గ్రామాన్ని గ్రామ పంచాయతీగా మారిస్తే వయబిలిటి ఎలా ఉంటుందని నన్ను ప్రశ్నించారు? What is viability? Can you define? అని అడిగితే సమాధానం చెప్పరు. తెలంగాణ కావాలని అన్నప్పుడు కూడా, చిన్న రాష్ట్రమైతే వయబిలిటి ఉండదని అన్నారు. కానీ ఇప్పుడు మన రాష్ట్రం దేశంలోనే నెం.1 స్థానంలో ఉంది.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

ఇవన్నీ ప్రజలకు స్వాతంత్ర్యం ఇవ్వడానికి ఇష్టం లేని వాళ్లు పుట్టించే కట్టు కథలు. ఉదాహరణకు, 200 ఇండ్లు ఉండే గ్రామాలుంటే అటు 30 ఇళ్లు, ఇటు 20 ఇళ్లు ఉంటాయి. రెండు మోరీలు కడితే అయిపోతుంది. అటువంటి గ్రామాలకు కూడా ఈ ఐదు సంవత్సరాల్లో ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ కాకుండా 15 లక్షల రూపాయలు ఇస్తున్నాము, ఇంకా ఎమ్మెల్యే, ఎంపీల నుంచి కొంత డబ్బు వచ్చే ఆస్కారం ఉంటుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నరేగా ఫండ్స్ ఉంటాయి. శ్రమదానం చేసే కల్చర్ పెడితే ఆ శ్రమ జరుగుతుంది. ఇలా రకరకాలుగా డబ్బులు అందుబాటులోకి వస్తాయి. ఎంత చెట్టుకి అంతే గాలన్నట్టు ఎంత జనాభా ఉన్న గ్రామానికి అంత డబ్బులు పోతాయి. ఆ రకంగా గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.

పంచాయతీ రాజ్ ఎన్నికలు పెట్టాల్సిన అవసరమున్నది. ఆదర బాదరాగా ఈ బిల్లు తేలేదు, జులై నెలతో పంచాయతీల గడువు ముగుస్తుంది. రాజ్యాంగబద్ధంగా జులైలోపు తప్పనిసరిగా ఎన్నికలు పెట్టాలి. మూడు నెలలలోపు ఎప్పుడైనా పెట్టవచ్చు. పంచాయతీ ఎన్నికలు పెడదామని అనుకున్నాము కానీ వచ్చిన ఆటంకమేమిటంటే ఈ నెల 24వ తేది వరకు ఓటరు లిస్ట్ పబ్లిష్ కాలేదు. Chief Election Officerని అడిగితే మార్చి 24న వస్తుందని చెప్పారు. లేదంటే ఇప్పటికే కొత్త సర్పంచులు వచ్చి ఉండేవారు. ఉన్న వాళ్ల టర్మ్ జులై వరకు ఉంటుంది, ఎన్నికలు నిర్వహించి కొత్తవాళ్లను ఎన్నుకొని వాళ్లకి ట్రైనింగ్ ఇవ్వాలి. పాత వాళ్ల డ్యూ డేట్ అయిపోయిన తరువాత కొత్త వాళ్లు చార్జ్ తీసుకుంటారు. ఏదైనా ఏరియాని మున్సిపాలిటీలో కలపాలంటే , జులైలో వాళ్ల టర్మ్ అయిన తరువాత మున్సిపాలిటీలో కలుస్తుంది. కోర్టు, స్టేలు అవసరం లేకుండా, చట్టం ద్వారా తెచ్చుకుంటున్నాము. ఉదాహరణకు, ఏదో ఒక గ్రామపంచాయతీ మున్సిపాలిటీ అవ్వాలంటే ఇప్పుడు ఉన్న సర్పంచ్, మెంబర్ యొక్క టర్మ్ అయిన తరువాత మున్సిపాలిటీ అవుతుంది. చట్టంలో మనం పెట్టింది కూడా అదే. ఆరోగ్యవంతంగా చాలా ఆలోచన చేసి మన "లా" సెక్రెటరీ, అడ్వకేట్ జనరల్, పంచాయతీరాజ్ రిటైర్డ్ ఆఫీసర్లు, స్టేక్ హోల్డర్స్‌తో కొన్ని వేల మీటింగ్‌లు పెట్టాము. మాజీ జెడ్.పి చైర్మన్‌లను, మండలాధ్యక్షులను, ప్రెసిడెంట్లను పిలిచి కేబినెట్ సబ్ కమిటి మీటింగ్ పెట్టి మాట్లాడాము. వాళ్లతో కూడా చర్చలు జరిపి, సలహాలు తీసుకొన్న తరవాత ఇది ప్రవేశ పెట్టాము.

ప్రాజెక్టు కట్టడానికి భూమి సేకరిస్తే ప్రతిపక్షాలు ధర్నాలు చేస్తాయి. ఇరిగేషన్ ప్రాజెక్టులు కడతామంటే ఏ రాష్ట్రంలోనైనా 200 కేసులు పెడతారా? చివరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు వస్తే, అనుమతి ఇవ్వడం తప్పని కోర్టుకు వెళ్లారు. ఏ రాష్ట్రంలోనైనా ఇంతకంటే దుర్మార్గం మరొకటి ఉంటుందా? ఇది నిర్మాణాత్మక ప్రతిపక్షమా, విధ్వంసకర ప్రతిపక్షమా? ఏ ప్రతిపక్షం క్రింద తీసుకోవాలి? నీళ్లు లేని ప్రజలకు నీళ్లు ఇద్దామని మేము

ప్రయత్నిస్తున్నాం, అన్నమో రామచంద్రా అని రైతులు వలస వెళ్లి ఆకలి చావులతో చనిపోయారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి అక్కడి ప్రజలు వలస వెళ్లడానికి ముంబైకి బస్సులు తిరుగుతాయి. జిల్లాకు నీళ్ల ఇవ్వడం కోసం, ప్రాజెక్టుల కోసం పర్యావరణ మరియు అటవీ అనుమతులు తెస్తే మీరు అనుమతి ఇవ్వడం తప్పని కేంద్ర ప్రభుత్వం మీద కేసు పెట్టారు. ఇలాంటి వారు ప్రతిపక్షమా? వీళ్లని మేము గౌరవించాలా? వాళ్ల సలహా తీసుకోవాలా? ఇవన్నీ చెప్పడానికి, వినడానికి బాగానే ఉంటాయి. కానీ జరిగేది ఏంటి? వాస్తవమేమిటి? ఈ పరిస్థితుల నేపథ్యంలో భగవంతుడు మాకు ఎంత శక్తిని ఇచ్చాడో అంతశక్తిని ఉపయోగించి 100 శాతం దీనికిసంబంధించిన అందరితో మాట్లాడాము.

1.30 మ. అధ్యక్షా, జెడ్పీ ఛైర్మన్లతో మాట్లాడాము. ఇవన్నీ చేసాము. గాల్లో ఉన్న వాళ్లను, అగాధానికి వదిలేసిన వాళ్లను, మేము ఆదుకున్నాము. వాళ్ల జీతాలు పెంచాము, వాళ్లను గౌరవించాము, వాళ్లకే ర్యాంక్స్ ఇచ్చాము. అవన్నీ చెబితే చాట భారతం అంత ఉంటుంది. అవన్నీ చెప్పదలచుకోలేదు. ఇవన్నీ జరిగాయి. మాజీ మంత్రిగా, మాజీ జెడ్పీ ఛైర్మన్‌గా పనిచేసిన మిత్రులు రాజేశం గౌడ్ గారిని ఈ మధ్యనే ఎస్.ఎఫ్.సీ.కి ఛైర్మన్‌గా నియమించాము. వారు సీనియర్ న్యాయవాది. వారు పరిశీలన చేసి చెబుతారు. వారు రిపోర్ట్ ఇస్తారు. కాబట్టి ఆ రిపోర్ట్ వచ్చిన వెంటనే చర్య తీసుకుంటాము. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లోనే బడ్జెట్‌లో పెట్టాము కాబట్టి ఫండ్స్ డెవల్యూషన్ కూడా స్టార్ట్ అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం నుండీ గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరేషన్లకు డెఫినెట్‌గా నిధుల డెవల్యూషన్ స్టార్ట్ అవుతుంది. అది ఒక హిస్టరీ, నూతన అధ్యాయనం, స్థానిక సంస్థల చరిత్రలోనే కొత్త అధ్యయనం అని మనవి చేస్తున్నాను. దీనిలో కొంచెం సవరణకు ప్రవేశపెట్టారు. అది కూడా పార్ట్ ఆఫ్ ది బిల్. ఈ రాష్ట్రంలో ఈ బిల్ పాస్ అయిన తరువాత ఏర్పడే గ్రామ పంచాయతీల సంఖ్య 12,751. ఇందులో కన్‌ఫ్యూజన్ ఉంది. నగర పంచాయతీలు అంటున్నారు. అది ఏమిటో అర్థం కాదు. అది పంచాయతీ కాదు, ఏమి కాదు, దానికి నగర పంచాయతీ అని పేరు పెట్టారు. నేను మున్సిపల్ శాఖ వారిని రిక్వెస్ట్ చేశాను. ఆ నగర పంచాయతీ ఎందుకు, అదొక కన్‌ఫ్యూజన్ అని చెప్పాను. దానికి రూరల్ డెవలప్‌మెంట్ ఫండ్ రాదు. రూరల్ క్యారెక్టర్ ఉండదు. మరి ఇంకెందుకు అనవసరం కదా! ఈ బిల్ పాస్ అయిన తరువాత రాష్ట్రంలో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్స్ ఉంటాయి, నగర పంచాయతీలు ఉండవు. There are going to be no Nagar Panchayats in the State. This is the decision we have taken with abundant clarity. మున్సిపాలిటీలుంటాయి, మున్సిపల్ కార్పొరేషన్స్ ఉంటాయి. మున్సిపాలిటీలలో గ్రేడ్. 1, గ్రేడ్.2, స్పెషల్ గ్రేడ్ అని ఈ విధంగా గ్రేడ్స్ ఉంటాయి. అవి కొనసాగుతాయి. జనాభాను బట్టి తప్పకుండా ఫండ్స్ డెవల్యూషన్ ఉంటుంది. కాబట్టి, ఆ ప్రకారం ముందుకు వెళ్తాము. దాంట్లో క్లారిటీ ఉంది. నాలుగు అర్బన్ ఏరియాస్ నోటిఫైడ్ ఏరియాలో ఉన్నాయి. ఆసిఫాబాద్, భద్రాచలం, సారపాక, ఉట్నూరు ఈ నాలుగు ఏజెన్సీ ఏరియాలో ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహించడానికి మనకు అధికారం లేదు. వీటికిసంబంధించి గవర్నర్ గారు నోటిఫై చెయ్యాలి. శంషాబాద్‌ను ప్రత్యేకమైన టౌన్ క్రింద అంటే యుఎల్‌బి కింద గవర్నమెంట్ డిక్లేర్ చేసింది. ఆ ఎయిర్‌పోర్ట్ సిటీ అయిన శంషాబాద్‌కి సంబంధించి నోటిఫికేషన్ అవసరం లేదు. ఉట్నూరు, ఆసిఫాబాద్, భద్రాచలం, సారపాక ఈ నాలుగు ప్రదేశాల గురించి గవర్నర్ గారికి పంపిస్తాము. బిల్‌లో ఇవి లేవు. మనకి అధికారం లేదు. గవర్నర్‌కి మాత్రమే పవర్ ఉంది. ఏజెన్సీ ఏరియాలో ఉన్నటువంటి వాటిని నోటిఫై చేసే అధికారం గవర్నర్‌కి మాత్రమే ఉంది. వాటి గురించి ఆయనకి పంపిస్తాము. గవర్నర్ గారు ఆటోమేటిక్‌గా నోటిఫై చేసి కేబినెట్‌కి పంపిస్తారు కాబట్టి వాటిని కలుపుకుంటే, ఈ రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్స్ అన్నీ కలిపి 147 ఉంటాయని మనవిచేస్తున్నాను. పంచాయత్‌రాజ్ సెక్రటరీ గారిని, పంచాయత్‌రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ కమీషనర్ గారిని నేను అభినందిస్తున్నాను. వాళ్లు చాలా తిప్పలు పడ్డారు. తమరికి అన్నెక్జర్స్ ఇచ్చారు. 12,751 గ్రామాల యొక్క అన్నెక్జర్స్‌ని మీ ముందు పెట్టడం జరిగింది. ఇది మామూలు విషయం కాదు. చాలా కష్టపడి, రాత్రివగలు పనిచేసి, తిప్పలుపడి ఇదంతా చేశారు. మంచిపని చేశారు. కష్టపడ్డారు కాబట్టివాళ్లని అభినందించాలి. ఆదరాబాదరా ఈ బిల్లు తీసుకొచ్చారని కిషన్‌రెడ్డి గారు అన్నారు. ఆదరాబాదరాగా కాదు కిషన్‌రెడ్డి గారు. అనేక పర్యాయాలు చర్చలు జరిగాయని మనవి చేస్తున్నాను.

రెండవది, నైతిక బాధ్యత మా మీద ఉంది. ఖచ్చితంగా, విథిన్ టైమ్‌లో గ్రామ పంచాయతీలకు మేము ఎలక్షన్స్ పెట్టదలచుకున్నాము. ఖచ్చితంగా పెడతాము. ఎట్లా పెడతామనేది, ఇది పాస్ అయిన తెల్లారి మాట్లాడతాము. ఇంకొక విషయంపై కూడా బిల్లులో పెట్టాము. అందులో కూడా కొంతమంది సభ్యులకు అనుమానం కలగవచ్చు. పంచాయతీరాజ్ ఎన్నికలు పెట్టే అధికారం ఎలక్షన్ కమీషన్‌కు ఉంది. గవర్నమెంట్ అనుమతి కూడా తీసుకోవాలని పెట్టాము. ఎందుకంటే, శాంతిభద్రతలు, natural calamities, drought situations, సిబ్బంది ఏర్పాటు వంటి విషయాలుంటాయి. పంచాయతిరాజ్ ఎన్నికలు పెట్టాలని నోటి నుండి ఈజీగా అనొచ్చు. వార్డ్ మెంబర్ల సంఖ్య లక్షా పదమూడు వేల పైచిలుకు ఉంది. ప్రతి మెంబర్‌కి ఒక పోలింగ్ బాక్స్ పెట్టాలి. రాష్ట్రంలో అన్ని బాక్సులుండవు. ఎప్పుడైనా పంచాయత్ రాజ్ ఎన్నికలు జరిగితే,

